ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 8, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- III నంబరు --4

శక సంవత్సరము – 1927, ఫాల్గుణం – 17

## WEDNESDAY, THE 8th MARCH, 2006

12 L.A. VI S. VOL-- III No. - 4

17 - Phalgun , 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( ఆరవ సమావేశము : పదహారవరోజు )**
**బుధవారము, మార్చి 8, 2006**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్పవ్యవధి ప్రశ్నలు

**4.** మహిళా దినోత్సవముపై చర్చ

**5.** తీర్మానము

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని ప్రార్థనా స్థలాలపై సంఘ విద్రోహశక్తుల దాడి గురించి

**6.** లఘుచర్చ

శ్రీ పాదసాగర్ ప్రాజెక్టు గురించి(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

మిస్టర్ స్పీకర్ : ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌ.మహిళా శాసనసభ్యులందరికీ శుభా కాంక్షలు...

(అంతరాయం )

వారికి శుభాకాంక్షలు తెలపడం అంటే, మనందరికీ తెలిపినట్లే.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి) : సార్, ఫస్ట్ రో లో ఒక్క లేడీ మెంబర్ కూడా లేరు. వట్టి శుభాకాంక్షలు చెప్పితే ఏమి లాభం?

MR. SPEAKER : First, let me read out the notices given for Adjournment Motions.

I have received notices for 6 Adjournment Motions.

1. An Adjournment Motion was given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding " Issuance of GO No.72, which is contrary to the spirit of Presidential Order, Girglani Commission and GO No.610."

2. An Adjournment Motion was given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the " Agitation of the people to discuss in the House about irregularities in Yellampally Irrigation Project after placing the relevant files."

3, An Adjournment Motion was given notice of Sri Chada Venkat Reddy Garu and others regarding " Issuance of GO No.72, diluting the spirit of GO No.610, affecting the interests of employees."

4. An Adjournment Motion was given notice of Sri Akbaruddin Owaisi Sahab and others regarding the " Negative aspects of GO No.72 and implementation of Presidential Order and GO No.610."

5. An Adjournment Motion was given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding " Large scale irregularities and corruption in the land deals in various parts of the State."

6. An Adjournment Motion was given notice of by Sri Komireddi Ramulu Garu and others regarding " Distribution of house sites and Agricultural lands to the poor and needy."

All the Adjournment Motions have been disallowed.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అన్నీ డిస్‌అలౌ చేశాను. ఐ విల్ ఇన్‌ఫామ్ ....నర్సింహయ్యగారు ఈ రోజు మీరు లేవనెత్తిన అంశాన్ని .... we will take up for discussion today itself. Vijaya Rama Rao garu, Venkata Reddy Garu and Owaisi Garu, today itself, I will fix up the date and time to discuss the matter raised by you. Now, I will request all of you to kindly resume your seats.

(అంతరాయం )

ఈరోజు క్వశ్చన్ అవర్ అయిన వెంటనే నర్సింహయ్యగారు... go ahead with the Queston Hour. After Question Hour I will take up the issue raised by you. ఇప్పటికే చాలా సమయం పోయింది. Let the Question Hour be completed first. మీరు ఏవేవి కోరారో వాటన్నింటిని ఈ రోజు డిస్కస్ చేద్దాము.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం )

Vijaya Rama Rao Garu, you meet me after Question Hour. We will fix up the date and time.

(టిడిపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఏమి చెప్పానండీ? (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి ) I had made it abundantly clear. I told that I will take it up after Question Hour. You have not given an Adjournment Motion.

(ఫైల్స్ సభ ముందు పెట్టండంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నిలబడి నినాదాలివ్వసాగారు)

మీరు ఏమి నోటీసు ఇవ్వకుండా మీరు ఎందుకు నిలబడ్డారు?

(ఫైల్స్ పెట్టాలంటూ తెదేపా సభ్యుల నుండి నినాదాలు )

Narasimhaiah Garu, ఈ రోజే ఈ అంశాన్ని చర్చకు తీసుకుంటున్నాము. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయం అయిన వెంటనే చర్చ జరుగుతుంది. Immediately, after Question Hour I am allowing the discussion.

(ఈ దశలో జి.ఓ. నంబరు 72 రద్దు చేయాలంటూ టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు. అంతేకాకుండా, " తెలంగాణ ప్రజలకు ఉరి జి.ఓ. జారీ " "ఆరు సూత్రాల అమలులో జరిగిన అక్రమాలకు లైసెన్సు జి.ఓ. 72 " అని వ్రాయబడిన ప్లకార్డులను కూడా ప్రదర్శించారు )

శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఈరోజు క్వశ్చన్ అవర్ అయిన వెంటనే చర్చ జరుగుతుంది. మీరంతా ఈ ఇష్యూ మీద సీరియస్‌గా ఉంటే ఆ చర్చలో పార్టిసిపేట్ చేయండి. డిబేట్ ద్వారానే ఈ హౌజ్‌లో నిర్ణయం జరుగుతుంది. అల్లరి వల్ల కాదు. I have already made it abundantly clear. ఫ్లోర్ లీడర్స్ అందరూ గమనించాలి. నేను స్పష్టంగా చెపుతున్నాను. ఈ అంశాన్ని ఈ రోజు చర్చకు పెట్టాము క్వశ్చన్ అవర్ అయిన వెంటనే. దానిపైన ఎవరెవరు మాట్లాడదలచుకున్నారో అందరూ మాట్లాడండి. But this is not fair. It is not proper.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, 610 జి.ఓ.కు సంబంధించిన అంశం మీ పరిశీలనలో ఉంది.

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన 72 జి.ఓ. అంశం గురించి మీతో మాట్లాడుతాను. టైమ్ ఫిక్స్ అప్ చేద్దాము. There is similarity among the Adjournment Motions given by yourself, Venkata Reddu Garu and Akbaruddin Owaisi Saab. I will fix up the date for taking it up for discussion.

డా.జి. విజయరామారావు : సార్, 15 రోజుల నుండి వస్తుందనే అంటున్నారు......

**(Interruptions)**

MR. SPEAKER : I am appealing to all the Floor Leaders. I am appealing to all the Members to kindly take up their seats. ఇక్కడ కొంత మంది అల్లరి చేస్తారు, అక్కడ కొంత మంది అల్లరి చేస్తారు. ఎలాగండీ? Today is Women's Day and all the Lady Members wanted to speak. Kindly allow the business to go on. Please resume your seats.

(జి.ఓ. నంబరు 72 రద్దు చేయాలంటూ టి.ఆర్.ఎస్. గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

ఈ విధంగా హౌజ్ కొనసాగడానికి వీల్లేదు. It is not good. మీరు లేవనెత్తిన అంశాలన్నింటిని ఏ విధంగా ఎప్పుడు ఎట్లా చర్చించాలో ... I have made it abundantly clear. హౌజ్‌లో చర్చకు వస్తుంది. మీ మీ అభిప్రాయాలు ఏవేమో ఉన్నాయో వాటిని చెప్పండి. ఈ రోజు ఆ అవకాశం ఉంది.

(టిఆర్ఎస్ పార్టీ నుండి నినాదాలు )

డా.జి. విజయరామారావు : 15 రోజుల అయినా నిర్ణయం తీసుకోలేదు.

MR. SPEAKER : As a Presiding Officer, I suggested something. But the Opposition Members wanted to have a detailed discussion on Sripada Sagar Project. Then I found a way out. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే మిగతా బిజినెస్ అంతా ప్రక్కన పెట్టి శ్రీపాదసాగర్ మీదనే చర్చ జరుగుతుంది. మీ అభిప్రాయాలు ఏమి ఉన్నాయో చెప్పండి. మీ నిరశన ఏముందో చెప్పండి. ఏదైనా చర్చ ద్వారానే సమస్య పరిష్కారమవుతుంది.

(400 కోట్ల రూ.ల కుంభకోణం ఫైల్స్ సభ ముందు పెట్టాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : 610 జి.ఓ. మీద చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చాము. మీరు చర్చకు చేపట్టాలి.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు దాని మీద మీతో మాట్లాడి సమయం కేటాయిస్తాను. I have already made it abundantly clear.

(జి.ఓ.72 రద్దు చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాలు )

డా.జి. విజయరామారావు : మీ పరిశీలనలో ఉంది సార్.

MR. SPEAKER : మీరు నా ఛాంబర్స్‌కు రండి.

(జై జై తెలంగాణ, 72 జి.ఓ. రద్దు చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

I have already advised you. మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్ని ఈ సభలో చర్చించడానికి అవకాశాలున్నాయి. మీరు చర్చించాలి. అంతేకాని ఈ విధంగా అల్లరి చేయడం బాగుండదు. మీకు అవకాశాలు రాకపోతే మీరు నిరశన తెల్పండి. మీకు అవకాశం ఉంది. అవకాశం ఉండగా, ఈ విధంగా చేయడం కరెక్టు కాదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

ఫ్లోర్ లీడర్స్ అందరికీ ....I am appealing. మీరు లేవనెత్తిన అంశాలకు పరిష్కారం కావాలంటే, ఈ పద్ధతిలో అయ్యేది కాదు.

(అంతరాయం )

ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయం అయిన వెంటనే, the house will take up the discussion on Sripada Sagar Project.

(అంతరాయం కొనసాగింపు)

The House can not be and should not be run like this. It is not proper. We should not run the House in this manner.

Now, the House is adjourned for 10 minutes.

**(The House then adjourned at 8-43 AM for 10 minutes.)**

**(సభ తిరిగి ఉ.9.00 గంటలకు ప్రారంభమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

**సభా కార్యక్రమము**

( సభ ప్రారంభం కాగానే టి.ఆర్.ఎస్. పక్షానికి చెందిన గౌరవ సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి 72వ నెంబరు జీవోను రద్దు చేయాలని నినాదాలు చేయసాగేరు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 610 జీవోను ఇంప్లిమెంట్ చేయాలనే భావనతో 72వ జీవోను ఇష్యూ చేసింది. దాని మీద మన మిత్రులు యాజిటేటెడ్‌గా ఉన్నారు. వాళ్లందరినీ కూడా పిలిచి 72వ జీవోలో ఉన్న పరిస్థితులు ఏమిటో, అభ్యంతరాలు ఏమిటో కూడా గవర్నమెంటు వైపు నుంచి వారితో మాట్లాడి డిస్కస్ చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) : ఆల్ పార్టీ మీటింగు పెట్టండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అప్పటి వరకూ ఈ జీవోను అబెయెన్సులో పెట్టండి.

శ్రీ కె. రోశయ్య : ఆల్‌పార్టీ మీటింగు కాల్‌ఫర్ చేస్తాను. కిషన్‌రెడ్డి గారు చెబుతున్నారు అప్పటి వరకూ 72 జీవోని అబెయెన్సులో పెట్టమని. ఒకటి రెండు రోజులలో మీటింగు పెడతామని చెబుతున్నాను. మీతో ప్రభుత్వం మాట్లాడటానికి, ఎటువంటి అవరోధం లేదు. దయచేసి టైము ఇవ్వండి. కూర్చుని మాట్లాడదాము.

MR. SPEAKER: Now Question hour.

డా. జి. విజయ రామారావు : అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు కేటగారికల్‌గా ఆల్‌పార్టీ మీటింగ్ ఒకటి రెండు రోజులలో పెడతామని అన్నారు.

డా. జి. విజయ రామారావు : ఈ శాసన సభ సమావేశాలు ప్రారంభమైన రెండవ రోజు మేము ఇదే 610 అంశం పైన అడ్జర్నుమెంటు నోటీసు ఇచ్చాము. ఆ రోజు స్పీకరు గారు వేరే రూపంలో రమ్మని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : రెండు రోజులలో అన్నారు కదా.

డా. జి. విజయ రామారావు : Sir, I have a small doubt. I want to seek clarification on that from the Government. మీరు వేరే రూపంలో ఫైలు చేయమన్నారు. మీ పరిశీలనలో ఉంది. ఈ లోపు 610 జీవో గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు ఆమోదించాలనే అంశం మీద అడ్జర్నుమెంటు మోషను ఉండగానే జీవో 72 వచ్చింది. ఈ రోజు అడ్జర్నుమెంటు మోషను ఇస్తే ప్రభుత్వం ముందుకు వచ్చి, చర్చకు అవకాశం ఇస్తామని అన్నారు. మా భయం ఏమిటంటే, మేము గతంలో 610 జీవో గురించి చర్చించకుండానే, దానిని గురించి మాట్లాడకముందే, గిర్‌గ్లాని రిపోర్టును నీరుగార్చే విధంగా 72వ జీవో వచ్చింది. కాబట్టి అలాంటి అవకాశం లేకుండా తక్షణమే అన్ని పార్టీలను పిలిచి సమావేశపరచి, దీని పైన తుది నిర్ణయం తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అంటే మీ ఆదేశాన్ని శిరసావహిస్తాను.

శ్రీ కె. రోశయ్య : విజయరామారావు గారికి అలాంటి అపోహ అక్కర లేదు. 72వ జీవో తర్వాత మీ నలుగురినీ పిలిచి, మాట్లాడేంతవరకు మరో జీవోను ప్రభుత్వం జారీ చేయదు.

MR. SPEAKER : It is very clear. రెండు రోజుల లోపల మీటింగు పెడతామంటున్నారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు) : చర్చ మాటేమిటి సార్?

మిస్టర్ స్పీకర్: క్వశ్చనవరు తర్వాత ఇమీడియెట్‌గా చర్చ పెడతాము. నేను చెప్పాను కదా. శ్రీ పాదసాగరు మీద ఇమీడియెట్‌గా క్వశ్చనవరు అయిన తర్వాత చర్చ ఉంటుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, మీరెంతో ఓపికతో చెప్పారు. అయినా వారు వినడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. రామకృష్ణుడు గారూ, I made it very clear. శ్రీపాదసాగరు గురించి immediately after question hour we are taking up the discussion. This is the only way out. The House will discuss on that.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మీకన్న ఓపికగా చెప్పేవాళ్లు ప్రపంచంలోనే ఎవరూ లేరు.

మిస్టర్ స్పీకర్ : వన్ మినిట్. రామకృష్ణుడు గారూ, before you make a suggestion, the issue is very clear. I had tried to find a way out. But that is not agreeable to certain parties. ఈ అంశం గత 3 రోజుల నుంచి చాలా అప్రెహెన్షన్స్ మీ సైడు నుంచి గాని, గవర్నమెంటు సైడు నుంచి గాని డీటెయిల్డుగా రకరకాలుగా అభిప్రాయాలు వచ్చాయి. Now, it has been decided that the House should debate on the subject. Now, the matter is very clear.

( Then Sri Y. Ramakrishnudu, Hon'ble Member raised from his seat and wanted to speak. )

Ramakrishnudu Garu, first, you kindly advice your party Members to resume their respective seats.

( In response to a gesture appeal made by Sri Ramakrishnudu, Telugu Desam Party Members who were standing near the front row of their benches, went back to their respective seats.)

MR. SPEAKER : Ramakrishnudu Garu, whenever the Speaker speaks, your Party Members will come forward, but whenever you speaks, they will go back. This is something, on which you kindly advice them.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, Definitely we will follow your advice. మా విన్నపం కూడా మీరు వినాలి. మీరు చర్చ పెడతారు. బాగానే ఉంది. మేము ఫైల్సు పెట్టి దాని మీద చర్చ పెట్టమంటున్నాము. మూడు నాలుగు రోజుల నుంచి చాలా ఆందోళన పడుతున్నాము. చర్చ రావాలని, ఫైల్సు పెట్టాలని. ఫైల్సు పెట్టేక చర్చ పెడితే బాగుంటుందని మా భావన. మూడు నాలుగు రోజులు ఆందోళన జరుగుతూ వుంటే, ఈ రోజు క్వశ్చన్ అవర్ కంటే, డైరెక్టుగా దీనిని తీసుకోవలసిందని మా ఒపీనియెన్.

ఉ . 9 . 10

అందుచేత మీరు క్వశ్చన్ అవర్ రేపటికి పోస్ట్‌పోన్ చేయండి . దానివలన ఎవరికీ ఇబ్బంది లేదు . ప్రతిపక్షాలు అంగీకరిస్తున్నాయి . రేపు కాకపోతే ఎల్లుండికి పోస్ట్ చేయండి . ఇప్పుడు డైరెక్ట్ చర్చ తీసుకోండి . సభముందు ఫైల్స్ పెడితే అవి చూసి డిస్కషన్ చేయడానికి అవకాశం ఉంటుంది . ఆ విధంగా చేస్తే బాగుంటుంది . 4 రోజులలో 2 రోజులు సస్పెండ్ చేశారు . ఇంకొక రెండురోజులు సభలోనే కార్యక్రమాలు జరగలేదు . అటువంటి పరిస్థితులలో సీరియస్ మ్యాటర్ గా ఇది ఉంది కాబట్టి దీనిని ముందు చర్చించాల్సింది పోయి, క్వశ్చనవర్ అంటే రేపు ఇవ్వండి . అందరం అందులో అడుగుతాము . ప్రజలు మనకు సమాచారం చెప్పాలని అన్నపుడు నేరుగా చర్చ పెడితే బాగుంటుంది తప్ప ఇంకొక సబ్జక్టు పట్టుకుని రెండు గంటల తరువాత చర్చ చేస్తామని అంటే సబబు కాదు . ముందు ఫైల్స్ పెట్టి చర్చ జరిగితే అంతా పార్టిసిపేట్ చేస్తాము . తరువాత క్వశ్చనవర్‌లో అంతా పాల్గొంటాము .

మిస్టర్ స్పీకర్ : You are the senior Members. I need not enlighten about the rules and regulations. మీరు హౌస్‌కు ఈ రోజు వచ్చారు . You have not given any notice. Other Parties have given Adjournment

Motions and they have been disallowed. The issue is very very clear. Yesterday itself, the Government has agreed for a discussion about this issue today. ఇతర పార్టీలు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు . మీరు నోటీసు ఇవ్వలేదు . నేరు చర్చ కావాలని ఇప్పుడు మాట్లాడుతున్నపుడు చెప్పారు .

శ్రీ వై . రామకృష్ణుడు : మీరు చెప్పిన దానికి నేను చెప్పాలి కదా సార్ .

మిస్టర్ స్పీకర్ : Let me clarify the position. ఈ రోజు హౌస్‌కు ప్రత్యేకంగా నోటీసు ఏమీ రాలేదు . By going through the mood of the House, I will take up the discussion immediately after the Question Hour. నర్సింహయ్యగారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత ఎస్టర్‌డే Other Parties have given Adjournment Motions and they have been disallowed. The issue is very very clear. Yesterday itself, the Government has agreed for a discussion about this issue today. You have got your own options. You have not yielded and I will leave it to your wisdom and the options available before the Chair is also very very clear. By seeing the mood of the House and by using my residuary powers, I am allowing a discussion on the subject. నేను చెప్పాను వయా మీడియా we will find a solution to both the sides. క్లారిఫికేషన్ తరువాత అవసరం అనుకుంటే you have various legislative options. దీంట్లో మీరు ఏ విధంగా చర్చ చేస్తారో it is left to your wisdom. మాట్లాడేవారు సభను లైన్ లోకి తెచ్చేవిధంగా సలహా ఇవ్వాలి . I have to put the House into order before I get into the subject.

శ్రీ పి . జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) : అధ్యక్షా, రామకృష్ణుడు గారు 5 సంవత్సరాలు ఒకరుగా ఉన్నారు . ఆయన ఎప్పుడయినా, అసెంబ్లీలో ఏదన్నా సబ్జక్టు చర్చకు వస్తే ముందు ఫైల్స్ చూచిన తరువాత డిస్కషన్ అయిందా ? కొత్త సంప్రదాయం సృష్టిస్తున్నారా ? ఏదన్నా ఉంటే ముందు డిస్కషన్ చేయండి. తరువాత ఏమి డిమాండ్ చేస్తారో స్పీకరుగారిని చేయండి . ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం తరఫున ఏమి చేయాలో చెబుతారు . ఒకసారి వెనుకకు వెళ్లి చూస్తే వారు స్పీకరుగా వున్నప్పుడు మేము పోడియం దగ్గరకు వెళ్లి నిలబడితే బిల్ పాస్ చేసుకున్నారు . ఇప్పుడు అది కావడంలేదు . మీద్వారా మనవి చేసేది ఏమిటంటె చర్చ జరపాలని అంటున్నారు . చర్చ జరిపిన తరువాత క్వశ్చనవర్ తీసుకోండి అంటున్నారు . ముందు క్వశ్చనవర్ తీసుకుంటె ఒక గంటలో మునిగిపోయింది ఏమీ లేదు . చర్చించిన తరువాత ఫైల్స్ గురించి ఏమి మాట్లాడుతారో దేనిమీద మాట్లాడుతారో మాట్లాడమనండి . దానిపై ఏమి నిర్ణయం తీసుకుంటారో అది మళ్లీ మీ మీద ఉంది .

MR.SPEAKER: Now you have got my point of view.

శ్రీ వై రామకృష్ణుడు : మేము నోట్ ఇవ్వలేదని తమరు అన్నారు . గత 3, 4 రోజుల నుండి ఈ ఇష్యూ మీద ప్రస్తావిస్తున్నాము . పూర్తిగా అపోజిషన్ సస్పెండ్ అయితే దీనిమీద మళ్లీ నోటీసు ఏమిటి ? మేము రెగ్యులర్‌గా వస్తున్నాము . దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పలేదు . మేము కంటిన్యూ చేస్తున్నాము . ఫర్‌దర్‌గా నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదు .

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా మీరు చెప్పలేదు అనలేదు . మీరు లోపలకు రాగానే చాలా స్పష్టంగా చెప్పాను . మీరు ఎప్పుడైతే అల్లరి చేశారో ఆ టైంలో వెంటనే after the Question Hour, I will take up the discussion అని చెప్పాను . There is no problem on that. చర్చ అన్న తరువాత ఇబ్బంది ఏమిటి ?

శ్రీ పై . రామకృష్ణుడు ః మూడు రోజులు లేట్ అయిన తరువాత కూడా డిస్కషన్‌కు ఎలౌ చేశారు . సంతోషం . మేము కాదని అనడంలేదు . జనార్థన రెడ్డిగారు చెబుతున్నారు డిస్కషన్ కాకుండా ఫైల్స్ పెట్టమని డిమాండ్ చేసే సంప్రదాయం ఎక్కడ ఉందని అన్నారు . తమరి సమక్షంలోనే ఆ క్వశ్చన్ మీద డిస్కషన్ అయిన తరువాత మేము డిమాండ్ చేశాము . వాళ్లు పెట్టము అన్నారు . దాని పైన జరిగింది . అది కూడా తెలుసుకోవాలి . మేము మా ఉన్న డాక్యుమెంట్లు పంపాము . ఇవన్నీ జరిగాయి . జరిగిన తరువాత ఫైల్స్ డిమాండ్ చేశాము తప్ప జరగకుండా ఫైల్స్ డిమాండ్ చేయలేదని జనార్థన రెడ్డిగారు తెలుసుకోవాలి .

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చనవర్ తయవాత చర్చకు వెళదాము .

శ్రీ పై . రామకృష్ణుడు ః ఈ రోజు ఎడ్జర్న్‌మెంట్ నోటీసు ఇచ్చారా అని అడిగారు . మేము క్లియర్‌గా చెబుతున్నాము . ఈ ఇస్యూ ఎండ్ కాలేదు . సస్పెండ్ చేసి బయటకు పంపారు తప్ప ఎండ్ కాలేదు . వేరే నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదని మా భావన . నోటీసు కావాలంటే ఇస్తాము . మాకు ఉండే అనుమానం, ఇంతవరకు మీరు నోట్ ఇవ్వలేదు . దేనిమీద డిస్కషన్ చేయాలో స్పష్టంగా తెలియదు . ఫైల్స్ పెట్టలేదు . ఏమీ పెట్టకుండా డిస్కషన్ ఎలా చేస్తాము?

మిస్టర్ స్పీకర్ ః మూడురోజుల చర్చ, మూడు రోజులు అల్లరి అయింది . దేనిపై చర్చ జ రుగుతుందో మీకు తెలియదు అంటే ఎట్లా ? చర్చ జరుగుతుంది అని స్పష్టంగా చెప్పాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః రామకృష్ణుడు గారి పెద్దరికం ఇప్పుడు బయటపడింది . ఫైల్స్ చూడకుండా చర్చ చేయలేము అంటే ఇప్పటివరకు బోగస్‌గా అల్లరి చేశారని అర్థం అవుతున్నది .We are ready for discussion అని అంటే డిస్కషన్‌కు రావడంలేదు . ముఖ్యమంత్రిగారు చాలా కాటగరికల్‌గా చెప్పారు . దేవేందర్ గౌడ్‌గారూ, మీదగ్గర వున్న డాక్యుమెంట్లు సంతకం చేసి అథెంటికేటెడ్‌గా పంపమని చెబితే పంపే ధైర్యం దేవేందర్ గౌడ్‌గారికి లేదు . రామకృష్ణుడుగారు , కోడెల శివప్రసాద్ గారు ఉన్నప్పుడు , ఇరిగేషన్ మీద అవినీతి జరిగితే నేను ఎస్ . సాంబయ్యగారు పోడియం దగ్గరకు వస్తే వెంటనే ఎంక్వయిరీకి ఒప్పుకున్నా రు . చంద్రబాబు నాయుడుగారు ఎంక్వయిరీకి ఒప్పుకుంటే స్పీకరుగారిగా ఆయనను ఎంక్వయిరీ వేయాలని అడిగితే రికార్డులు చూడాలని అన్నారు . దానికొరకు సి ఎల్ పి నుండి లెటరు ఇచ్చి స్పీకరుగారి చుట్టూ 5 సంవత్సరాలు చెప్పులు అరిగేట్లు తిరిగాము .

( అంతరాయం )

శ్రీ కె . రోశయ్య ః నేను వాద ప్రతివాదాలకు పోవడం లేదు . సభ నడవడానికి దోహదపడే విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను . తమరు నోటీసు చేశారు, రామకృష్ణుడు గారు ఒక మాట అన్నారు . దేనిమీద డిస్కషన్ చేస్తాము? ఫైల్స్ ఇక్కడ పెడితే చూచి డిస్కషన్ చేస్తామని ఒక సందర్భంలో అన్నారు . దానికి సాక్ష్యం అవసరం లేదు . చెప్పిన మాట చెబుతుంటే కాదంటే ఎట్లా ? ఒక సందర్భంలో ఫైల్స్ ఇక్కడ పెడితే చూచి డిస్కస్ చేస్తామని ఒక మాట అన్నారు . రెండవసారి నోట్ ఇస్తే ఇప్పటికిప్పుడు చదువుకుని ఎట్లా మా ట్లాడుతాము అన్నారు
ఉ.9.20

అంటే ఫైల్స్ మాత్రం అక్కడ పెడితే అవి చూడడానికి వ్యవధి అక్కర లేదు. తిరగేసి పైకి చూసి మాట్లాడే శక్తి వారికి వుంది. ఇదివరకే వారు స్టడీ చేసి వున్నారు. నోట్ ఇచ్చి డిస్కస్ చేయమందామంటే, ఇప్పుడు నోట్ ఇస్తే ఎట్లా అంటారు. నేను ఒకటే

మనవి చేస్తున్నాను. మనకు సాంప్రదాయాలు వున్నాయి, నిబంధనలు వున్నాయి. ఆ నిబంధనలకు లోబడి సభను నడుపుకుందాము. హుందాగా నడుపుకునే ప్రయత్నం చేద్దాము. ప్రభుత్వ వైఫల్యాలను మీరు ప్రజాస్వామిక పద్ధతులలో మీకు వున్న హక్కులకు లోబడి ఎండగట్టే ప్రయత్నం చేయండి, సభ ద్వారా ప్రజలకు సమాధానం చెప్పడానికి మేము ప్రయత్నిస్తాము. దానివల్ల ప్రయోజనం వుంటుంది కాని మీరు 4 కేకలు వేయడం, మేము ఇంకా గట్టిగా కేకలు వేయడం వల్ల ఏ మాత్రమూ ప్రయోజనం వుండదు. ప్రజలు సబబైన చర్చను కోరుకొంటున్నారు. మీరు లేవనెత్తే అంశాలకు ప్రభుత్వం ఏమి చెబుతుందోనని ప్రజలు బయట ఎదురు చూస్తున్నారు కాని కేకలు, రంకెలతో దద్దరిల్లే సభను కాదు.

మీరు అనేక మంత్రి పదవులు చేసారు, 5 సంవత్సరాలు స్పీకర్‌గా పని చేసారు, అనుభవం వున్న వారు, అటువంటి మీరే మేము నోటీసు ఇవ్వాలా, అక్కర లేదంటే అది ఎటువంటి వాదన ? మీ ఇంట్లో వ్యవహారాలను మీ ఇష్టం వచ్చినట్లు నడుపుకోవచ్చు. కాని శాసన సభా వ్యవహారాలు అట్లా కాదు కదా ? కొన్ని నిబంధనలకు లోబడి నడిపించాలి. మీరు అట్లా నడిపించారు, ఇప్పుడు కూడా అట్లానే నడుపుకుందామని అంటున్నాను. ఇప్పటికే సభా సమయం వృధా అయింది కాబట్టి మరింతగా సమయం వృధా చేసుకోకుండా క్వశ్చన్ అవర్‌ను తొందరగా పూర్తి చేసుకుని డిస్కషన్ పెట్టుకుంటే, గవర్నమెంట్ ఆన్సర్ చేయడానికి రెడీగా వుంది.

శ్రీ వై.రామకృష్ణుడు : సర్, మై ఇష్యూ ఈజ్ డిఫరెంట్. కన్నా లక్ష్మీనారాయణ గారు, రోశయ్య గారి చేత చెప్పించుకునే పరిస్థితులలో నేను లేను, ఇది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారు చెబుతున్న ఇష్యూకి సంబంధించి మీరు రికార్డులను తెప్పించుకుని వెరిఫై చేయండి. ఎప్పుడైనా, ఏ సందర్భంలోనైనా మా హయాంలో ప్రతిపక్షాలకు ఇచ్చిన విలువ ఏ విధంగా వుంది, మీ టైమ్‌లో ఏ విధమైన గౌరవాన్ని ఇస్తున్నారో ఆలోచించుకోవలసిన అవసరం వుంది..

సర్, అప్పుడు ఆయన కూడా ఒక మెంబర్‌గా వున్నారు. ఆ టైమ్‌లో ఏ విధమైన గౌరవం ఇచ్చామో, ఈ రోజున మాకు వారు ఏ విధమైన గౌరవం ఇస్తున్నారో కంపేర్ చేసి చూసుకోమని కోరుతున్నాను. రెండో విషయం, వారు నోటీసు గురించి చెబుతున్నారు. ఫైల్స్ గురించి మాట్లాడుతున్నారు. మేము 3, 4 రోజుల నుంచీ ఫైల్స్ పెట్టమని డిమాండ్ చేస్తున్నాము. తమరు డిస్కషన్‌కు అలౌ చేస్తున్నానని అంటున్నారు. ఒ.కె., అట్లాగే డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేస్తాము. కాని ఈ డిస్కషన్ క్వశ్చన్ అవర్ కంటే చాలా ప్రధానమైనది. 3, 4 రోజుల నుంచీ గొడవ జరుగుతున్న సందర్భంలో దీని మీద డిస్కషన్ పెట్టమని అడుగుతున్నాము.

దానికి కావలసిన నోట్‌ను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుండి కూడా ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా వ్యవహరిస్తోందనేదే మా వాదన. ఎందుకంటె, మేము ఫైల్స్ చూడాలని అంటున్నాము. ఎక్కడకో పొండి, ఏ చట్టం క్రిందనో తెచ్చుకోండని చెబుతున్నారు. ఇక్కడ ఇంతమంది గొడవ చేస్తూ వుంటే ఫైల్స్ పెట్టని వారు సమాచార హక్కు క్రింద నోటీసు ఇస్తే ఆ సమాచారం ఇస్తారా ? నేను మనవి చేసేది ఒకటే, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి, గత 3, 4 రోజులుగా కంటిన్యూ అవుతోంది కాబట్టి, తమరు క్వశ్చన్ అవర్ లేకుండా ఈ సబ్జక్ట్ మీదనే డిస్కషన్‌కు అలౌ చేయమని కోరుతున్నాను.

MR.SPEAKER: రామకృష్ణుడు గారూ, your point is well taken care of. Let us finish the Question Hour and after that we will take up the discussion.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఆర్.ఐ.డి.ఎఫ్. గురించి ...

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్, నన్ను మాట్లాడనివ్వకపోతే ఎట్లా ? 20 రోజుల తరువాత నాకు మాట్లాడే అవకాశం వచ్చింది, ఇప్పుడు కూడా మాట్లాడ నివ్వకపోతే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

ఈ విధంగా గలాభా చేసే వారిని ప్రజలు క్షమించరు, ఇది చరిత్ర చెబుతోంది.

( మైక్ కట్ చేయబడింది )

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు 9.30 కాబోతోంది. Immediately, after the Question Hour, I will take up the discussion.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్) ః అధ్యక్షా, తమరు ఒక విషయంలో మాకు క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఎందుకంటే ప్రతి సభ్యుడికీ అన్ని రూల్స్ తెలియకపోవచ్చు. నేను అన్ని రూల్స్ తెలిసే ఇక్కడ వున్నానని అనుకోవడం లేదు. కొన్ని నాకూ తెలియకపోవచ్చు. ఒక్క విషయం నాకు అర్థం కాలేదు. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ అన్నారు, ఇప్పుడు కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ కూడా అన్నారు. నేను కాగితాలు ఇచ్చినపుడు, ఆ కాగితాల మీద సంతకాలు కూడా చేసే ధైర్యం లేకుండా ఏదో బోగస్ కాగితాలు ఇచ్చాననే పద్ధతిలో మాట్లాడారు. తమరు చెప్పాలి.

నేను ఈ హౌజ్‌లో మెంబర్‌ను. ఈ హౌజ్‌లో డిబేట్ జరుగుతున్న సందర్భంలో తమరికి కొన్ని పేపర్స్ పంపించాను. తమరు నా పేరు మీద ఒక ఎకనాలెడ్జ్‌మెంట్ కూడా పంపించారు. నిండు సభలో ఒక చర్చ జరుగుతున్న సందర్భంలో స్పీకర్ గారికి కాగితాలు ఇచ్చినపుడు దాని మీద సంతకం లేదు కాబట్టి అది బోగస్ అని అంటున్నారంటే, is it necessary for the Member to sign on each and every document before it is submitted to the Hon'ble Speaker.

MR.SPEAKER: దేవేందర్ గౌడ్ గారూ, the matter is very very clear.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, 1994-1999 మధ్య కాలంలో తమరు కూడా హౌజ్‌లో వున్నారు. ఇదే నారా చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా వుండి, ' పిసినికాడ ' ఇష్యూకి సంబంధించి డిస్కషన్ జరుగుతున్నపుడు, ఆయన ఒక ప్రిన్సిపాల్ సెక్రటరీని సస్పెండ్ చేసి హౌజ్‌కు వచ్చానని అన్నారు. ఎప్పుడు చేసారని అడిగాము. ఇప్పుడే ఫైల్ మీద సంతకం పెట్టి వస్తున్నానని అన్నారు. ఆ తరువాత గాదె వెంకట రెడ్డి గారూ ఇంకా మేమూ లేచి అల్లరి చేయబోతూ వుంటే, స్పీకర్‌గారు జోక్యం చేసుకుని, ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి సంతకం చేసి వచ్చి హౌజ్‌లో చెబుతుంటే కూడా మీరు అల్లరి చేయడం ఏమీ బాగోలేదని చెప్పారు.

నాకు తెలిసి ఫైల్ మూవ్ కాలేదని, ఫైల్ మూవ్ కాకపోయినట్లయితే ప్రివిలేజ్ నోటీసు ఇస్తానని అన్నాను. ఆ తరువాత రోజు ఎంక్వైరీ చేస్తే ఫైల్ మూవ్ కాలేదు, సస్పెషన్ లేదు, మరేమీ లేదని తెలిసింది. అప్పుడు సి.ఎల్.పి. తరపున మేము ప్రివిలేజ్ నోటీసు ఇచ్చాము. ఆ నోటీసును 5 సంవత్సరాలూ పరిశీలిస్తూనే వున్నారు. ఆ 5 సంవత్సరాలూ మా చెప్పులు అరిగేలా తిరిగాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: You cannot question the decision of the Chair. The matter is very clear. I have already set the records straight. If I go on allow, it will turn into an endless argument. We have to put an end at some stage. Authority of the Chair cannot be questioned whoever is in the Chair whether it is one year back, ten years back or twenty years back. The decision of the Chair is final and it cannot be questioned by anybody else. The decision of the Chair is to be respected by one and all.

SRI Y. RAMAKRISHNUDU: He cannot question the Chair. He has referred to my name. హౌజ్‌లో జరిగిన ఇస్యూకి సంబంధించి ఏమైనా తేడాలుంటే, దాని మీద ప్రివిలేజ్ నోటీసు ఇచ్చుకునే అవకాశం, హక్కు మెంబర్స్‌కు వుంటుంది. ప్రివిలేజ్ నోటీసు ఇచ్చిన తరువాత దానిని ఎగ్జామిన్ చేసి అలౌ చేయాలా అక్కర లేదా అనే నిర్ణయం తీసుకునే అధికారం చెయిర్‌కు వుంది. నేను ఈ రోజు రోశయ్య గారి మీదా, ముఖ్యమంత్రి గారి మీదా ఒక ప్రివిలేజ్ నోటీసు ఇస్తున్నాను. దానిని ఎగ్జామిన్ చేసి డిజలౌ చేయాలా, అలౌ చేయాలా అనేది నిర్ణయించడం మీ డిస్క్రెషన్.

MR.SPEAKER: You cannot question the decision of the Chair. The matter is very clear. I have already set the records straight. If I go on allow, it will turn into an endless argument. We have to put an end at some stage. Authority of the Chair cannot be questioned whoever is in the Chair whether it is one year back, ten years back or twenty years back. The decision of the Chair is final and it cannot be questioned by anybody else. The decision of the Chair is to be respected by one and all.

SRI N. KIRAN KUMAR REDDY (Vyalpadu): Mr. Speaker, Sir, in connection with the signature of the Member on the documents before they are submitted to the Chair and before seeking a permission from the Chair to lay the documents on the Table of the House, Rule 281 of Kaul and Shakdhar is very very clear. The Hon'ble Member should go through them. I am sorry, if he does not know the rule position.

(Interruptions)

MR.SPEAKER: He has referred to only the procedures and practices relating to the running of this House. It is a normal practice that when a member after his signature submits the documents to the Chair, they will be forwarded to the Government.

ఉ.9.30

శ్రీ వై.రామకృష్ణుడు :– He cannot question the decision of the Chair. మిమ్మల్ని నేను అడిగేది ఏమంటే, నేను నోటీసు ఇస్తే మీరు ఎగ్జామిన్ చేయకుండా అలౌ చేశారు. ఒకవేళ అలౌ చేస్తే అది స్పీకర్ డిస్క్రీషన్‌లో ఉంటుందే తప్ప వీరి డిస్క్రీషన్‌లో ఉండదు.

MR.SPEAKER : I will set the records straight. ఛైర్ యొక్క గౌరవం కాపాడే బాధ్యత గౌరవ సభ్యులందరిపై ఉంటుంది. ఏ డాక్యుమెంటైనా ఛైర్ ముందుకి పంపించినప్పుడు, ఇది నార్మల్ ప్రొసీజర్ అని చీఫ్ విప్ గారు కోట్ చేశారు. In this particular case prior to sending the documents, there was a similar mentioned made. ఆ చర్చ సందర్భంలో వచ్చింది. While forwarding the same to the Chair, మీరు మెన్షన్ చేస్తూ పంపించారు కాబట్టి that mention has been treated as authentic by you. It is a normal practice. ఈ రోజు మహిళా దినోత్సవం. అందుకే ఈ రోజు సభ ప్రారంభం కాగానే నేను శుభాకాంక్షలు తెలిపాను. I will try to bring in some mention.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు) :– ఫైల్స్ పెట్టమనండి. క్వశ్చన్ అవర్ సమయం కూడా అయిపోతోంది. కాబట్టి వెంటనే చర్చకు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- జనార్ధనరెడ్డి గారు అరగంటకుపైన టెక్నిలిటీస్‌పైన మాట్లాడుతూ, ఇవన్నీ మాట్లాడుకున్న తరువాత ఒక నిర్ణయానికి వచ్చాము. క్వశ్చన్ అవర్ అయిన తరువాత, ఈ సభలో చర్చ జరుగుతుంది. సభ్యులు చర్చ జరిగే సందర్భంలో మీరు సబ్జక్టుపైన మీ అభిప్రాయాలు, మీ అభ్యంతరాలు, మీ ఉద్దేశ్యాలు, మీ డిమాండ్స్ ఏవి ఉన్నా చర్చ ద్వారా సభ ముందుకు తీసుకురావచ్చు. That is the normal practice which has to be adopted. The Government says that they are ready for the discussion today itself. There is no problem.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- ఫైల్స్ పెట్టించి, చర్చను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీ డిమాండ్స్ ఏమి ఉన్నా అవి చర్చ జరిపే ముందు చెప్పండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, మా అనుమానం ఏమంటే, ప్రభుత్వం చాలా క్లియర్‌కట్‌గా, మేము సంతకాలు పెట్టని డాక్యుమెంట్స్ ఇచ్చినట్లు చెప్పింది.

MR.SPEAKER: I have made it very very clear. సభ ముందుకి చర్చ వచ్చినప్పుడు It is open. చర్చ జరిగే సమయంలో అభ్యంతరాలు ఉంటే I have made it abundantly clear and I have also told to the Floor Leaders. ఈ పద్ధతిలో వస్తే చర్చ, ఈ పద్ధతిలో వస్తే కాదనేది when the House open for a discussion, you are well within your right to raise your objections. మీ అభ్యంతరం ఏమైనా ఉంటే, when the subject comes up for discussion, you can raise your doubts and seek clarifications.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- మాకు బేసిక్ డౌట్ ఉంది.

మిస్టర్ స్పీకర్ :- ఈ సభలో చర్చకు వచ్చినప్పుడు మీరిచ్చిన కాగితాల గురించి కానీ, అబ్జక్షన్స్ గురించి కానీ చెప్పండి. At any part of time చర్చ ప్రారంభం అయ్యేప్పుడు, ఆ చర్చపై మీకు ఉన్న అనుమానాలు, అభ్యంతరాలు చెప్పవచ్చు. Only at the time of the discussion, you can seek your clarifications.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : They say that it is a bogus document. వారు కన్సిడరేషన్‌లోకి తీసుకొంటారా, లేదా.

MR.SPEAKER: You are a senior Member. I have made it abundantly clear. When the subject comes up for discussion, you can raise your objections. ఈ రోజు సభలో ఏ విధంగా డీవియేషన్స్ జరుగుతున్నాయో చూడండి. ఒక సబ్జక్టు ని తీసుకోవాలనుకొన్నప్పుడు సమయం ఇస్తాము. ఆ సమయంలో మనం టేకప్ చేస్తాము. అప్పుడు మనం తీసుకోవచ్చు. The House has to run according to the rules of procedures.

(అంతరాయం)

ఏ రూల్ కోట్ చేసి మాట్లాడుతున్నారో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన, ముఖ్యంగా, తెలుగుదేశం గౌరవ శాసన సభ్యులందరికి, వారి నాయకులకు మనవి చేస్తున్నాను. తమరు ఇంత స్పష్టంగా తీర్పు ఇచ్చిన తరువాత, ఈ విషయంలోకి వెళ్లకుండా క్వశ్చన్ అవర్ నడుపుకొందాము. వారుకి క్వశ్చన్స్ యొక్క సమాధానాలు వినడానికి అంగీకరించకపోతే బరుటకు వెళ్లి విశ్రాంతి తీసుకొని, ఆ చర్చ జరిగేప్పుడు రండి. లేదంటే, సభను సజావుగా నడిపించడానికి తమరు అనుమతించండి. క్వశ్చన్ అవర్ వినడానికి వారికి

ఇంట్రస్ట్ లేదు కాబట్టి వారు బయటకు వెళితే...... లేకపోతే వారిని బయటకు పంపించడానికి మీరు తీర్మానం చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

ఉ. 9.40

MR.SPEAKER : We will take-up the discussion immediately after the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) :- అధ్యక్షా, రెండు రోజుల నుండి మేము సభ బయట ఉన్నాము. మేము నోటీసు ఇచ్చిన తరువాత ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని మీరు చెప్పారు. నా అప్రహెన్షన్ ఏమంటే, ఈ సెస్పన్షన్‌కి గురైన అంశం కూడా క్వశ్చన్ అవర్‌లో వచ్చింది. క్వశ్చన్ అవర్ తీసుకొన్న తరువాత హౌజ్ ప్రాపర్టీ అవుతుంది. ఈ అంశంపై సీరియస్‌నెస్ ఉంది కాబట్టి, దీనిని గమనించి ప్రభుత్వం కూడా పంతాలకు పోకుండా వాస్తవంగా ఏమి జరిగింది, చర్చకు సంబంధించి ఇప్పుడు మీరు అనుమతిస్తే సరిపోతుందని నా మనవి.

MR.SPEAKER : I will take-up the discussion after the Question Hour. ఎందుకంటే we have to understand that in one context or the other, we are loosing the Question Hour every day. అయినా ఏదో సందర్భంగా మనం క్వశ్చన్ అవర్‌ని తీసుకోలేకపోతున్నాము. క్వశ్చన్ అవర్ అయిన తరువాత we will go into the subject. We have almost completed the Question Hour. టెక్నికాలిటీస్‌లోకి వెళ్లాము. క్వశ్చన్ అవర్ అయిపోయిన వెంటనే మనం ఆ అంశాన్ని తీసుకొందాం.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- అధ్యక్షా, రెండు రోజుల నుండి సస్పెన్షన్‌లో ఉన్నాము. నేడు సభలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీరు అనౌన్స్ చేశారు. ఇప్పటికే కశ్చన్ అవర్ సమయం అయిపోయింది. అందువల్ల ప్రభుత్వం ఆ అంశంపై ముందుకు వచ్చి చర్చిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ అవర్ ప్రారంభమయిపోయింది. గౌరవ సభ్యులు సప్లిమెంటరీలు అడుగుతున్నారు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Mr. Speaker, Sir, for the last two days, the same issue is being continued. All the Opposition Parties through you have requested the Government to keep the relevant files before you and also demanded for a discussion over the issue . But, what I would like to know from the Chair is that when Sri . Devender Goud garu had submitted certain papers to the Chair, whether they are authentic or not, whether they are right or wrong and whether they are signed or unsigned and I don't know whether the Chair has called for an explanation from the Government or not? Initially, when we wanted for a discussion over the issue, the Government said "No" and when wanted the Government to kindly keep the files concerned before the Hon'ble Speaker, the Government has not accepted for it. I want to know from the Chair as to whether you have withdrawn the explanation which was called for from the Government and as to whether you have received any reply from the Government or not? First let that reply from the Government, before we step into the discussion over the issue.

MR.SPEAKER: I want to set the records straight. Since morning I have been abundantly making it very very clear. క్లారిఫికేషన్స్ అయిన తరువాత మీరు అవసరమనుకొంటే అప్పుడు చర్చకానీ, ఇంకేమైనా కానీ ఈ అంశంపై టేకప్ చేయవచ్చని చెప్పాను. But what had happened is that when you wanted for files to be placed before the Chair, I have told all of you through via media that the Government has agreed to have a discussion over the subject and during the course of the discussion, you all can raise whatever objections you have. Since morning I have been trying to put the House into order and now that the Government has come forward to have a discussion on the subject, I request you to kindly cooperate

with the Chair and immediately after the Question Hour, we will step into the discussion and you all can discuss the issue thread-bare.

SRI AKBARUDDIN OWAISI: Whether have you withdrawn that notice or not? No problem, we will have a discussion over the subject in this august House. We have received a letter from your officer stating that the documents have been forwarded to the Government. In this connection, I would like to know from the Chair that whether have you withdrawn the notice given to the Government or are you still awaiting a reply from the Government?

MR.SPEAKER: There is no confusion over the issue. The matter is very very clear. But, as pointed out by Sri Akbaruddin Owaisi, I have not withdrawn anything and that the matter is very much before the House and when it come up for discussion, you have got your own compulsions to raise your objections and the House will find a solution to all your problems. Now, I will not get into the subject.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, తమరి ద్వారా అక్బరుద్దీన్ ఓవైసీ గార్కి మనవి చేస్తున్నాను. పొరపాటున కూడా ప్రభుత్వం తరఫున కానీ, సభలో ఏ ఒక్క సభ్యుడు గానీ, తమరు రిపోర్టు అడిగిన మాటని మార్చు కొన్నామని మేము ఎక్కడా చెప్పలేదు. సభ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్న ఆ రిపోర్టు ఏదైతే ఉందో, తమరు ఇచ్చిన ఆదేశాలను గౌరవించి, సభలో మీకు సమర్పించి, మీ ద్వారా సభ్యులందరికి అందజేయాలనే ఉన్నాం తప్ప, దీంట్లో క్వశ్చన్ ఆఫ్ విత్‌డ్రాయల్ లేనే లేదు. మార్పు లేదు. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ఈ అంశాన్ని తీసుకొందామని చెప్పారు. మేము అదే అంటున్నాము. దానికి కొంత మంది కాదు, కాదు, మేము చెప్పిందే వినాలి, ప్రొసీజర్ మార్చాలి చర్చ జరగాలని అంటున్నారు. అటువంటి వాదనకు ప్రభుత్వం తలొగ్గే ప్రశ్నే లేదు. క్వశ్చన్ అవర్ జరగాలని తమరు నిర్ణయించి ప్రకటించినట్లు వెంటనే డిస్కషన్ టేకప్ చేయండి. We ready for discussion.

MR.SPEAKER: The matter is very very clear. When the papers have come to me, the same were forwarded to the Government for its reply. I have already made it very clear that when the subject matter comes up for discussion before the House, you can raise your objections and if you are not satisfied with that, you have your own course of actions. That is what I have expected from all of you. When the matter was not settled in my chambers, the subject will be taken-up by the House for discussion. Immediately after the Question Hour, I will take-up the discussion. There is no question of withdrawing anything.

SRI AKBARUDDIN OWAISI: MIM Party only has suggested on these lines.
ఉ.9.50

We requested the files to be placed. You can check the records, Sir. M.I.M. was the one party which did it. Let the Government give a statement on that.

MR.SPEAKER: When I said 'you', I did not mean 'you in person.' 'You' means 'the Floor Leaders.' I did not mean only the M.I.M., but the Floor Leaders, who did not agree in the meeting. There is no more confusion in this. The issue is before the House. The House will take up the matter. వివేకానంద రెడ్డి గారూ ఉప ప్రశ్నలు అడగండి.

( ప్రధాన ప్రతి పక్షం నుండి అంతరాయం )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఏమిటండీ ఇది? ఇంత వరకూ ఇక్కడ ఒక్క ప్రశ్న కూడా రానీయకుండా వారు చేస్తున్నారు. ఒక్క ప్రశ్న రానీయడం లేదు. ఏమి అన్యాయమండీ ఇది? మీ ఓపికకు మెచ్చుకోవాలి. ఇక్కడ ప్రశ్నలు రావాలి ఆ మాత్రం వారికి తెలియదా?

(Interruptions from Telugu Desam members)

MR.SPEAKER: I am naming you. Minister for Legislative Affairs may move the motion.

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That under sub-rule(2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the Question Hour today.

Sri Amaranatha Reddy N.,
Smt. Aruna Padala,
Sri Atchannaidu K.,
Sri Babu Ramesh Ch.,
Sri Bhanj Deo R.P.,
Sri Dayakar Rao Erraballi.
Sri Devender Goud T.,
Sri Govinda Reddy M.,
Sri Govindappa B.C.,
Sri Janardhan Reddy N.,
Smt. Jayalakshmamma G.,
Sri Jogulu K.,
Sri Kala Venkat Rao,
Sri Kesav P.,
Smt. Lalitha Kumari L.,
Sri Maruthi S.,
Sri Mohan Rao K.,
Sri Narayana Swamy Naidu P.,
Sri Narender Reddy V.,
Sri Narendra Kumar D.,
Sri Rajeswara Rao Ch.,
Sri Ramakrishnudu Yanamala,
Sri Ramesh D.,
Sri Ranganayakulu P.,
Sri Satyanarayana Murthy Ch.,
Smt. Sridevi A.,
Sri Srivenkateswara Rao Kodali,
Sri Subbarayudu Kothapalli,
Smt. Sujatha P.,
Sri S.S. Sivaji G.,
Smt. Uma Madhava Reddy A.,
Sri Uma Maheswara Rao D. and
Sri Venkat Rao Ch.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule(2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the Question Hour today.

Sri Amaranatha Reddy N.,
Smt. Aruna Padala,
Sri Atchannaidu K.,
Sri Babu Ramesh Ch.,

Sri Bhanj Deo R.P.,
Sri Dayakar Rao Erraballi.
Sri Devender Goud T.,
Sri Govinda Reddy M.,
Sri Govindappa B.C.,
Sri Janardhan Reddy N.,
Smt. Jayalakshmamma G.,
Sri Jogulu K.,
Sri Kala Venkat Rao,
Sri Kesav P.,
Smt. Lalitha Kumari L.,
Sri Maruthi S.,
Sri Mohan Rao K.,
Sri Narayana Swamy Naidu P.,
Sri Narender Reddy V.,
Sri Narendra Kumar D.,
Sri Rajeswara Rao Ch.,
Sri Ramakrishnudu Yanamala,
Sri Ramesh D.,
Sri Ranganayakulu P.,
Sri Satyanarayana Murthy Ch.,
Smt. Sridevi A.,
Sri Srivenkateswara Rao Kodali,
Sri Subbarayudu Kothapalli,
Smt. Sujatha P.,
Sri S.S. Sivaji G.,
Smt. Uma Madhava Reddy A.,
Sri Uma Maheswara Rao D. and
Sri Venkat Rao Ch.

(Pause)

The motion was carried and the members were suspended from the service of the House for the Question Hour.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నేను విషయం మొన్ననే మీకు, మంత్రి రోశయ్య గారికి చెప్పాను. వాళ్లను ఒక వారం రోజులు పంపించండి అని. ఏమిటండీ ఈ సంత.

మిష్టర్ స్పీకర్ : మీరు ఉప ప్రశ్నలు అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సరే సార్. మీ ఓపికకు మెచ్చు కోవాలి. నెల రోజుల నుంచీ వారు ఇదే విధంగా చేస్తున్నారు. వారిని పాత అసెంబ్లీలో కూర్చోపెట్టండి. ఎంతసేపు అయినా మాట్లాడతారు. వారికి అది తప్ప ఇంక ఏమీ లేదు.

MR.SPEAKER: Vivekananda Reddy Garu, on the supplementaries please.

جناب اکبرالدین اویسی ۔ (MR. AKBARUDDIN OWAISI) تلگو دیشم پارٹی اس ایوان کی سب سے بڑی اپوزیشن پارٹی ہے جسکے اراکین کو Question Hour تک معطل کردیا گیا ۔ ہمارا مطالبہ تھا کہ فائیل کو اسپیکر کی پیشی میں پیش کیا جائے لیکن اس تعلق سے حکومت سنجیدگی کے ساتھ غور نہیں کررہی ہے ۔ ہم لوگ explanation کے تعلق سے پوچھے' ہم لوگ بحث کرنے کیلئے تیار ہیں ۔ Question Hour کو معطل کرتے ہوئے بحث کی اجازت دی جائے لیکن ایسا نہیں کیا جارہا ہے ۔ اسکے خلاف ہماری پارٹی مجلس اتحادالمسلمین Question Hour کے خلاف واک آوٹ کرتی ہے ۔

( Then the Hon'ble Members belonging to M.I.M Party staged walk-out )

---

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఆర్.డి.ఎఫ్. నిధుల పంపిణీలో అవకతవకలు

ప్రశ్న నెం. 141(4557)

సర్వశ్రీ / శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), మాగుంట పార్వతమ్మ (కావలి), ఆదాల ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), ఎం. చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి), కె.లింగయ్య (నేరేళ్ల), ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), ఇ. రాజేందర్ (కమలాపూర్), టి. హరీష్‌రావు (సిద్దిపేట) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలో నాబార్డు కింద వివిధ జిల్లాలలో ఆర్ ఐ డి ఎఫ్ నిధుల పంపిణీలో అవకతవకలు చోటు చేసుకున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ. అయితే, సక్రమంగా నిధులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**పంచాయతీరాజ్ మంత్రి ( శ్రీ జె.సి. దివాకర రెడ్డి) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, అసత్యానికి నోరు ఎక్కువ.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మీరు చాలా క్లియర్‌గా చెప్పారు. మొన్న కూడా చాలా క్లియర్‌గా చెప్పారు. రోశయ్య గారు కూడా చాలా క్లియర్‌గా చెప్పారు. ఆ విధంగా చెప్పిన తర్వాత కూడా వారు గవర్నమెంటును ఎక్స్‌ప్లనేషన్ అడిగాము వారు చెప్పడం లేదు అంటున్నారు. మేము గవర్నమెంట్‌ను అడిగిన ఎక్స్‌ప్లనేషన్‌కు స్టేట్‌మెంట్

రూపంగా చాలా క్లియర్‌గా చెప్పాము. క్వశ్చన్ అవర్ అయిన తర్వాత సభ్యులందరికీ దానిని సర్క్యులేట్ చేయడం జరుగుతుంది. అది మీ ఆధ్వర్యంలో ఉంది. ఆ విధంగా మేము చెప్పిన తర్వాత కూడా వారు గవర్నమెంటు రెస్పాండ్ కాలేదు. మీరు విత్ డ్రా చేసుకున్నారో లేదో తెలియదు అనడం తప్పు. ఆ విధంగా చెప్పడం కరెక్టుకాదు. మేము ఖచ్చితంగా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. మీ వద్ద ఇవ్వడం జరిగింది. క్వశ్చన్ అవర్ అయిన తర్వాత సభ్యులకు ఇస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నేను అనేది ఒకటే. ఇప్పుడు ఇక్కడ వారు చేస్తున్నదంతా అన్యాయం . వారు ప్రతి దానికి నోరు పెట్టుకుని అరుస్తున్నారు. సత్యానికి ఈ నాడు నోరు లేదు. అసత్యానికి నోరు ఎక్కువైంది అని అందరూ అర్థం చేసుకోవాలి. ప్రతి పక్షం వారు ఆ విధంగా ప్రవర్తిస్తున్నారు. ఎవరికి నోరు ఉంటే వారికి మైకు పోతున్నది.

అధ్యక్షా, పంచాయతీ డిపార్టుమెంటు 2003 వ సంవత్సరంలో ఆర్.ఐ.డి.ఎఫ్. ఎస్. కింద ఇంత అన్నారు. నేను ఉప ప్రశ్ననే అడుగు తున్నాను. దాదాపు 20 ప్రశ్నలు పోయాయి. నెల రోజుల నుంచి ప్రశ్నలు జరగనీయడం లేదు. వారు 20 ప్రశ్నలను పోగొట్టారు.

ఉదయగిరిలో 2003-04 సంవత్సరంలో రూ. 4 ,50,000 కోట్లు ఎలాట్ చేశారు. దానిలో పూడికలు, గుట్టల మీద రూ. 400 కోట్లు దుర్వినియోగం అయ్యాయి. ఆ విషయమై ఉదయగిరి ప్రస్తుత శాసన సభ్యుడు శేఖర్ రెడ్డి గారు జిల్లా పరిషత్తులోను, శాసన సభలోనూ చాలా సార్లు ఇక్కడా ప్రస్తావన చేశారు. అయినప్పటికీ సరైన సమాధానం రాలేదు. జరిగిన దుర్వినియోగం అంతా ఆ ప్రక్కన వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడే జరిగింది. కాబట్టి, ఆ వివరాలు తెలుపవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, 2003-04 వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో ఖర్చు పెట్టింది రూ. 4 కోట్లు కాదు. కేవలం రూ. 292 లక్షల 50 వేలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది.
ఉ.10.00

రాష్ట్రం మొత్తం మీద 2 కోట్ల, 95 లక్షల, 50 వేల రూపాయలు మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. కాబట్టి 4 1/2కోట్ల రూపాయలు అనేటటువంటి మాట రాదు. ఆ నాటి ప్రభుత్వం ఖర్చు పెడితేనే కదండి దుర్వినియోగం అవినీతి జరిగింది అనడానికి, ఖర్చు పెట్టింది 2,95,50,000 రూపాయలే ఆ మాట చెప్పడం సరైనటువంటిది కాదు. లేదు ఇప్పటికైనా అది ఎట్లా జరిగిందని, బహుశ ఆ జిల్లా మొత్తం పద్దుల క్రింద ఎక్కడైనా ఏమైనా జరిగింది ఏమో, నేను జరగలేదని సర్టిఫికెట్ ఇవ్వడంలేదు. మీరు అడిగింది ఏమో నాబార్డులో జరిగిందా అంటే లేదని అన్నా తప్పా ఆ జిల్లాలో జరగలేదని అటువంటి మాటా కాదు. మీరు మరోమారు డిటేల్సు ఇవ్వండి. I will get it enquired within fifteen days.

మిష్టర్ స్పీకర్: అందుకే చెప్పాను కదా, క్వొశ్చన్ అవర్ ప్రాధాన్యత ఏవిధంగా వున్నది. మిగతా ప్రశ్నలు కూడా టేకప్ చేయాలి. ప్రశ్న నెం.142(4396) వాయిదా వేస్తున్నాను.

## కర్నూలు నుండి సుంకేశుల వరకుగల రోడ్డు అధ్వాన్నస్థితిలో ఉండుట

ప్రశ్న నెం .143 (5324-జి)

సర్వశ్రీ ఎం.శిఖామణి (కోడుమూరు), ఇ.ప్రతాపరెడ్డి (ఆత్మకూరు)– గౌరవనీయులైనరోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కర్నూలు- సుంకేసుల వయా మంత్రాలయం రోడ్డు అధ్వాన్న స్థితిలో వున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జె.రాంమోహనరావు):**

అ) అవునండీ
ఆ) అభివృద్ధి పనులు కేంద్ర రోడ్డు నిధి పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎం .శిఖామణి: అధ్యక్షా, కర్నూలు - సుంకేసుల వయా మంత్రాలయం గతంలో ఎప్పుడో తారు రోడ్డు వేసినారు.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రోడ్డు అంతా డిమాలిష్ చేసి ఎత్తులు, దిగుడులతో వేశారు. ఇవాళ ఆ రోడ్డు ఎంతో పురాతనమైనది, అక్కడ సుంకేసుల బ్యారేజి ఉన్నందువల్ల విహార యాత్రకు వెళుతూవుంటారు. అటువంటి రోడ్డు ఇవాళ దీనావస్థలో ఉన్నది. అక్కడ ఉన్న రాజీవ్‌రెడ్డిగారు ఇ.ఇ. గారు కనీసం ప్యాచ్‌స్ కూడా వేయకుండా వుంది. ఇవాళ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది. మా జిల్లా ఇన్ చార్జ్ మంత్రి స్వయాన రోడ్డు చూశారు.వారు కూడా చెప్పారు. ఇంతవరకు ఆ రోడ్డు పట్టించుకోవడం లేదు. ఇప్పుడైనా ఆ రోడ్డు పట్టించుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రాంమోహనరావు: అధ్యక్షా, సుంకేసుల, నాగులదిన్నే మీదగా కర్నూలు నుండి మంత్రాలయం వరకు గల రోడ్డు జిల్లా ప్రధాన రహదారి . రోడ్డు మొత్తం పొడవు 72 కిలోమీటర్లు, 0/0 కిలోమీటరు నుండి 24/2వరకు కర్నూలు-సుంకేసుల రోడ్డు, 0/0 కిలోమీటరు నుండి 32/4వరకు సుంకేసుల -నాగులదిన్నే రోడ్డు, 0/0 కిలోమీటరు నుండి 16/350వరకు మంత్రాలయం -నాగులదిన్నే రోడ్డు. ఈ 3 భాగాలు ఉన్న రోడ్డు మొదటి భాగానికి సిఆర్ఎఫ్ నిధులకు రాయడం జరిగింది. నిధులు వస్తాయి, రోడ్డును పటిష్టపర్చి ఈ 3 భాగాలు 3 సంవ్సరాలలో చేయాలని ఆలోచన చేస్తున్నాము. అందుకే కొంత వెయిట్ చేసినట్లయితే 3,4, నెలల్లో సిఆర్ఎఫ్ నిధులతో మొదటి భాగం పటిష్ట పరుస్తాము. మిగిలిన భాగాలను అంచలంచలుగా చేయడం జరుగుతుంది.

## హైదరాబాద్‌లో మక్కామసీదు ప్రహరీ గోడలు శిధిలావస్థలో ఉండుట

ప్రశ్న నెం.144(5325-పి)

Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan(Yakatpura), Md. Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar) and Mohd.Moazam Khan (Asifnagar) - Will the Minister for Minorities Welfare, Wakf, Urdu Academy be pleased to state:

a) whether it is a fact that the boundary walls of Mecca Masjid in Hyderabad are in a dilapidated condition, and
b) if so, the steps taken by the Government in this regard?

MINISTER FOR MINORITIES WELFARE (SRI MOHD.FAREEDUDDIN):

a) No Sir. The boundary walls of the Mecca Masjid are in good condition except a small portion of the outer boundary wall on the southern side including arch filling of the Mecca Masjid which requires repair and plastering.
b) Necessary instructions are issued to undertake repair of the said boundary wall.

SRI K.RAMULU: Within how many days will you get the wall repaired and Mecca Masjid renovated? Can you allot additional funds also?

SRI MOHD.FAREEDUDDIN: We are allocating Rs.25 lakhs every year for the maintenance of Mecca Masjid. There is no problem. It is a small work. It will be taken up within a month period.

## గ్రామీణ పేదలకు పక్కా గృహ నిర్మాణ పథకం

ప్రశ్న నెం .145(4374 )

శ్రీ ఎస్.ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన హోం, గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న గ్రామీణ పేదల పక్కా గృహ నిర్మాణ పథకం (ఆర్‌పిహెచ్)క్రింద ఎస్.సి., ఎస్.టి., బి.సిలు ప్రయోజనం పొందుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు పథకం క్రింద ఇబిసిలు వారి జనాభాకు అనుగుణంగా ప్రయోజనం పొందడం లేదన్న విషయం కూడా వాస్తమేనా;

ఇ) అయితే, పథకం క్రింద ఇళ్ల కేటాయింపులో వారి కోటాను పెంచే ప్రతిపాదన ఏదైనా వుందా?

**హోం, గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి)ః**

అ) అవునండీ.

ఆ మరియు ఇ) ఇబిసి జనాభాకు సంబంధించిన జనాభా లెక్కల సమాచారం ఏది లేదు. అయితే 2006-07 నుండి అర్హులైన ఇబిసిలను కలుపుకొని, ఇళ్లు లేని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ పథకం క్రింద వర్తింప చేయడమవుతుంది.

శ్రీ ఎస్.ఉదయభాను: అధ్యక్షా, ఈ గ్రామీణ ప్రజలకు పేదలకు కట్టే ఇళ్లలో ఇందిరమ్మ పథకం క్రింద కేవలం ఎస్‌సి., ఎస్.టి., బిసిలే కాకుండా ఆర్థికంగా వెనుక బడిన వారికి కూడా ఇవ్వడానికి ఏటువంటి ప్రతిపాదనలు ఉన్నాయా? మీరు ఇందిరమ్మ గ్రామానికి ఇచ్చే ఇళ్ల క్రింద 25 వేలరూపాయలు ఇంటికి ఇస్తున్నారు. ఇవాళ సిమెంటు రేటు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ి రాష్ట్ర వ్యాప్తంగా 120 రూపాయలకు సిమెంటు రేటు పెట్టి మీరు 25 వేల రూపాయలకు కట్టిస్తున్నారు. ఇవాళ సిమెంటు రేటు మొత్తం మీద మార్చి నెలాఖరుకల్లా 150 నుంచి 160 రూపాయలు దాకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి 25 వేల రూపాయలతోటి కట్టించే ఇల్లు సిమెంటు ఖరీదు 120 రూపాయలు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇది ప్రాధాన్యత ఇవ్వవలసిన అంశం . ఈ సంవత్సరం రాష్ట్రం మొత్తం 17 లక్షలు ఇల్లు కట్టించాలని ప్రభుత్వ ప్రతిపాదన వున్నది. ముఖ్యంగా సిమెంటు రేటువల్ల ఇంటికి 3 వేల రూపాయల వరకు అధిక భారం పడుతుంది కాబట్టి దీని మీద తీవ్రంగా ఆలోచన చేయవలసిన విషయం . దీని మీద మంత్రి గారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఇందిరమ్మ పథకంలో అర్హులైనటువంటి ఇబిసి వారి అందరికి కూడా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుంది. ధరలు పెరగడం మూలన 25 వేల రూపాయల నుంచి ఎక్కువ కావాలని అటువంటి విషయాన్ని ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. ప్రభుత్వం దీనికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్సుతో ఒక సబ్ కమిటి వేసినారు. ఈ కమిటి నిన్ననే ఒకసమావేశం జరిగింది. ఇది కొంత పెంచాలనా లేదా పెంచితే ఎంత పెంచాలి ఈ విధంగా ఆలోచిస్తున్నాము. గ్రూప్ ఆఫ్ మినస్టర్సు ఆలోచన పూర్తి చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదిక అందిన తరువాత తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్.ఉదయభాను: అధ్యక్షా, 30 శాతం ఇవ్వాలని ప్రభుత్వ ప్రతిపాదన వున్నది. దీనికి ఎల్జిబుల్టి ఏమైనా వున్నదా? ఒక ఎల్జిబుల్టి లేదా కాకుండా 30 శాతం చేయాలని వుందా? దాని మీద స్పష్టంగా చెప్పాలి, ఎందుకంటే కన్‌ఫ్యూజన్ వున్నది. ఇందిరమ్మ గ్రామాల్లో 30 శాతం జనాభా నిర్ణయించారా చెప్పారా.దీనికి ఎటువంటి ఎల్జిబుల్టి ఫిక్స్ చేశారు?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, వారి యొక్క ఉద్దేశ్యం అక్కడ ఉన్నటువంటి హౌస్ హోల్డులో 30 శాతమా జనాభాలో 30 శాతమా అనే అంశాన్ని ఏదైనా ఇచ్చినారా? 20, 30, 50 శాతం అనే విషయం ఏమి లేదు. ఆ గ్రామాల్లో అర్హులైనటువంటి 20 వేల రూపాయలు తక్కువ ఆదాయం ఉన్న వారు ఎవరైనా సరే కులంతో సంబంధం లేకుండా ఎన్ని వందలమంది వుంటే అన్ని వందల మందికి అర్హులైన వారికి ఇళ్ల నిర్మాణం చేయడానికి నిర్ణయించాము.

MR.SPEAKER: Question No.146(5270) stands in the name of suspended members. It is struck down. Question No.147(4336) is postponed at the request of the member. Question No.148(5420) also stands in the name of the suspended members. It is also struck down.

ఉ.10.10

## గాంధీ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలపట్ల నిర్లక్ష్యవైఖరి

ప్రశ్న నెం. 149(4651)

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), డా. జి. కుతూహలమ్మ (వేపంజరి), శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్యకుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గాంధి ఆసుపత్రి సిబ్బంది లంచాలు లేకుండా ఏ కేసుకు హాజరు కావడం లేదన్న విషయం వాస్తవమేనా,

ఆ) శ్రీమతి దుర్గ అనే గిరిజన మహిళ గాంధి ఆసుపత్రి కారిడార్‌లో బిడ్డకు జన్మనిచ్చిన విషయం వాస్తవమేనా,

ఇ) గాంధి ఆసుపత్రిలో చేర్చుకోకుండా నిరాకిరించబడిన, గర్భవతి అయిన శ్రీమతి భవానికి సిబ్బంది సహాయపడలేదనే విషయం, ఆమెను పట్టించుకోలేదనే విషయం, ప్రసవానికి ముందే శిశువు మరణించిన విషయం వాస్తవమేనా,

ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య):**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ, ప్రసవానికి ముందే శిశువు మరణించింది.

ఈ) ప్రభుత్వం, శ్రీమతి దుర్గ సంఘటనను తీవ్రంగా పరిగణించి, ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని నియమించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా ఇద్దరు డాక్టర్లు నర్సింగు సిబ్బందితోపాటు తొమ్మిది మంది ఆసుపత్రి సిబ్బందిని, సస్పెన్షన్‌లో ఉంచడమయింది. సిసిఏ నియమావళి క్రింద క్రమశిక్షణా చర్యను తీసుకోవడమవుతున్నది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో గాంధీ హాస్పటల్‌కు ఒక ప్రత్యేకమైన స్థానం, గుర్తింపు ఉన్నది. చాలీచాలని గదులతో, కప్పులు కూలిపోయే పరిస్థితిలో ఫెసిలిటీస్ సరిగాలేని విషయం గమనించి రోగులకు సరైన వైద్య సదుపాయం అందించాలనే ఆలోచనతో రూ.100 కోట్లతో క్రొత్తగా గాంధీ హాస్పటల్ నిర్మించుకున్నాము. ఇది పేరుకు గవర్నమెంట్ హాస్పటల్ అయినప్పటికీ హంగామాలో కార్పొరేట్ హాస్పటల్ స్థాయిలో దీనిని ఏర్పాటుచేసుకోవటం జరిగింది. పేదలకు వైద్యం దరిచేరే విధంగా ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. కాని ఇక్కడకు వస్తున్న రోగులకు సరైన వైద్య సదుపాయాలు అందించటంలేదు. అక్కడి సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారనేది ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. గర్భిణీస్త్రీలు హాస్పటల్స్‌లో డెలివరీ అయ్యేవిధంగా, శిశుమరణాలు తగ్గించే విధంగా ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతున్నప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యంవలన డెలివరీకి వచ్చేటువంటి చాలామంది మహిళలు చనిపోవటం, వారికి పుట్టిన పిల్లలు చనిపోవటం జరుగుతున్నది. ఈ హాస్పటల్ డెలివరీస్ కార్యక్రమాన్ని ఎంకరేజ్‌చేసేందుకు ప్రభుత్వం డెలివరీకి రూ.1000 ఇవ్వటం జరుగుతోంది. స్త్రీకి డెలివరి తరువాత మరో జన్మ అని అంటారు. డాక్టర్స్‌ను దేవునిగా భావిస్తారు. ప్రాణంపోసినవాడు డాక్టర్ అని గుర్తుంచుకుంటారు. వైద్య సౌకర్యం అందించేందుకు రాత్రి, పగలు అనే తేడా ఉండకూడదు. ఎప్పుడు ఎమర్జెన్సీ ఉన్నప్పటికీ అప్పుడు వచ్చి వైద్యం అందించవలసిన అవసరం ఉన్నప్పటికీ ఈ విషయంలో గాంధీ హాస్పటల్‌లో ఉన్న డాక్టర్స్ దారుణమైన నిర్లక్ష్యం ప్రదర్శించటం నిజంగా చాలా బాధాకరం. శ్రీమతి దుర్గ, భవాని, అనసూయ కేసులతోపాటు అనేక కేసులు దీనికి నిదర్శనం. రంగారెడ్డి జిల్లా తురకపల్లి మండలం, ధర్మారం గ్రామానికి చెందిన దుర్గ అనే ఎస్.టి. మహిళ డెలివరి కోసం అర్ధరాత్రి గాంధీ హాస్పటల్‌కు వస్తే కనీసం మానవత్వం లేకుండా ఆమెను బయటకు పంపారు. రాత్రినుండి ప్రొద్దున 9 గంటలవరకు నరకయాతన అనుభవించిన తరువాత హాస్పటల్ కారిడార్‌లో ఒక మహిళ డెలివరి చేయటం జరిగింది. బాబుకు జన్మ ఇచ్చింది. అదేవిధంగా సికింద్రాబాద్‌కు చెందిన భవానీ అనే మహిళ అర్ధరాత్రి 2 గంటలకు డెలివరీకోసం గాంధీ హాస్పటల్‌కువస్తే అక్కడ సరైన వైద్య సౌకర్యం అందకపోవటంవలన ఆమెకు పుట్టిన బాబు చనిపోవటం జరిగింది. ఆమెకు 5 మంది పిల్లలు పుడితే, ఆ 5 మంది కోసం గాంధీ హాస్పటల్‌కే డెలివరీ కోసం రావటం, ఆ 5 మంది చనిపోవటం జరిగింది. సదాశివపేటకు చెందిన అనసూయ అర్ధరాత్రిపూట డెలివరీకి హాస్పటల్‌కు తీసుకువస్తే బి.పి. ఉండటంవలన హాస్పటల్‌లోని రెండవ అంతస్తుకు తీసుకువెళ్లమని చెప్పటం జరిగింది. ఆమె పెయిన్స్‌తో బాధపడుతుంది కాబట్టి కనీసం స్ట్రెచర్‌మీద తీసుకెళ్లమని ఆమె భర్త ఎంతగా వేడుకున్నప్పటికీ స్ట్రెచర్‌పైన తీసుకురాని కారణంగా ఫస్ట్ ఫ్లోర్‌నుండి సెకండ్ ఫ్లోర్‌కు వెళ్లటానికి 30 నిమిషాలు పట్టింది. చివరకు బాత్‌రూమ్‌లో డెలివరి అయ్యే పరిస్థితిని అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంవలన కలిగింది. నా నియోజకవర్గం గంగారంకు చెందిన ఒక మహిళ డెలివరికోసం గాంధీ హాస్పటల్‌కు తీసుకువస్తే అక్కడ డాక్టర్స్ కనీసం లోపలకు కూడా అడుగుపెట్టనీయలేదు. వారు నాకు ఫోన్‌చేస్తే నేను హాస్పటల్‌కు ఫోన్ చేసిన తరువాత అడ్మిట్‌చేసుకుని డెలివరి చేయటం జరిగింది. వైద్య సదుపాయం కోసం ప్రతిసారి అధికారులు, ప్రజాప్రతినిధులు ఫోన్ చేయాలంటే కుదరదు. డాక్టర్లు తమయొక్క బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తిస్తే ఇటువంటి కేసులగురించి ఇక్కడ చర్చించుకోవలసిన అవసరం ఉండదు. ఆవిధంగా చేయవలసిన బాధ్యత వారిపైన ఉన్నది. ఇటువంటి నిర్లక్ష్య ధోరణితో పేదలకు సరైన వైద్య సదుపాయం అందించని డాక్టర్లపైన ఎటువంటి చర్యలు తీసుకోవటం జరుగుతుంది? కార్పొరేట్ హాస్పటల్స్‌ను మరిపించేవిధంగా హాస్పటల్‌ను నిర్మించినప్పటికీ అక్కడ పనిచేసే సిబ్బంది అంకితభావంతో పనిచేయకపోవటంవలన పేదలకు వైద్యం అందటంలేదు. సరైన వైద్య సదుపాయాలు అందచేయటానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇన్సిడెంట్స్‌కు సంబంధించినంతవరకు నేను వివరించాను. సోదరీమణి చెప్పినట్లుగా హాస్పటల్స్‌లో సర్వీసెస్‌గాని, వైద్యంగాని మెరుగుపరచవలసిన అవసరం ఉందనే మాటతో నేను కూడా అంగీకరిస్తున్నాను. ప్రభుత్వం తరపున పేదవర్గాలవారికి, ఎవరైతే ప్రభుత్వ హాస్పటల్స్‌పైన ఆధారపడి వస్తారో వారికి సరైన వైద్యం అందించేవిధంగా, సేవలు అందించేవిధంగా ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. ఈ సంఘటన జరిగిన తరువాత మా శాఖలో ఉన్న అధికారులతోనే కాకుండా, క్లాస్-4 ఎంప్లాయీస్ యూనియన్ నాయకులను కూడా పిలిపించి చర్చించినప్పుడు వారు కూడా విచారం వ్యక్తంచేశారు. నేను

సమర్థించటానికి కాదుగాని total number of deliveries from 1-4-04 to 31st March, 2005 వరకు 6486 డెలివరీస్ జరిగాయి. 2004-05లో 6663, 2003-04లో 7492 డెలివరీస్ జరిగాయి. అంటే, పెద్ద సంఖ్యలో డెలివరీస్ జరుగుతున్నాయి. మనకు అప్రతిష్టకరమైన మాట ఏమంటే ఇందులో ఒకటి, రెండు సంఘటనలు లేక కొన్ని సంఘటనలు చాలా హృదయావేదనను కలిగించేవిధంగా జరుగుతున్నాయి. దుర్గ అనే ఆవిడ నల్గొండ జిల్లా తురకపల్లికి చెందిన వ్యక్తి. ఈ సంఘటన జనవరి 11వ తేదీన జరిగింది. వెంటనే 12వ తేదీన ప్రభుత్వం ఒక ఎంక్వైరీ కమిటీని ఉన్నతాధికారులతో వేయటం జరిగింది. C.B.S. Venkata Ramana, Commissioiner of Family Welfare and E.O., Principal Secretary to the Government, Dr. Vijaya Kumar, Commisisoner and Director of Municipal Administration and Chairman of the Hospital Development Society, Gandhi Hospital and Dr. Sai Gopal, Director, Medical Educationలతో, ఈ ముగ్గురితో ఒక కమిటి వేయటం జరిగింది. ఆ కమిటి హాస్పటల్ పరిస్థితులను విచారణ చేయటమే కాకుండా దుర్గ, ఆమె బంధువులు కూడా డెలివరి అయిన రోజు సాయంత్రమే ఇంటికి తిరిగి వెళ్లారని తెలుసుకుని ఎంక్వైరీ అధికారులు కూడా తురకపల్లి వెళ్లి శ్రీమతి దుర్గతో, వారి అత్తగారితో, బంధువులతో మాట్లాడి వచ్చారు. వారు 9 మంది మీద చర్య తీసుకోమని ఆదేశిస్తే ఆ ప్రకారమే చర్య తీసుకున్నాము. ఎంత అదుపుచేయాలో చేసి ఇటువంటి దుస్సంఘటనలకు ఆస్కారం లేకుండా చేయాలని కోరుకుంటున్నప్పటికీ కొన్ని అక్కడక్కడ జరుగుతున్నాయి. ఈ నిర్లక్ష్యం అంతమొందించటానికి, వచ్చే రోగులకు శ్రద్ధతో సేవలు అందించటానికి కావలసిన ప్రయత్నాలు ఇతోధికంగా చేస్తాము.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: ప్రభుత్వం దుర్గ విషయంలో సానుకూలంగా స్పందించటం, అక్కడ ఉన్నటువంటి డాక్టర్స్‌పైన చర్య తీసుకోవటం నిజంగా సంతోషించదగిన విషయం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఒక్క గాంధీ హాస్పటల్‌లోనేకాదు ప్రతి హాస్పటల్‌లోనూ ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. బిడ్డ పుట్టిన తరువాత పైసలు ఇస్తే తప్ప బిడ్డను చేతికి ఇవ్వటంలేదు. ఆవిధంగా చాలామంది లంచాలకు పాల్పడుతున్నారు. గాంధీ హాస్పటల్‌లో ఎమర్జన్సీ కేసెస్‌కు సంబంధించిన వార్డ్‌లో అన్ని ఫెసిలిటీస్ కల్పించాలి. ఎమర్జన్సీ కేసెస్ లేక డెలివరీ కేసెస్‌లో కూడా మహిళలను బెడ్స్ మీద ఉంచటానికి సరిపడా బెడ్స్ లేవు. బెడ్‌షీట్స్, బెడ్స్ లేవు. అన్ని ఫెసిలిటీస్ కల్పించి పేదలకు సరైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాలి. స్కానింగ్ ఫెసిలిటి కూడా మెరుగుపరచాలి. ఆవిధంగా అన్ని ఫెసిలిటీస్ కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: సభ్యురాలి సలహాలు అన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తుంది.

## బేగంపేట, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లోఎస్.సి./ఎస్.టి. విద్యార్థులకు రాయితీలు

ప్రశ్న నెం. 150(4413)

శ్రీ కె. లింగయ్య - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు పబ్లిక్ స్కూలులో చదువుతున్న ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు ప్రభుత్వం నుండి పొందడానికి అర్హమైన అన్ని నిధులు, సబ్సిడీలు పొందుతున్నారా,

ఆ) ఎస్.సి, ఎస్.టి విద్యార్థుల సంఖ్యను అనుసరించి హైదరాబాదు పబ్లిక్ స్కూలు గవర్నర్ల బోర్డులో ఎస్.సి, ఎస్.టి తల్లిదండ్రులకు స్థానం కల్పిస్తున్నారా,

ఇ) హైదరాబాదు పబ్లిక్ స్కూలులో ఎస్.సి, ఎస్.టి విద్యార్థుల కోసం హాస్టలును సమకూర్చేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) అవునండీ.

ఆ) లేదండీ. హైదరాబాదు పబ్లిక్ స్కూలు సొసైటీ నియమావళిలో నిబంధన ఏదీ లేదు. అయితే రామాంతపూర్‌లోని హైదరాబాదు పబ్లిక్ స్కూలు గవర్నర్ల బోర్డులో తల్లిదండ్రుల ప్రతినిధిగా షెడ్యూలు కులానికి చెందిన వ్యక్తి ఒకరు సభ్యుడుగా ఉన్నారు.

ఇ) అవునండీ. బేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్ స్కూలులో మూడవ తరగతి నుండి రామాంతపూర్‌లోని హైదరాబాదు పబ్లిక్ స్కూలులో 5వ తరగతి నుండి ఎస్.సి, విద్యార్థులకు ఇప్పకే హాస్టలు సౌకర్యాలను సమకూర్చడమయింది. బేగంపేట, రామాంతపూర్‌లోని హైదరాబాదు పబ్లిక్ స్కూలులో 6వ తరగతి నుండి ఎస్.టి విద్యార్థులకు ఇప్పటికే హాస్టలు సౌకర్యం సమకూర్చడమయింది.

హైదరాబాదు పబ్లిక్ స్కూలు ఆవరణలలో యువ ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు హాస్టళ్ల నిర్మాణం కోసం భూమి కేటాయింపుకు సంబంధించిన విషయాన్ని 28.2.2006 తేదీన జరిగిన పాలక మండలి సమావేశంలో ఉంచడమయింది. నిర్ణయం కొరకు ఈ విషయాన్ని హైదరాబాదు పబ్లిక్ స్కూలు సొసైటీకి నిర్దేశించాలని బోర్డు తీర్మానించింది.

ఉ.10.20

శ్రీ కె. లింగయ్యః అధ్యక్షా, హైదరాబాదు పబ్లిక్ స్కూల్స్‌లో ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులు 1200 మంది చదువుతున్నారు. వారికి సరిపడా హాస్టల్ బిల్డింగ్స్ ఆయా క్యాంపస్‌లలో లేకపోవడం మూలాన వారందరూ హయ్యర్ ఎడ్యుకేషన్ పోయేసరికి ఎగ్జామినేషన్స్‌లో ఫెయిల్ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సాధారణంగా ఈ ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులు రాష్ట్రంలోని మారుమూల గ్రామాల నుంచి, కుగ్రామల నుంచి వస్తారు కాబట్టి వారునివాసం వుండడానికి, చదువుకోవడానికితగిన హాస్టల్ బిల్డింగ్స్ లేకపోవడం మూలాన బయట ఆవాసం పొందాలంటే ఇబ్బందులుంటాయి కాబట్టి హాస్టల్ సౌకర్యం అడుగుతారు. ఈ హాస్టల్ సౌకర్యం కూడా హైదరాబాదు పబ్లిక్ స్కూల్ వారికి రామంతపూర్‌లో పెట్టడం మూలాన ఇబ్బందులు వస్తున్నాయి. అందుకోసమని మేము అడిగేదేమంటే హాస్టల్ బిల్డింగ్స్ కోసం గౌరవ మంత్రి గారు 24.6.2005న డైరెక్ట్‌గా మేనేజ్‌మెంటుకు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా కట్టాలని స్వయంగా లేఖ రాశారు. అదేవిధంగా ఇంకొక మంత్రి జి. వినోద్ గారు కూడా ఒక లేఖ రాశారు. అలాగే మాజీ మంత్రివర్యులు చంద్ర శేఖర్ గారు కూడా రాయడం జరిగింది. అంతే కాకుండా ఎస్‌టి విద్యార్థులకు మాత్రం హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో హాస్టల్ సౌకర్యం కల్పించబడింది. ఎస్‌సి విద్యార్థులకు మాత్రం కల్పించబడలేదు. హైదరాబాదు పబ్లిక్ స్కూల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎస్‌సి విద్యార్థులే ఎక్కువ మంది చదువుకుంటున్నారు కాబట్టి మా విన్నపం ఏమంటే అక్కడ వీలైనంత తొందరగా హాస్టల్ సౌకర్యం కల్పిస్తే ఎస్‌సి విద్యార్థులు హయ్యర్ ఎడ్యుకేషన్‌కు పోవడానికి అవకాశముంటుంది. అదేవిధంగా అగ్రకులాల విద్యార్థులు ట్యూషన్లు చెప్పించుకోవడం మూలాన వారు కాంపిటీషన్ పరంగా ముందుకు వెళ్తున్నారు. అయితే ఎస్‌సి విద్యార్థులు ట్యూషన్లు చెప్పించుకోలేకపోవడం మూలాన అగ్ర కులాల విద్యార్థులతో కాంపిటీషన్‌కు తట్టుకోలేకపోవడం వలన వారి విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోతున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు పోయే సరికి బయటికి వచ్చే పరిస్థితులున్నాయి. కాబట్టి గౌరవ మంత్రి గారికి నేను సవినయంగా మనవి చేసేదేమంటే ఎంత వీలైతే అంత తొందరగా హైదరాబాదు పబ్లిక్ స్కూల్ క్యాంపస్‌లోనే హాస్టల్ బిల్డింగ్స్ కట్టించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, ఇంతకుమునుపే నేను గిరిజన సంక్షేమ శాఖ మరియు సాంఘిక సంక్షేమ శాఖ తరఫున ఆ యాజమాన్యానికి ఒక్కొక్క హాస్టల్ భవనానికి రెండు వేల గజాల చొప్పున వారి యొక్క పబ్లిక్ స్కూల్ ఆవరణలో స్థలం ఇస్తే మా నిధులతో భవనం కట్టించి మా ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులకు అక్కడే వసతి కల్పించి వుంచడానికి అవకాశముంటుందని, తద్వారా విద్యార్థులు బాగా చదువుకోవడానికి కూడా అవకాశముంటుందని అందువల్ల వారి ప్రెమిసెస్‌లో సైట్ కేటాయించమని అడిగాను. ఈ విషయాన్ని వారి బోర్డు మీటింగులో పెట్టారు. బోర్డు అనుమతి తెలిపితే మేము వెంటనే ఎస్‌టి విద్యార్థులతో పాటు ఇప్పుడు

ఎస్‌సి విద్యార్థులకు కూడా వేర్వేరుగా హాస్టల్స్ పెట్టి వారికి అకామడేషన్ మరియు భోజన సదుపాయాలు కల్పించడంతో పాటు వారికి చదువు అందుబాటులో వుండే విధంగా, టీచర్స్ అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటివరకు ఎస్‌టి విద్యార్థులు మొత్తం 269 మంది అటు రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో కాని, ఇటు బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌లో కాని చదువుతున్నారు. అందులో హైదరాబాదు పబ్లిక్ స్కూల్ హాస్టల్‌లో వుంటున్న విద్యార్థులు 67 మంది, రామంతపూర్ పబ్లిక్ స్కూల్ హాస్టల్‌లో వుంటున్న వారు 60 మంది కలిపి మొత్తం 127 మంది కి హాస్టల్ వసతి ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా 97 మంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో వుంటున్నారు. వారిలో 61 మంది బేగంపేట పబ్లిక్ స్కూల్‌కు చెందిన వారు, 36 మంది రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన వారు. ఈ విధంగా మొత్తం 97 మందిని ప్రైవేట్ హాస్టళ్లలో పెట్టి వారికి అయ్యే డబ్బు ఇస్తున్నాము. అదేవిధంగా ఎస్‌సి విద్యార్థులు మొత్తం 578 మంది ఈ రెండు స్కూళ్లలో చదువుతున్నారు.

హైదరాబాదు పబ్లిక్ స్కూల్ బేగంపేట హాస్టల్‌లో వుండి చదువుకునేవారు 115 మంది, రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో వుండి చదువుకునేవారు 87 మంది కలిపి మొత్తం 202 మంది అందులో వుండి చదువుకుంటున్నారు. 89మంది బేగంపేట పబ్లిక్ స్కూలుకు చెందిన విద్యార్థులు, 83 మంది రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులకు మేము ప్రైవేట్ హాస్టళ్లలో సంవత్సరానికి రు. 13 వేల చొప్పున చెల్లించి వారికి వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా బేగంపేట పబ్లిక్ స్కూల్‌కు కాని లేకపోతే రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌కు కాని చెందిన డే స్కాలర్స్ 204 మంది వున్నారు. డే స్కాలర్స్‌లో అర్హులైన వారు, అంటే వారు బిలో పావర్టీ లైన్‌కు చెందిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే ఎగ్జామిన్ చేసి వారికి కూడా హాస్టల్ వసతి కల్పించడానికి మాకు ఏమీ ఇబ్బంది లేదు. అదేవిధంగా ఎస్‌సి విద్యార్థులు 45 మంది డే స్కాలర్స్‌గా వున్నారు. వారిలో కూడా ఇన్‌కం లిమిట్స్‌ను చూసి హాస్టళ్లలో అకామడేషన్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. విద్యార్థులకుమంచి వసతి ఏర్పాటుచేయడం , వారికి స్కూల్ దూరంగా వుండడం వల్ల స్కూల్‌కు రావడానికి టైం వేస్ట్ కావడం పైగా ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాబ్లం అవుతుంది కాబట్టి దగ్గరగా వుండవలసిన అవసరముంది. ఈ ప్రాబ్లమ్స్‌ను దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ స్కూళ్ల ఆవరణలోనేఒక్కొక్క హాస్టల్‌కు రెండు వేల గజాల చొప్పున స్థలం ఇస్తే మేము వారికి హాస్టల్ కట్టించి అక్కడే వుండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము. ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం సవంత్సరానికి రు. 65 వేల చొప్పున ఖర్చు చేస్తున్నది. అటువంటప్పుడు మాకు హాస్టల్ బిల్డింగ్ కట్టి ఇవ్వడంలో ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే ఆయా యాజమాన్యాలు మాకు తగినంత స్థలం కేటాయించవలసివుంటుంది.

శ్రీ కె.లింగయ్య: అధ్యక్షా, మంత్రి గారు హాస్టల్ బిల్డింగ్స్ కట్టించడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. కాని ఆ పబ్లిక్ స్కూళ్లలోని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు సంబంధించిన బాడీలో ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులకు చెందిన పేరెంట్స్ ఎవరూ లేనే లేరు సార్...... ఆస్కూళ్లలో మొత్తం 1200 మంది ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులున్నారు. వారి నిష్పత్తి ప్రకారం 25 శాతం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ బాడీలో ఆయా విద్యార్థులకు సంబంధించిన పేరెంట్స్ వుండాలి. అలా వున్నప్పుడే ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులకు న్యాయం జరిగే అవకాశముంటుంది. ఆ విధంగా ప్రభుత్వం డైరెక్షన్ ఇస్తే ఈ ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. గవర్నమెంటుకు ఎస్‌సి/ఎస్‌టి లసంక్షేమం పట్ల చిత్తశుద్ధి వుందన్న ఆశ ఆయా వర్గాల ప్రజల్లో వుంది కాబట్టి ఆ వర్గాల వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా ఎస్‌సి/ఎస్‌టిలకు సంబంధిన వారు ఆ బోర్డ్ ఆఫ్‌గవర్నింగ్ బాడీలో వుంటే వారి మంచీ చెడు చూడడానికి అవకాశముంటుంది కాబట్టి వారిని నియమించేలా చర్యలు తీసుకోమని వారి డిమాండ్. అయితే ఇది సోషల్ వెల్ఫేర్ పరిధిలో లేదు. నాకు తెలిసినంతవరకు ఇది ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన అంశం అనుకుంటాను. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ బోర్డ్ ఆఫ్‌గవర్నింగ్ బాడీ ఛైర్మన్ కాబట్టి వారికి నేను తప్పకుండా సభ్యుల ఆందోళనను ఒక లెటర్ ద్వారా తెలియచేసి తగిన చర్య తీసుకోమని కోరుతాను.

శ్రీ కె.లింగయ్య: అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఎస్‌సి/ఎస్‌టిలకు రాజ్యాంగపరంగా మాకు రావలసిన పర్సెంటేజి ప్రకారం ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థులకు సంబంధించిన తలిదండ్రులను ఆ బోర్డ్ ఆఫ్‌గవర్నింగ్ బాడీలో నియమించాల్సి వుంది. అయితే మంత్రి గారు ఏమి చెబుతున్నారంటే ప్రిన్సిపల్ సెక్రటరీకి లెటర్ రాస్తామంటున్నారు. గతంలో కూడా రాశారు. కాని ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది. కాబట్టి దయచేసి దీనిమీద గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుంటే ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థుల ఇబ్బందులు తొలగించడానికి అవకాశముంటుంది.

ఉ.10.30

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, ఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అన్నది కేవలం అడ్వయిజరీ కమిటి. ఇదేమో స్టాట్యుటరీ బాడీ కాదు. నాకున్న సమాచారం ప్రకారం ఇప్పటికే ఎస్‌సి, ఎస్‌టి పిల్లల పేరెంట్స్ కమిటి తరపున ఒకరు మెంబర్‌గా ఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో వున్నారు. అయినప్పటికీ గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని ఎగ్జామిన్ చేస్తాను. నిజానికి ఇక్కడ కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ అవుతుందంటే తప్పకుండా దాని గురించి పరిశీలిస్తాను, పరిశీలించి గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, అధికారులు మినిష్టర్‌గారిని తప్పుదోవ పట్టిస్తున్నారు. నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను సార్. Principal Secretary has misled the Minister.

MR. SPEAKER : What the Minister said, కొమిరెడ్డి రాములుగారు ఒక నిముషం వినండి. మినిష్టర్‌గారు ఏమి చెప్పారో విన్నారు గదా . He was clear. గవర్నమెంటు స్టాండ్ ఏమిటో వినండి. Let the Ministr complete his reply. Minister for Social Welfare, can you just clarify as to what is your stand?

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): సార్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ గురించి మినిష్టర్‌గారు స్పష్టంగా ఏమీ చెప్ప లేదు. భవన నిర్మాణం గురించి వారి దయాదాక్షిణ్యాలకే వదలిపెడుతున్నారు.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : ఈ స్కూల్ స్థాపించి 73 సంవత్సరాలైంది సార్.

మిష్టర్ స్పీకర్ : మినిష్టర్‌గారు సమాధానం చెప్పవద్దా? don't you want the minister reply? వారి స్టాండ్ ఏమిటో చెప్పనీయండి. వారు రిప్లై ఇచ్చిన తర్వాత If you are not satisfied with that, then you can register your protest. Kindly listen what he is saying.

SRI KOMIREDDY RAMULU : Speaker Sir, the Minister has been misled by the officers.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, నన్నెవరూ కూడా మిస్‌లీడ్ చేయలేరు. మా సెక్రటరీగారు గాని, ఇతర అధికారులు గాని ఎవ్వరికీ నన్ను మిస్‌లీడ్ చేయవలసిన అవసరం లేదు. మిస్‌లీడ్ కావలసిన అవసరం నాకు అంతకన్నా లేదు. గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నేను పర్సనల్‌గా ఎగ్జామిన్ చేసి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ విషయంలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తే తప్పకుండా అక్కడ కూడా ఇంప్లిమెంట్ చేస్తాం . ఎగ్జామిన్ చేయకుండా ఎలా చెప్పగలను అధ్యక్షా? నేను ఎడ్యుకేషన్ డిపార్టు మెంటు ప్రిన్సిపల్ సెక్రటరీని, మా శాఖాధికారులను పిలిపిస్తాను, వారితో చర్చించి అక్కడ కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లి మెంటు అవుతుందనుకుంటే తప్పకుండా ఇంప్లిమెంటు చేస్తాం .

(అంతరాయం )

MR. SPEAKER : The minister said that he would call the officers concerned, examine the issue and then he would give necessary directions. what else you want? Komireddy Ramulu garu, reigister your protest and sit down on behalf of your party.

శ్రీ కొమిరెడ్డి రాములు ః స్పీకర్ సార్, ముఖ్యమంత్రిగారు విద్యా యజ్ఞం, జల యజ్ఞం చేస్తున్నారు, ఇంత మంచి సర్వీసెస్ ఎక్కడా జరగడం లేదు. ఈ హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌కున్న 182 ఎకరాల భూమి మెట్‌పల్లి జాగీర్దారిది. ఆయన గవర్నమెంటుకు ఇచ్చారు, గవర్నమెంటు తీసుకున్నది.

MR. SPEAKER : Komireddy Ramulu garu, don't go into the history. The minister said that he would call the officers and examine the issue. దానిపైన మీ నిరసన వ్యక్తం చేస్తామంటున్నారా?

శ్రీ కొమిరెడ్డి రాములు ః నో, నాట్ సార్. I am protesting because......... ఇది 182 ఎకరాల ప్రభుత్వ భూమి . దాన్ని ఒక సొసైటీకి ఇచ్చారు, సంవత్సరానికి ఒక రూపాయి కిరాయి చొప్పున . సోషియల్ వెల్ఫేర్‌కు సంబంధించి గర్ల్స్‌కు, బాయ్స్‌కు అక్కడ హాస్టల్ ఇవ్వడానికి మీరు వ్రాయాలి, వారు పర్మిషన్ ఇవ్వాలి. మంత్రిగారిని మిస్‌లీడ్ చేస్తున్నారు గనుకు ఆ సంబంధిత అధికారి మీద చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

డా. జి. విజయరామారావు ః మినిష్టర్‌గారు సరైన సమాధానం చెప్పడం లేదు, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం సార్.

MR. SPEAKER : The minister has come forward. He said that he would call the concerned officers and sort it out. He would call Prl. Secretary - Education and other officers.

డా. జి. విజయరామారావు ః స్పీకర్ సార్, ప్రశ్న ఏమంటే – హైదరాబాదు పబ్లిక్ స్కూల్(బేగంపేట) ఆవరణలో సోషియల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వాళ్లు హాస్టల్ భవన నిర్మాణం చేపట్టేందుకు పర్మిషన్ తీసుకున్నారా? ఎప్పుడు కడుతున్నారు, ఎందుకు కట్టడం లేదన్నది ప్రశ్న. దానికి మంత్రిగారి జవాబు ఏమంటే – మేము బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు వ్రాశాం, మేనేజ్‌మెంటు వాళ్లకు వ్రాశాం . వారి దయాదాక్షిణ్యాలకు వదలేస్తూ, వారి పర్మిషన్ దొరికితే కట్టగలుగుతాం లేకుంటే లేదన్నారు. వీళ్లు నిర్వీర్యులయ్యారు, ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అంటున్నారు. అది ప్రభుత్వ భూమి సార్. వందల ఎకరాల భూమి వుంది. అనేక భవనాలు ఖాళీగా వున్నాయి. అక్కడ వున్నటువంటి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ గాని, మేనేజ్‌మెంటు వాళ్లు గాని, సోషియల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు గాని ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థులకు అక్కడ హాస్టల్ వసతి కలుగకుండా అడ్డుపడుతున్నారు. అట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం తనకున్న discretionary powers ను ఉపయోగించాలి. It is for the Government to decide. This is government property. వాళ్ల పర్మిషన్ దొరికితేనే మేము కట్టగలమని చెప్పడంలో ఆంతర్యమేమిటి? దీన్ని బట్టి చూస్తుంటే ప్రభుత్వానికి ఈ విషయంలో శ్రద్ధ లేనట్లు స్పష్టమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరేంటో స్పష్టంగా చెప్పాలి. ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రానందున మా తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేస్తున్నారు. )

(ఇంటరప్షన్)

(ఈ సందర్భంగా ప్రశ్న నెం . 4413 కి సంబంధించి ప్రొటెస్ట్ చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని సిపిఐ, సిపిఎం సభ్యులు గౌరవ సభాపతిని కోరుతున్నారు.)

శ్రీ ఎం .ఏ. గఫూర్ ః సార్, మాకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వరా?

శ్రీ నోముల నర్సింహయ్యః వాళ్లందరికీ ఇస్తారు, ప్రొటెస్ట్ చేయడానికి మాకు అవకాశం ఇవ్వకుంటే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్ ః ప్రిన్సిపల్ సెక్రటరీ– ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, ఇతర సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని మినిష్టర్‌గారు చెప్పారు కదా .

శ్రీ నోముల నర్సింహయ్య ః ఎప్పుడు పిలుస్తారో చెప్పమనండి, ఈ హౌస్ నడుస్తున్న సమయంలోనే వాళ్లను పిలవాలి.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః ఈ విషయానికి సంబంధించి ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టమనండి సార్.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ, మీటింగ్ ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారని గౌరవ సభ్యులు అడుగుతున్నారు .

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యే లోపే పిలుస్తాం . ఫ్లోర్ లీడర్స్ మీటింగు అవసరం లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీ –ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మరియు ఇతర అధికారులతో నేను మీటింగు కాల్ ఫర్ చేస్తాను. సార్, నేను ట్రైబల్‌ను, నా హక్కులు నేను కోల్పోతానా సార్? తప్పకుండా నేను యాక్షన్ తీసుకుంటాను.

MR. SPEAKER : The Minister said that he would convene a meeting with the concerned officers. He said very clearly that the matter is dealt with another department. ఈ అనదర్ డిపార్టుమెంటు, వాళ్ల డిపార్టుమెంటుకు చెందిన సంబంధిత అధికారులతో మీటింగు ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ సెషన్ లోపలే జరుపుతామంటున్నారు. It is a departmental meeting అని అంటున్నారు, there is no problem on that. Departmental meeting అయిన తర్వాత , If still there is problem, then he will come back to you. The issue is very clear.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఈ విషయంపై ముందు మా అభిప్రాయాలు తీసుకుని తర్వాత డిపార్టుమెంట్లతో చర్చిస్తే తప్పా?

మిస్టర్ స్పీకర్ ః మీరంతా ఈ ఇష్యూను రెయిజ్ చేశారు. He has made it very clear, it is not dealt with this deparment only అని మొదట్లో మాట్లాడినపుడు చెప్పారు. Couple of departments involve కావలసివుంది కాబట్టి వాళ్లందరితో ఈ సెషన్ లోపల మీటింగు పెడతామని చెప్పారు. If there is a problem, he will come back to you. ఇంకా ఇష్యూ క్లోజ్ కాలేదు కదా . We will leave it here now. Meeting will be called immediately.

ఉ.10.40

(అంతరాయం)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః గౌరవ శాసన సభ్యులు ఫ్లోర్ లీడర్సు అడుగుతున్నారు. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్, ఫ్లోర్ లీడర్సు, సంబందిత అధికారులతో మీటింగ్ పెడతాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## రాష్ట్రంలో విష జ్వరాలను అరికట్టటానికి తీసుకున్న చర్యలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .150–ఎ( 5323–పై )

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) –గౌరవనీయులైన ఆర్థిక , ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో అనేక మంది ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు గడచిన మూడు నెలల్లో అంతుబట్టని జ్వరాల వల్ల అస్వస్థతకు గురి అవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఏదైనా విచారణను నిర్వహించిందా? అయితే, ఇదేదిక వివరాలు ఏమిటి?

ఈ ) విషజ్వరాలను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆర్థిక , ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి(శ్రీ కె. రోశయ్య):**

అ) అవునండీ

ఆ) అట్టి జ్వరాలు రావడానికి ప్రధాన కారణం చికెన్ గున్య వైరస్ . దోమకాటు ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందుతుంది.

ఇ) అవునండీ. పూనాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ జాతీయ అంటు వ్యాధుల నివారణ సంస్థ నిపుణులు దర్యాప్తు జరిపారు. దాదాపుగా మూడవ వంతు మంది రోగులు చికెన్ గున్య వైరస్ వల్ల బాధపడుతున్నారని కనుగొన్నారు.

ఈ ) ఈ క్రింది చర్యలు చేపట్టడమయింది.

1) ఈ వైరస్ సోకడానికి అవకాశమున్న అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో బైటెక్స్ లేదా అబేటుతో క్రమం తప్పకుండా యాంటీలార్వల్ కార్యక్రమాలను నిర్వహించడమవుతోంది.

2) పెద్ద దోమల నియంత్రణకు మాలాథియాన్/ఫైరేథమ్‌ను స్ప్రే చేయడం జరిగింది.

3) దోమలు పెరగకుండా చూడడానికి సామాజిక అవగాహన చర్యలను అధికం చేయడమవుతున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం అవునండీ అని అంగీకరించింది. గౌరవనీయులు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి అవిశ్రాంత కృషి వల్ల విప్లవాత్మకమైన మార్పులతో మన రాష్ట్రం ముందుకు సాగిపోతుంది. ఇరిగేషన్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా హెల్త్ కూడా రాష్ట్రంలో ఒకటి ఉందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. నా నియోజక వర్గంలో, నా ప్రక్క నియోజక వర్గం ఆళ్లగడ్డ నియోజక వర్గములలో 2,35,000 మంది పాపులేషన్ ఉంటే 15 నుండి 20 శాతం చికెన్ గునియాతో బాధపడుతున్నారు. దీనికి గల కారణాలు ఏమిటి? సమాధానంగా గౌరవ ఆరోగ్య శాఖామంత్రిగారు చాలా సమర్థులు, అనుభవజ్ఞులు ఏమన్నారంటే చికెన్ గునియా అని అన్నారు. అది దోమకాటు ద్వారా వస్తుంది. కలియుగం ఉన్నప్పటి నుండి దోమలున్నాయి. నాకు తెలిసినంతవరకు ఇటువంటి వ్యాధి 40 సంవత్సరాల నుండి ఈనాటి వరకు లేదు.

1950లో సౌత్ ఏషియన్ కంట్రీస్ శ్రీలంక, బర్మా, థాయ్‌లాండ్‌లలో వచ్చింది. అసలు పుట్టింది టాంజానియా దేశంలో 1953లో . మన దేశానికి 1960లో వచ్చింది. తరువాత 43 సంవత్సరాల తరువాత ఈ వ్యాధి వ్యాపించింది. సామాన్య దోమకాటు కాదు. డిసీజ్ ఎ టైగర్ టాంజానియా. దీనిని అరికట్టలేమా? రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఉంది. రాష్ట్రంలో రాండమ్ శాంపుల్స్ తీస్తే హైదరాబాదులోనే ఎక్కువ ఉంది. మొత్తం శ్యాంపుల్స్ పూనే ఇన్‌స్టిట్యూట్ వారు చేస్తే ఎంతమందికి ఈ వ్యాధి ఉన్నట్టు తేలింది? ఈ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో మన ప్రభుత్వం ఎలాంటి మెజర్స్ తీసుకుంది? ఎఫెక్టెడ్ ఏరియాలలో ఫైరేథమ్‌ను స్ప్రే చేశారా? మా నియోజక వర్గాలలో ఎఫెక్టెడ్ పీపుల్ దగ్గరకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఈ వైరల్ డిసీజ్ వచ్చిన ప్రాంతాలలో శాంపుల్స్ తీసుకున్నారా? దానికి సంబంధించి ఇంకా ఎక్కడెక్కడ శాంపుల్స్ తీసుకున్నారు? ఎన్ని జిల్లాలలో, ఎన్ని శాంపుల్స్ తీసుకున్నారు? వాటిలో ఎన్ని పాజిట్ వచ్చాయి? ఎన్ని జిల్లాలలో హయ్యెస్ట్ ఉంది? ఎన్ని జిల్లాలలో లోయెస్ట్ ఉందో తెలపాలని కోరుతున్నాను. దానిని కంట్రోల్ చేయడానికి ఏమి మెజర్స్ తీసుకోబోతున్నారు? పబ్లిక్ హెల్త్‌కు ప్రభుత్వం ఇచ్చిన ఇంపార్టెన్స్

ఏమిటి? దీనిని కంట్రోల్ చేయడానికి కేవలం ఆర్థిక శాఖ మాత్రమే పని చేస్తుందా? దానికి తోడుగా ఇతర శాఖలు పని చేస్తున్నాయా? అవి ఏ శాఖలు? ఆ శాఖలతో కలిపి ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ ఏమైనా రూపొందించారా? ఇవన్నీ ఎవరు మానిటర్ చేస్తున్నారు? ఇవి నిర్వహించడానికి బడ్జెట్‌లో కేటాయించారా? ఈ వ్యాధిని అరికట్టడానికి యాంటి లార్వల్‌ను తగిన విధంగా సప్లై చేశారా, లేదా? ఈ రాష్ట్రంలో అన్ని క్యాడర్సులో వైద్య సిబ్బంది తగినంత ఉందా? లేకపోతే ఎంతకాలం లోపల ఈ సిబ్బందిని నియమిస్తారు? ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం వైద్యులు అయిన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు నాయకత్వంలో ఉన్న ఈ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో చేయాలని ఉంది. సమాజం ఆరోగ్యంగా ఉంటేనే ఇరిగేషన్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ ప్రజలకు ఉపయోగపడతాయి. ఆరోగ్యం లేకుండా ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే కాబట్టి ఇరిగేషన్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్‌తో పాటు హెల్త్‌కు కూడా ఇంపార్టెన్స్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: గౌరవనీయులు చల్లా రామకృష్ణా రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చాలా విషయాలలో మంచి మంచి సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖకు ఇతోధిక ఆర్థిక సహాయం చేయమని ముఖ్యమంత్రిగారికి సూచించారు. ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నారు. జనరల్‌గా మాట్లాడే వాటికి జనరల్‌గా చెబుతాము. ఈ వ్యాధి మొదట 1952లో టాంజానియాలో రిపోర్టు అయింది.

ఉ. 10.50

తరువాత కలకత్తాలో 1954-55 ప్రాంతంలో కొన్ని కేసులు నమోదయ్యాయి. 1965లో మద్రాసులో చికెన్ గున్య మీద కొన్ని కేసులు వచ్చినట్లుగా రిపోర్ట్ అయ్యాయి. నలభై ఏళ్ల నుండి మనం ఆ బారిన పడకుండా అదృష్టవంతులుగా ఉండిపోయాము. ఇది వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం టైగర్ దోమ అని వారు చెప్పారు. అది 100 పర్సెంట్ కరెక్ట్. పూణె నుండి కొందరు వచ్చారు, వారే కాకుండా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్స్ సైన్సెస్ నుండి ఫిబ్రవరి 13 నుండి 17 వరకు మినిస్ట్రీ అఫ్ హెల్త్, గవర్నమెంట్ అఫ్ ఇండియా, అక్కడున్నటువంటి నిపుణులను పంపించమని అడిగితే, 5 మందిని పంపించారు. ఆ టీమ్ రాయలసీమ ప్రాంతం అంతా తిరిగి, ఎక్కడ ఏ ఏ జిల్లాలలో ఇలాంటి జ్వరాలున్నాయో చెప్పడం జరిగింది. చికెన్ గున్యా అని అప్పటికి ఎవరికీ తెలియదు. జ్వరాలు వస్తున్నాయి, కీళ్లు పట్టుకుపోతున్నాయి, ఇబ్బంది పెడుతున్నారని తెలియగానే, పూణె నుండి వారిని రప్పించి 362 బ్లడ్ సాంపుల్స్‌ని వారు సేకరించి ఎనాలసిస్‌కి తీసుకువెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి గారు, నేను, మా డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ప్రిన్సిపాల్ సెక్రటరీస్ కలెక్టర్లందరినీ ఎలర్ట్ చేసి, డి.యం అండ్ హెచ్.ఒలు మాత్రమే కాకుండా, మీరు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఈ వైరెస్ ఎలా పెరుగుతుంది, ఏమిటి, దీని నివారణకు కావలసిన చర్యలు తీసుకోవడంలో మీ తోడ్పాటు కూడా కావాలని వారికి చెప్పడం జరిగింది. హయ్యస్ట్ నెంబర్ అఫ్ శాంపిల్స్ ఎక్కడ తీసుకున్నారని అన్నారు, కడపలో 86, సికిందరాబాదులో 33, చిత్తూరులో, 59, అనంతపురంలో 52, నల్లగొండలో 48, ప్రకాశంలో 26, భోలక్‌పూర్‌లో 13, కర్నూలు జిల్లాలో 22, గుంటూరులో 14, జియాగూడలో 12 మొత్తం 362 శాంపిల్స్ డ్రా చేసి ఎనాలసిస్‌కి పంపించారు. దీంట్లో ఈ చికెన్ గున్యా అనే వైరెస్ ....

(అంతరాయం)

అధ్యక్షా, అసలు నాకు చికెన్ తెలియదు, ఎగ్ తెలియదు. కడపలో 38, సికిందరాబాద్‌లో 21, చిత్తూరులో 18, అనంతపూర్‌లో 16, నల్లగొండలో 16, ప్రకాశంలో 10, భోలక్‌పూర్‌లో 9, కర్నూలులో 4, గుంటూరులో 4, జియాగూడలో 3, మొత్తం 139 కేసులు. అలాగే ఇది కాకుండా డెంగ్యూ, గినియా రెండూ కలిపి ఉన్న కేసులు కూడా వచ్చాయి, అవి 15 ఉన్నాయి. అవి కాకుండా డెంగ్యూ పాజిటివ్ ఆరు కేసులు ఉన్నాయి. ఈ రక్తం శాంపిల్స్‌ని ఎనాలసిస్ చేసిన తరువాత 202 కేసులు డెంగ్యూ,

చికెన్ గున్యా కాదని నెగటీవ్‌గా కూడా వచ్చిన కేసులు ఉన్నాయి. వారు చెప్పిన మాట వాస్తవమే. దోమలు అందులో టైగర్ దోమలు చాలా ప్రమాదమైనవి. వాటిని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రయత్నాలు ఇంకా ముమ్మరం చెయ్యాలి, బాగా విస్తారంగా చెయ్యాలని రామకృష్ణా రెడ్డి గారు చెప్పారు. వారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ జ్వరాలు వచ్చినచోటే కాకుండా, మలేరియా వ్యాప్తి చెందుతున్న ఏజెన్సీ ఏరియాలో అన్ని చోట్లా కూడా ఎక్కడ కేసులు రిపోర్ట్ అవుతున్నాయో అక్కడ తగిన శ్రద్ధ తీసుకుంటున్నాము. లాస్ట్ ఇయర్ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం సీజన్ రాక ముందే చర్యలు ప్రారంభించామని మనవి చేస్తున్నాను. చాలా హాస్పిటల్స్‌లో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వారు అన్నారు. చాలా హాస్పిటల్స్‌లో స్టాఫ్ నర్సులు లేనటువంటి మాట కూడా వాస్తవం. ఇవి కొన్నేళ్లుగా నిరాకరణకు గురవుతున్నాయి. ఈ ప్రభుత్వం 160 కోట్ల రూపాయలు నాబార్డు దగ్గర నుండి రుణాలు సేకరించి, దానితో సౌకర్యాలు ఎక్కడైతే తక్కువ ఉన్నాయో అక్కడ సౌకర్యాలు, వసతులు పెంచడానికి ఒక వైపు ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకున్న డాక్టర్లను కొనసాగిస్తూ మరొక వైపున వెయ్యి మంది డాక్టర్లను డైరెక్ట్‌గా పే స్కేల్స్ మీద నియమించాలని నిర్ణయం తీసుకున్నాము. ఆ విధంగా 900 మందిని రిక్రూట్ చేసుకున్నాము. మనం అడ్వైర్టైజ్ చేస్తున్నాము, దురదృష్టం ఏమిటంటే, అంత ఆకర్షణీయంగా వీళ్లు కనబడడం లేదు. మిగతా ఉద్యోగాల కోసం వస్తున్న దరఖాస్తుల రీతిలో ఇవి రావడం లేదు. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్‌ను బాగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గైనకాలజిస్ట్‌లు 250 కావాలని ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడ్వైర్టైజ్ చేయడం జరిగింది. పదమూడు వేల రూపాయల రెగ్యులర్ పే స్కేల్ కాకుండా మరొక పది వేల రూపాయలు నెలకు అధనంగా ఇస్తాము, మీరు రండి అని అడిగినా కూడా రెస్పాన్స్ ఇవ్వడం లేదు. ఏజెన్సీ ఏరియాలో డాక్టర్లను నియమించాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాము. అయినా రావడం లేదు. మరొక విచిత్రం ఏమిటంటే, ఈ రిక్రూట్‌మెంట్ అనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలి కాని కొందరు స్నేహితులు, క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నారు అతను విల్లింగ్‌గా ఉన్నాడు, ఇక్కడ వెయ్యండి అని నాకు వచ్చి చెబుతున్నారు. అలాంటి అవకాశం ఆ స్వేచ్ఛ గాని ప్రభుత్వోద్యోగులకు మనం ఇవ్వలేదు. మా స్థాయిలో చేయగలిగినటువంటి పరిస్థితి లేదు. అక్కడ మేము పనిచేస్తామని అనేవాడు ఉన్నాడు. కాని మన ప్రొసీజర్‌కి వచ్చేసరికి, అతనికి మార్కులు తక్కువ వస్తున్నాయి. అందువల్ల ఎంత ప్రయత్నం చేసినా, ఇంకా చెయ్యవలసింది ఉంది, కొంతమేరకు సఫలీకృతం అవుతున్నాము, 1250 మంది స్టాఫ్ నర్సులను, డాక్టర్లను, పారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేస్తున్నాము. ఎంత ప్రయత్నం చేయగలమో అంతా చేస్తున్నాము. డాక్టర్లను కూడా సంప్రదిస్తున్నాము, మిత్రులు రామకృష్ణారెడ్డి గారు చెప్పిన సలహాలను ఒక్కటి కూడా మరచిపోకుండా మనసులో పెట్టుకొని శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ తోట నరసింహం (జగ్గంపేట): అధ్యక్షా, జగ్గంపేట నియోజకవర్గంలోని ఉప్పలపాడు తదితర గ్రామాలలో వారం పది రోజుల క్రితం ఒక రకమైన జ్వరం, ఇతర డిసీజెస్ రావడం జరిగింది. దానిపై నేను, జిల్లా డి.యం అండ్ హెచ్.ఓ గారికి చెప్పాను. అక్కడ అంతుపట్టలేని జ్వరాలు రావడం జరుగుతోంది. మంత్రి గారు సంబంధిత అధికారులకి ఆదేశాలిచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, నా నియోజకవర్గానికి సంబంధించి ఒక హాస్టల్‌లో అయిదు వందల మంది పిల్లలున్నారు. వారిలో నలుగురికి ఒక రకమైన వ్యాధి సోకింది. వాళ్లు ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి చదువుతున్నారు. వారిని కె.జి.హెచ్ కి తీసుకెళ్లారు గాని ఆ జబ్బు ఏమిటో చెప్పడం లేదు. ఆ జబ్బు ఏమిటో చెప్పమని నిపుణులను పిలిపిస్తే వారు మళ్లీ కె.జి.హెచ్‌కు పంపిస్తున్నారు తప్ప ఆ జబ్బును మాత్రం తేల్చడం లేదు. వైద్య నిపుణులను పంపించి ఆ వింత జబ్బు ఏమిటో తేల్చవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, నేను మూడు, నాలుగు అంశాలను ప్రస్తావించదలచుకున్నాను. ఈ జ్వరాలు, కీళ్ల వ్యాధితో ఇటీవల మిర్యాలగూడలో నలభై, యాభై మంది జబ్బును పడ్డారు. ఇబ్రహీంపట్నంలో పది మంది లేవలేని

పరిస్థితులలో జ్వరాలతో బాధపడుతున్నారు. మా దగ్గరున్న ఏజెన్సీ ప్రాంతంలోని తులసిపాక పి.హెచ్.సిలో డాక్టర్లు లేరు. అక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నా నియోజకవర్గంలో ఇప్పటికే 12 మంది గిరిజన విద్యార్థులు కాళ్ల వాపుతో అంతుపట్టని వ్యాధితో చనిపోయారు.

ఉ 11.00

నిన్ననే ఉస్మానియా హాస్పిటల్‌లో చూశాను. నా నియోజక వర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి చలపతి రావు అనే విద్యార్థి గత నాలుగు నెలల నుంచి అంతుపట్టని వ్యాధితో నరాల బాధతో బాధపడుతున్నారు. వాటిని అన్నిటినీ తక్షణమే చేయవలసిన అవసరం ఉంది. నా నియోజక వర్గంలో అచ్చిపురంలో గిరిజన మహిళా సర్పంచ్ గత నాలుగు రోజుల నుంచి లేవలేని పరిస్థితిలో ఉండి జ్వరం బాధ పడలేక వైద్యం అందని పరిస్థితిలో మొన్న 5 వ తేదీన చనిపోయింది. డాక్టర్లను ఎక్కడికక్కడ ఎలర్ట్ చేసి ఏజెన్సీ ప్రాంతంలో, గిరిజన ప్రాంతాలలో స్టేట్ లెవల్లో ఉన్న అన్ని ప్రాంతాలలో దీనిని నివారించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు):- అధ్యక్షా, ఈ వ్యాధులు రాష్ట్రం అంతటా కూడా ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో చాలా ఎక్కువ ఉంది. ఈ వ్యాధులు ఈ సంవత్సరం గత సంవత్సరం అని కాకుండా నాకు తెలిసి ఏజెన్సీ ప్రాంతంలో 99 సంవత్సరాల నుంచీ కంటిన్యువస్‌గా ఉన్నాయి. అప్పటి ప్రభుత్వం సరైన పద్ధతులలో స్పందించ లేదు. దానికి గల కారణాలు ఆలోచించ లేదు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నది తప్ప సరైన కోణంలో ఆలోచించడం లేదు. హాస్టల్స్‌కు చదువు కోసం వెళ్లిన విద్యార్థులు చనిపోతున్నారు. ఎందుకు చనిపోతున్నారో, దేనికి చనిపోతున్నారో దానికి గల కారణాలు ఏమిటో చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- రామకృష్ణా రెడ్డిగారు ఫైనల్ క్వశ్చన్.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- సర్. మీరు ఫైనల్ అని వార్నింగ్ ఇస్తే నాకు భయం అవుతోంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఎన్నడైనా, దేనికైనా నీవు భయపడతావా?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- సర్. No doubt. ఇక్కడ ఏదైనా ఆన్సర్ ఇవ్వడంలో కానీ, అడ్మినిస్ట్రేటివ్ విషయాలలో కానీ రోశయ్య గారు చాలా అనుభవజ్ఞులు. చాలా సమర్థవంతులు. నేను చాలా చిన్నవాడిని. ఆయనకు సర్టిఫికేట్ ఇవ్వలేను. నేను స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్న వేశాను. ఈ వైరల్ ఫీవర్స్ విషయమే కాకుండా నేను చెప్పిన విషయం కూడా అంగీకరించారు. 40 సంవత్సరాల తరువాత తిరిగి భారత దేశంలో ఇటువంటి వింత జబ్బు వచ్చిందని వారు అంగీకరించారు. ఇటువంటి జబ్బు వచ్చిన దానికి టైగర్ మస్కిటో అని చెబుతున్నాము. దానిని నివారించడానికి ఒక్క ఆరోగ్య శాఖ మాత్రమే పని చేస్తున్నదా, ఇతర శాఖలు కూడా దానిలో చొప్పించారా? ఆ శాఖలు ఏమిటి? ఏ ఏ శాఖలను చొప్పించారు? దానికి ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ ఏమైనా రూపొందించారా? 40 సంవత్సరాల నుంచీ ఈ దేశంలో ఈ జబ్బు లేనప్పుడు 40 సంవత్సరాల తరువాత వస్తే దానిని అంత సీరియస్‌గా తీసుకోకుండా ఊరికే మనకు ఆన్సర్ చెప్పేస్తే అయిపోతుందా? ప్రజలకు ఈ జబ్బు వస్తే 4, 5 రోజులు ఫీవర్ వస్తుంది. 10, 15 రోజులు జాయింట్ పెయిన్స్ వస్తాయి. మొత్తం 20 రోజులు అంటే మూడు వారాలు కంటిన్యువస్‌గా సఫర్ అవుతారు. మాలాంటి వారికి ఇటువంటి జబ్బులు వచ్చినా భయపడం. మేము ట్రీట్‌మెంట్ తీసుకుంటాము. కానీ దినసరి

కూలీలు ఒక్క రోజు పని చేయకపోతే, ఒక్క రోజు కూలీ లేకపోతే తిండి తినడానికి నెక్స్ట్ డే కష్టం అవుతుంది. మూడు వారాలు జబ్బుతో ఉండి తిండి తినకుండా బాధపడుతున్నారు. మనం సింపుల్‌గా మందులు సప్లయ్ చేశాము అంటే ఎలా? ఇంతవరకు ఇది కంట్రోలు కాలేదు. ఇక్కడ ఈ అసెంబ్లీ అయిన తరువాత ఎవరూ అడిగేదానికి కూడా అవకాశం లేదు. అదృష్టవశాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా డాక్టరే. నేను చెప్పిన వ్యాధి పేరు కూడా కరక్టు చేశారు. వారు క్లారిఫై చేశారు. సో ఈ విషయం బాగా తెలిసినట్లు ఉంది. కాబట్టి సమర్థులైన మా ముఖ్యమంత్రి గారు దీనికి ఖచ్చితంగా రాష్ట్రంలో immediate effective measures ఏమి తీసుకోబోతున్నారు?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- రామకృష్ణా రెడ్డి గారూ ---

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- సర్ ఆయన పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారు. వారు చెప్పేది ఎవరికీ అర్థం కాదు. కనీసం మేము చెప్పేదైనా అర్థం చేసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- రామకృష్ణా రెడ్డి గారూ పూర్తి చేయండి. You want an Integrated approach.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- నాకు రెండు, మూడు నిముషాలు చాలు. నేను కంప్లీట్ చేస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వారిని మాట్లాడనివ్వండి సర్. వారిని చెప్పనివ్వండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- కిషన్ రెడ్డి గారూ మీరు ఏమీ చెప్పకండి. మాకు స్పీకర్ గారు అవకాశం ఇస్తారు. డాక్టర్స్ నియామకాల గురించి రోశయ్య గారు ఒక మాట చెప్పారు. గౌరవ ఆరోగ్య శాఖా మంత్రి గారు. నిజమే. స్మాల్ టౌన్స్‌లో రు.13 వేలు, బిగ్ టౌన్స్‌లో రు.18 వేలు, ట్రైబల్ ఏరియాస్‌లో రు.23 వేలు ఇస్తున్నారని అన్నారు. అయినా సరే మూడు రోజుల క్రిందట కర్నూలులో 16 పోస్టులు గైనకాలజీకి సంబంధించి ఖాళీగా ఉంటే ఒక్కరు వచ్చారు అన్నారు. రు.23 వేలు, రు.18 వేలు ఇచ్చినా ఎందుకు రాలేదు సర్? నా నియోజక వర్గంలో అంగన్‌వాడీకి రు.1200 లు ఇస్తామంటే 30 అప్లికేషన్స్ వచ్చాయి. రు. 23 వేలు ఇస్తే ఎందుకు రాలేదు? దానికి గల కారణాలు ఏమిటి? దానికి నివారణోపాయాలు ఏమిటో చెప్పాలి. ఉస్మానియా హాస్పిటల్, గాంధి హాస్పిటల్, కె.జి.హెచ్ జనరల్ హాస్పిటల్ వీటిలో స్పెషలిస్టులు లేరు. వైద్యం అసలు రాష్ట్రం అంతా జబ్బు పడిందా? దానికి నివారణ లేదా?

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు చెబుతారు.

శ్రీ కె. రోశయ్య:-సుస్తీ చేసిన వైద్య రంగాన్ని బాగు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. సుస్తీ క్రమంగా తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాను. రామకృష్ణా రెడ్డి గారు జనరల్ డిబేట్‌గా చాలా విషయాలు చెప్పారు. ప్రశ్నకు సంబంధం లేని వాటిని కూడా ఇతర మిత్రులు కూడా మట్లాడుతూ ఫలానా ఏరియాలో ఇలా ఉంది, ఇలా ఉంది అని చెప్పారు. నా దగ్గర ఆ సమాచారం లేదు. కానీ ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పగలను. వారు ఒక ప్రశ్న అడిగారు. వైద్య ఆరోగ్య శాఖ మాత్రమే కాకుండా మిగిలిన డిపార్టుమెంటులను ఎవరెవరిని జత చేస్తున్నారు, ఇంటిగ్రేటెడ్ ఎటెంప్ట్ ఉందా అని అన్నారు. Yes. ఇందాక నేను సమాధానంలో చెప్పాను. కలక్టర్లను ఆదేశించాము. కలక్టర్లను విజిలెంట్‌గా ఉండమని చెప్పాము. మొన్న కూడా చెప్పాను. ఇవ్వాళ రిపిటిషన్ అవుతుందని చెప్పలేదు. 30, 31 వ తేదీన జరిగిన కలక్టర్స్ కాన్ఫరెన్సులో స్పష్టంగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- కలక్టర్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ చూస్తారు.

మిస్టర్ స్పీకర్:– రామకృష్ణా రెడ్డి గారూ మినిస్టర్ గారిని రిప్లయ్ చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:– కలక్టర్లను ఆదేశించడమంటే ఆయన వెళ్లాలని కాదు. ఆయన క్రింద ఉండే ఉద్యోగస్థులను చైతన్యపరచి పని చేయించేలా చేయాలని. ఐటిడిఏ ఉంది. వారికి కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. అలాగే సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, గిరిజన వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారిని కూడా కలుపుకుని చేస్తున్నాము. మీకు ఇంకా కొన్ని స్వంత ఆలోచనలు ఉంటే మీకు తోచినవి దయచేసి రాసి పంపండి. దానికి మా ఆలోచన కూడా జత చేసి ఆచరణ యోగ్యమైనవి అయితే తప్పకుండా చేస్తాము. అధ్యక్షా, వారు చెప్పారు. కర్నూలులో 16 గైనకాలజీ పోస్టులు ఉంటే ఒక్కరే వచ్చారు. నేను రామకృష్ణా రెడ్డి గారిని అడుగుతున్నాను. నేను చెప్పింది అదే. 250 పోస్టులు ఉన్నాయి. ఎందుకు రావడం లేదు? అంటే వారికి ఈ జీతాలు చాలడం లేదు. ఒక్కో డాక్టర్‌కు రు.13 వేలు రెగ్యులర్ పే స్కేల్ అయితే అదనంగా రు.10 వేలు ఇచ్చినా అది కూడా చాలదంటే మీరు కానీ మరొకరు కానీ ఈ సభలో ఉన్న ఏ ఒక్కరు కానీ వీరికి రు.50 వేల చొప్పున ఇవ్వండి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అలాగే ఉంచమని ఎవరైనా సలహా ఇస్తారా? గవర్నమెంట్ కూడా ఓవరాల్‌గా చూడాలి. ప్రయత్నం చేస్తున్నాము. ప్రతిపక్షాలతో చాలా సందర్భాలలో మాట్లాడాను. విడిగా కూడా చెప్పాను. ఈ ధోరణిలో కొంచెం మార్పు రావాలి. 1987 కంటే ముందు రిక్రూట్ అయిన వారికి ప్రైవేట్ ప్రాక్టీస్ బ్యాన్ పెట్టి నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్ ఇచ్చాము. 1987 తరువాత రిక్రూట్ అవుతున్న వారికి బ్యాన్ ఉంది. కానీ నాన్ ప్రాక్టీస్ అలవెన్సులు ఇవ్వడం లేదు. ఈ ఎనామలీ ఉంది. ఈ ఎనామలీస్‌ను తొలగించడానికి అందరితో కూడా మాట్లాడి చెప్పాను. నర్సింహయ్య గారికి కొంత అభ్యంతరం ఉన్నా కానీ ఇన్ ప్రిన్సిపుల్ ప్రైవేట్ ప్రాక్టీస్ వద్దండి అన్నారు.

ఉ. 11.10

ప్రైవేట్ ప్రాక్టీస్ కూడా పరిమితంగా, కొన్ని షరతులకు లోబడి అనుమతిస్తే తప్ప డాక్టర్స్ ఎవరూ ముందుకు వచ్చేటట్లు లేరు. అనామలీస్‌ను తొలగించడమే కాకుండా ఆసుపత్రి పని గంటల తరువాత ప్రైవేట్ ప్రాక్టీస్‌కు కొంత అవకాశం కల్పిస్తే అక్కడున్న పరిస్థితులను బట్టి కొంత ఆకర్షణీయంగా వుంటుందని ఆలోచిస్తున్నాము. మెడికల్ ఎడ్యుకేషన్ చాలా వీక్‌గా వుంది. వోవర్ నైట్ చిటికలు వేసి , మంత్రం పెట్టి స్ట్రెంగ్తెన్ చేయడం నావల్లనయ్యే పని కాదు. చాలా కాలంగా గ్రాడ్యుయల్‌గా వీక్ అవుతూ వస్తోంది. దాన్ని స్ట్రెంగ్తెన్ చేయాలంటే it takes time. We are at it. మెడికల్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేసి, తద్వారా మంచి డాక్టర్స్ రావాలనే వుద్దేశంతో ప్రయత్నం చేస్తున్నాము. గౌరవసభ్యుడు దేవుడు గారు చెప్పిన దానికి సంబంధించి వైరస్‌కు సంబంధించి వ్యాక్సినేషన్ లేకపోవడం దురదృష్టం . వైరస్ విపరీతంగా వస్తోంది. దీన్ని కంట్రోల్ చేయడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాము. ఇందువల్ల తెల్లవారేసరికల్లా తగ్గిపోతుందని నేను చెప్పను. రామకృష్ణారెడ్డిగారు, దేముడు గారు, రాజయ్య గారు చెప్పిన విషయాలన్నీ వాస్తవం . నేను దేవుడు గారితో కలిసి పాడేరు ఏరియాలో విస్తృతంగా లాస్ట్ యియర్ తిరిగాను. వారు , నేను మెడికల్ క్యాంప్స్ నిర్వహణ కూడా చూశాము. ఆసుపత్రులలోని పరిస్థితులు చూశాము. మా చేతనైన ప్రయత్నాలన్నీ మేము చేస్తున్నాము. ఇంకా ముమ్మరం చేయడం కోసం డిమాండ్స్‌పై చర్చ సందర్భంగా మిత్రులంతా సలహాలు యివ్వండి. ఆ సలహాలను కూడా ఉపయోగించుకొని ప్రభుత్వం తన ప్రయత్నం ముమ్మరం చేస్తుంది.

## ఇందుర్తి నియోజకవర్గంలో సి.పి.డబ్ల్యు.ఎస్. పథకం క్రింద నీటి సరఫరా

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.150-బి(5325-వి)**

S/Sri Chada Venkat Reddy, G. Demudu, Shaik Nasar Vali (Vijayawada West), P. Venkateswarlu(Bhurgampahad) - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

a) The time by which the works relating to drinking water supply with NABARD funds under C.P.W.S.S. (Central Protected Water Supply Scheme) in Indurthi Constituency will be completed;
b) When the works like construction of tanks and fixation of motors will be completed; and
c) The stages in which the works are proposed to be completed?

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D. SRINIVAS):**

a) The works relating to drinking water supply with NABARD funds under CPWSS (Comprehensive Protected Water Supply Scheme) in Indurthy Constituency will be completed within the agreement period i.e., December, 2006
b) The construction of Summer Storage Tank will be completed by the end of June, 2006. The erection of pump sets will be completed by the end of July, 2006.
c) Statement is placed on the Table of the House.

<u>STATEMENT</u>

| S.No. | Item | Qty. | To be completed by |
|---|---|---|---|
| 1. | Construction of 6 MLD Cpacity RGF Plant at Bandarupally | 1 no. | Jul' 2006 |
| 2. | Construction of 600 KL capacity clear water sump at Bandarupally | 1 no. | May' 2006 |
| 3. | Construction of 90 KL capacity OHBR on Sundaragiri Hillock | 1 no. | Aug' 2006 |
| 4. | Construction of 4.00 m diameter Intake well Pump House in SS Tank at Rayanicheruvu | 1 no. | Jul' 2006 |
| 5. | Clear water Pumping Main using DI Pipes from Bandarupally to Sundaragiri Hillock | 6950 RM | Aug' 2006 |
| 6. | Clear Water Transmission lines from HOBR using HDPE and PVC pipes | 16010 RM | Sep' 2006 |
| 7. | Construction of Watchman cum Electrician Quarters at Bandarupally | 1 no. | Jun' 2006 |
| 8. | Construction of Pump House 6.00 X 4.00 size at Bandarupally | 1 no. | Jun' 2006 |
| 9. | Improvements and strengthening of SS Tank | 1 no. | Jun' 2006 |
| 10. | Date of commencement of scheme | --- | Dec' 2006 |

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా అనుభవజ్ఞులు. వ్రాసిన సమాధానం చదివారు కనుక అసంపూర్ణంగా వుందని అభిప్రాయపడుతున్నాను. ఆ ఏరియా ఫ్లోరైడ్ కంటెంట్ వున్న ఏరియా కనుక , తీవ్రంగా కరువుకు గురియగుచున్న ఏరియా కనుక రు. 35 కోట్లతో ఈ పథకం మంజూరయ్యింది. మొదటి ఫేజ్‌లో రు. 9 కోట్ల 71 లక్షలు కేటాయించబడగా మార్చ్ 2004 నాటికి రు. 20 లక్షలు మాత్రమే యల్‌యస్‌లో పెట్టారు. మోటర్స్ కొరకు రు. 40 లక్షలు పెట్టారు. ఇవి అసంపూర్తిగా వున్న పరిస్థితి వుంది. సెకండ్ ఫేజ్‌లో రు. 10 కోట్లు మే నెలలో మంజూరయితే ఎగ్రిమెంట్ ఆలస్యంగా డిసెంబర్‌లో అయింది. చాలా ఆలస్యం జరుగుతోంది. తీవ్ర కరువు మూలంగా ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పనులు ఫేజ్ వన్‌లో ఎందుకు పెట్టలేకపోయారు? అది ప్లానింగ్ లోపం కాదా? ఇప్పుడు ఫేజ్ టు లో పెట్టారు.

ఈ డీవియేషన్ వల్ల గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వియర్ కోసం రు. 2 కోట్ల 30 లక్షలు పెట్టారు. డీవియేషన్ వుంది. ప్రభుత్వం ఆమోదిస్తే పనులు చేపడతామని అంటున్నారు. సిఇ ఆమోదం యిస్తే అయిపోయేది. చాలా ఆబ్లిగేషన్స్ వున్నాయి. మోటర్స్ యింకా సమకూర్చలేదు. పైప్ లైన్ అయిపోయింది. మిగతా పనులు ఎక్కడివక్కడ పెండింగ్‌లో వున్న పరిస్థితులు వున్నాయి. యస్ఇ మొదలు కొని అధికారులంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి వుంది. నవంబర్ మాసంలో నీరు యిస్తామని అన్నారు. పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి. నేను యిక్కడ ఫ్లోర్ లీడర్‌గా వున్నాను. ప్రజలు నా మీద విశ్వాసంతో వున్నారు. ప్రజలకు నేను ముఖం చూపించే పరిస్థితి లేనందుకు బాధాకరంగా వుంది. ఈయొక్క సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ క్రింద కొంత భూమి ముంపుకు గురి అవుతోంది.. ఎన్ని ఎకరాల భూమి ముంపుకు గురి అవుతోంది? డబ్బు వెంటనే రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎప్పటిలోగా డబ్బు రిలీజ్ చేస్తారు? మోటర్స్ ఎప్పటిలోగా సమకూరుస్తారు? శాసనసభలో ప్రశ్న వచ్చింది కనుక మేము స్పెసిఫిక్‌గా ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది. సెకండ్ ఫేజ్‌కి సంబంధించి రు. 10 కోట్లతో చేయవలసిన మాడిఫికేషన్ పనులు త్వరగా పూర్తి చేసే పరిస్థితి వుండాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మంత్రిగారేమో డిసెంబర్ నాటికి మొత్తం పనులు పూర్తి చేస్తాము అనే మాట చెబుతున్నారు. మాకు నవంబర్‌లోనే నీరు అందిస్తామని లోకల్‌గా వుండే ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. మేము అక్కడ మాట తప్పినవారం అవుతాము. ఫేజ్ 3 కి సంబంధించిన హ్యామ్లెట్స్ మిగిలిపోతున్నాయి. హుస్నాబాద్, చిగురుమామిడి మండలాల్లో ఫేజ్ వన్ టు అండ్ త్రి కంప్లీట్ కావలసి వుంది. ఎప్పటివరకు పూర్తి అవుతాయి?

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, చాడా వెంకటరెడ్డిగారుఫ్లోర్ లీడర్ అయినందున కొంత నష్టం కూడా వుంది. ఫేజ్ వన్ పనులు జరుగుతూ వుంటే ఫ్లోర్ లీడర్, పెద్ద మనిషి కనుక ఫేజ్ టు కి శాంక్షన్ చేయించుకున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పెద్దగా చేయవలసి వచ్చింది. మోటర్స్ కొనుగోలు చేసే విషయంలో కెపాసిటీ ఆఫ్ ది మోటర్స్ పెరిగి 300 కెవి మోటర్స్ కొరకు మూడు సార్లు టెండర్స్ పిలిచినా ఎవరూ టెండర్స్ వేయనందున మరలా మా ఇంజనీరింగ్ డివిజన్‌తో నెగోషియేషన్స్ జరిపి ఫైనల్‌గా టెండర్స్ పిలవడం జరిగింది. ఈ నెలాఖరుకల్లా కొనుగోలు ప్రాసెస్ పూర్తవుతుంది. జూలై ఎండ్ వరకు వాటిని ఫిక్స్ చేయడం జరుగుతుంది. నేను తెచ్చిన షెడ్యూల్ ప్రకారం నవంబర్, డిసెంబర్ చివరి వరకు యివ్వవలసిన విషయం వాస్తవం . గ్రామాలు ఎక్కువ చేయడం వల్ల కామన్ ప్రోగ్రామ్ ప్రకారం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పెద్దది తీసుకోవడం వల్ల , సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ప్రాసెస్‌లో వుంది. ల్యాండ్ యాక్విజిషన్ కొరకు రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. ఆల్‌రెడీ వున్న సి.ఇ. కి యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చాను. ప్రభుత్వ అప్రూవల్ కోసం వెయిట్ చేయకుండా పని ప్రారంభించవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఖచ్చితంగా యిప్పుడిచ్చిన షెడ్యూల్ ప్రకారం ఆపని పూర్తయ్యే విధంగా చూస్తాము. డిసెంబర్ లాస్ట్ వరకు ఆ స్కీమ్ మొదలవుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పారు. మీకు అనుమానం వుండవద్దు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ స్కీమ్ మూడు ఫేజ్‌లతో కూడి వుండి, రు. 35 కోట్లతో ఎస్టిమేషన్ వేయబడింది. మొదటి రెండవ ఫేజ్‌లలో కొన్ని హ్యామ్లెట్స్ కవర్ కావడంలేదు. మంత్రిగారు చెప్పింది వాస్తవం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కెపాసిటీని పెంచడం వల్ల ఐదు హ్యామ్లెట్స్ తగ్గుతున్నాయి. ఫేజ్ 3 యిమీడియేట్‌గా టేకప్ చేయకపోతే ఆ గ్రామాల నుండి నిరసన వ్యక్తం అవుతుంది. ఫేజ్ 3 యిమీడియేట్‌గా టేకప్ చేసే విషయంలో హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఫేజ్ 3 మొదలవుతే డిసెంబర్ లోపల నీరు యివ్వలేము. దానికి వారు సిద్ధంగా వున్నారా? ఫేజ్ 3 కావాలని వారు అడుగుతున్నారు. వాస్తవంగా ఫేజ్ 3 లో చాలా గ్రామాలు వున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలోని యస్‌యస్‌యస్ గ్రామాలన్నింటిని టేకప్ చేయాలనే వుద్దేశంతో వున్న విషయం హౌస్‌లో యిదివరకే చెప్పాను. ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వ ఆమోదం ఆల్‌రెడీ తీసుకున్నారు. ఇన్ ప్రిన్సిపల్ అగ్రిమెంట్ జరిగింది. వరల్డ్ బ్యాంక్ వారు కూడా యిన్ ప్రిన్సిపల్ అంగీకారానికి వచ్చారు. ఆ ప్రాసెస్ కంప్లీట్ అవుతే ఈ ప్రాజెక్టులు నెక్స్ట్ యియర్ టేకప్ చేయడం జరుగుతుంది. ఫేజ్ 3 క్రింద యస్‌యస్‌యస్ హ్యాబిటేషన్స్ ఎక్కువ వున్నాయి కాబట్టి ప్రయారిటీ యివ్వడం జరుగుతుంది.

.మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోయింది. ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవం . మహిళా శాసనసభ్యులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెండు నిముషాల చొప్పున ఈ రోజుకు సంబంధించి తమ తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చును.

ఉ.11.20

## మహిళా దినోత్సవముపై చర్చ

MS. CHRISTINE LAZARUS (Nominated): Speaker sir, thank you very much for giving us special mention opportunity. Each one of us can think about our women not only at home but also women at the workplaces and also the women in Assembly and also about our girls at schools. A woman is also a mother, wife, daughter and child. We are so proud that our women have broken all the barriers and are entering all kinds of fields. There is lot of encouragement for women not only from the government but also from various other socio-economic organizations. The great leaders, whom each of us emulate are totally concerned about the conflicts arising out of broken relationships just because of one single law i.e., Inheritence Law, which is creating lot of problems. Today, our government has wished each woman a Happy Womens' Day. We have several laws like Protection of Women from Domestic Violence Act, Dowry Prohibition Act, Indecent Representation of Women Act, Sati Prohibition Act, National Commission for Women, Sexual Harassment of Women in Work Places Act and Immoral Traffic Act etc. If all these enactments are implemented then women will definitely find their due place in the society.

Many of our women legislators will be speaking on different subjects. But I would like to stress upon the problems of the domestic women workers. Yesterday, we had a Womens' Day Celebrations of domestic workers. Today, I am asking our government to look into this entire issue by sending a proposal to the Central Government to see that the draft bill that is pending at the Centre can be taken up and see that justice is given to these domestic women workers. Sir, it is a dignity for all our women. The domestic workers are also women and they do very good job for each one of us. We can do small things for them, such as Provident Fund, Identity Card and E.S.I. etc.

The second very important issue that I would like to talk about is disabled women. Sir, I thank you for coming to my rescue the other day. The disabled women are also the deprieved people in our state. There is no junior college for disabled girls in our state, excepting the junior college for deaf in Bapatla. Other than that there is absolutely no accessibility for education for blind and disabled women. There is a great need for not only accessibility to education but also there is a need for pension schemes to be enhanced and they need accessibility to roads, to amusement parks, to theatres. These are the subjects that we need to look at.

I also would like to bring to your notice about the health problems of women. Many women are dying like flies because of cervical cancer and breast cancer. These problems can be detected at an eary stage if proper detection is done as a State Policy. As a State Policy, if detection is done to all the women in the state then we can save our women, who are dying like flies.

Today, we are also witnessing so many girls and adolescent girls dropping out of the schools. There are more than five-lakh drop out girls living around the twin cities of Hyderabad and Secunderabad. There is a need for imparting some kind of education and job oriented training for these girls. There is also a great need for a Resource Serving Centre for all women. I request the Hon'ble Chief Minister and the Government to please look into this very, very important aspect, so that women will have a place in the society and explore the possibility of a better livelihood and dignity for themselves.

One more aspect that I would like to ask is about the women in custody, who are facing plenty of problems when they go to a police station. It is imperative to have each police station B.S.W. (Bachlor of Social Welfare) students as Councilors, who can be available not only for the women but also for others, who approach these police stations. The Government must also provide rehabilitation to the women, who are coming out of prisons. There is a great need for orphanage homes for women. I request the Hon'ble Chief Minister and the Government to please look into these aspects.

Lastly, I wish each and every woman of our State and the country a very happy Womens' Day.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, మొట్టమొదటగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు  తెలియచేస్తున్నాను. అదే విధంగా రాష్ట్ర మహిళలందరికీ ఈ సభ ద్వారా అభినందనలు తెలియచేస్తున్నాను.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి ముఖ్యంగా నేను మాట్లాడదలచుకున్నాను.  చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇప్పటి వరకు హామీల వరకే పరిమితమయింది.  అది అమలుకు నోచుకోకపోవడం చాలా దురదృష్టకరం.  పార్లమెంట్‌లో ఈ బిల్లుకు ఆమోదం పొందకపోవడం చాలా విచారకరమైన విషయము.  నేను ముఖ్యమంత్రిగారిని ఒక్కటే కోరుతున్నాను.  విధాన మండలి  బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేసుకున్నాము.  అదే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి పార్లమెంట్‌లో ఆమోదం పొందే విధంగా మన ముఖ్యమంత్రిగారు  చొరవ చూపాలని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.  అవసరమైతే ఒక అఖిలపక్షాన్ని పంపించేందుకు ముఖ్యమంత్రిగారు కృషి చేయాలి.  అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని మనం ఇక్కడ మాట్లాడుతాము. మహిళలు చాలా చోట్ల  అటు పార్లమెంటులో కాని, ఇటు అసెంబ్లీలో కాని బాగా కృషి చేస్తున్నారు.  కాని వారికి తగిన గుర్తింపు రావడం లేదు.  ఇక్కడ చూస్తుంటే మంత్రివర్గంలో కూడా ముగ్గురు మహిళలు మాత్రమే ఉన్నారు.  మంత్రివర్గంలో మహిళల సంఖ్య ఇంకా పెంచవలసిందిగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.  మహిళా దినోత్సవ సందర్భంగా మరో చిన్న కోరిక.  మా ప్రాంతంలో మహిళా  డిగ్రీ కాలేజీ ఒక దానిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలే కాదు మగవాళ్లు కూడా మాట్లాడవచ్చు.

ఉ.11.30

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, భగవంతుడు స్త్రీ పురుషు లిరువురితోనే సృష్టికి జీవం పోశాడు. ' యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ' అని కీర్తించే దేశం మనది. అటువంటి దేశంలోనే సంవత్సరానికి సుమారు లక్ష మంది భ్రూణ హత్యలకు గురవుతున్నారు. అధ్యక్షా, నిజంగా చెప్పాలంటే ఇది నిశ్శబ్ద హత్యాకాండ. Silent killing. మన దేశంలో సుమారు ఏడాదికి లక్షమంది చంపబడుతున్నారంటే, ఇది దారుణం, కిరాతకం.

ఒకసారి పంజాబ్ రాష్ట్ర పరిస్థితి ఆలోచిస్తే ఆందోళన కలుగుతుంది. అక్కడ వంద మంది మగవారుంటే 92 మంది మహిళలు ఉన్నారు. అట్లాగే మన రాష్ట్రంలో ఇటీవల బేరీజు వేస్తే 15 శాతం వ్యత్యాసం కనబడుతోంది. ఇది ముందు ముందు దారుణ పరిణామాలకు దారి తీస్తుందనడంలో సందేహం లేదు.

సృష్టికర్త భూమి, నేల, గాలి, ఆకాశం వంటివి సమతుల్యంతో ఏర్పాటు చేసి, మానవాళి జీవించడానికి అవకాశం కల్పించాడు. సమతుల్యం లేకపోతే సునామీలు, కరువులు, వరదలు వంటివి సంభవిస్తాయి. అదే విధంగా స్త్రీ పురుష నిష్పత్తి సమతుల్యం కోల్పోతే భయంకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. అధ్యక్షా, భ్రూణ హత్యలను నివారించడానికి చట్టాలను కఠినతరం చేయాలి. మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించాలి. హాస్పిటల్సుపై నిఘా పెంచాలి. ఆపరేషన్ చేసే డాక్టర్సును, చేయించుకునే ఫ్యామిలీ మెంబర్సును కఠినంగా శిక్షించాలని ఈ సభ ద్వారా భ్రూణ హత్యలను నివారించడానికి ప్రజలకు ఒక మంచి సందేశం అందించవలసిన బాధ్యత మన పైన ఉంటుందని గుర్తు చేస్తూ మహిళ లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): అధ్యక్షా, ఈ రోజు మహిళా దినోత్సవం సం దర్భంగా ప్రపంచ మహిళలకు, సోదరీమణులకు పెద్దలందరకూ అభినందనలు తెలియజేస్తున్నాను. మహిళాదినోత్సవం సందర్భంగా మహిళా సభ్యులను ఈ రోజు సభ నుండి సస్పెండు చేయడం విచారకరమైన రోజని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈక్వాలిటీ కోరుతున్నారు కదా మగవారితో.

శ్రీమతి పి. అరుణ : ఏది ఏమయినప్పటికీ 33 శాతం రిజర్వేషను అడుగుతున్నాం. 1995లో శాసన సభలో అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 33 1/3 శాతం రిజర్వేషను ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించడం జరిగింది. పార్లమెంటులో కూడా 33 1/3 శాతం అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు గాని, వారి ద్వారా సోనియా గాంధీ గారు యుపిఏ ఛైర్మన్‌గా శ్రద్ధ వహించి 33 శాతం రిజర్వేషను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహిళలపై అత్యాచారాలు చాలా ఎక్కువ అవుతున్నాయి. ఎక్కడ చూసినా దోపిడీలు, డెకాయిట్సు, మానభంగాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. మిమ్మల్ని కోరేది ఒకటే, ప్రతి జిల్లాకు ఒక మహిళా కోర్టును ఏర్పాటు చేయాలి. అదే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఒక జూనియర్, డిగ్రీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మహిళా దినోత్సవం రోజున మహిళా ప్యానల్ స్పీకరును ఎవరినైనా కూర్చోబెడితే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. అధ్యక్షా, మీకు కూడా గుర్తుండే ఉంటుంది. మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేసినపుడు నేను మంత్రిగా ఉన్నాను. ప్రతిభాభారతి గారు ప్యానల్ స్పీకర్‌గా ఉండి ఆ బిల్లును ఆమోదించాము. మీరు కూడా శాసనసభలో ఉన్నారు. ఈ రోజు మహిళా దినోత్సవం కాబట్టి ప్యానల్ స్పీకర్ గా మహిళను కూర్చోబెడితే మా మహిళలను గౌరవించినట్టు అవుతుంది. ఏది ఏమయినప్పటికీ ఈ రోజు 33 శాతం రిజర్వేషను కంపల్సరీగా అమలు జరిగేటట్లు చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

సామాన్య మహిళలకు అందుబాటులో ఉండే విధంగా గ్యాస్, కిరోసిన్ ధరలు లేవు. విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది మహిళలకు అవసరమైన విషయం. ధరలు తగ్గించాలని మహిళల తరపున గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ధరలు చాలా ఘోరంగా ఉన్నాయి. ముఖ్యంగా వీటి వల్ల బాధ పడేది సామాన్య కుటుంబీకులే. ధరలు తగ్గించి, మహిళా దినోత్సవం సందర్భంగా వారికి కానుకగా ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మరొకసారి మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుజాతమ్మ (డోన్) : అధ్యక్షా, ఈ రోజు జరిగే మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో మహిళ లందరినీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదారంగా అన్ని రంగాలలో వారిని ప్రోత్సహిస్తున్నారు. కాబట్టి మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఐ.టి. మినిస్టరుగా మహిళను నియమించారు. దేశంలో మరెక్కడా ఇటువంటి ముఖ్యమైన పదవిని మహిళలకు ఎవరూ ఇవ్వలేదు . ఐ.టి. రంగాన్ని ఒక మహిళకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్న మహిళలకు అడుగడుగునా అవమానాలు వేధింపులు ఓ పెద్ద అడ్డంకిగా పరిణమించాయి. మహిళల చైతన్యం నీరు గారిపోతోంది. నూతన జవసత్వాలతో ఒక అద్వితీయ శక్తిగా, ఆది పరాశక్తిగా పరిణమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు మహిళలు సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా శాస్త్ర సాంకేతిక రంగాలలో పురుషులతో ఏమాత్రం తీసిపోని విధంగా పోటీ పరిజ్ఞానంతో నెగ్గుకొస్తున్నారు. అయితే ఇప్పటికి వారిని కొన్ని కట్టుబాట్లు, సాంప్రదాయాలు పట్టి పీడిస్తున్నాయి. దీనితో పురుషాధిక్యత ప్రపంచమైన నేడు మహిళలు కొన్ని రంగాలలో అడుగు కదలాలంటేనే గజగజ వణికిపోతున్నారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో చేస్తున్న చట్టాలపై సామాన్యులకు సరైన అవగాహన లేకపోవడంతో ఆశించిన లక్ష్యం నెరవేరలేకపోతోంది. దేనితో మహిళా అభ్యున్నతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతలాగా ఉంటోంది. కన్నతల్లి మొదలుకుని మనందరి భారాన్ని మోసే భూమి తల్లి వరకు ప్రతి ప్రకృతి ని స్త్రీతోనే పోలుస్తారు. అంతే కాకుండా అన్ని విజయాల వెనుక మహిళల ప్రోత్సాహం ఉంటుందన్నది చరిత్ర చెప్పిన సత్యం. మరి ఇన్ని రకాలుగా దేశంలో మహిళ పూజింపబడుతున్న తరుణంలో ఎందుకీ వేధింపుల పరంపర? మగవాళ్లతో సమానంగా ఆడవాళ్లను ఎందుకు చూడలేకపోతున్నారు? ఒక్కసారి ప్రతి మనిషి అంతరాలను తడిమి చూసుకుంటే ప్రతి పురుషుడు తనను కన్నతల్లి, చెల్లిని జ్ఞప్తికి తెచ్చుకుంటే మహిళలకు వేధింపులు అన్నవి కొంతలో కొంతైనా తగ్గే అవకాశం ఉంది.

స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వారిలో ఝాన్సీ లక్ష్మీ బాయి, ప్రజాస్వామ్యబద్ధంగా దేశాన్ని ఏలిన ఇందిరాగాంధీ, మానవీయ విలువలకు మార్గదర్శకులుగా నిలిచిన మదర్ థెరిసా, అంతరిక్షంలోకి అడుగిడిన కల్పనా చావ్లా, ప్రధాన మంత్రి పదవినే త్యాగం చేసిన సోనియా, సాహిత్య, సారస్వత విలువలను చాటి చెప్పిన వారిలో అరుంధతీరాయ్ ఇలా ఒక్కరేమిటి, చెప్పుకుంటూ పోతే నవ సమాజం సమస్తం ఆడవాళ్లతోనే సాధ్యం అన్నది అక్షరాలా నిజమనిపిస్తోంది.

ఉ. 11.40

మహిళల గొప్పదనం గురించి యింతగా చెప్పుకుంటూ వున్నప్పటికీ అవమానాలు, వేధింపులు వారి జీవనగమనంలో ఒక భాగంగా వుంటూ వస్తున్నాయి. ఒక నాణేనికి బొమ్మ, బొరుసు వున్న విధంగా పూజనీయురాలుగా వున్న మహిళ వేధింపులకు కూడా గురి అవుతూ వుంది. మహిళలు, పురుషులు సమానులుగా ఈ సమాజం చూడలేకపోతోంది అనే విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇది పురుషులకు జన్మపరంగా వచ్చిన అహంకారమా? లేక సమాజపరంగా వచ్చిన కట్టుబాటా? ఈ విషయం గమనించవలసిన అవసరం వుంది. ఈ విషయాలను మరలా, మరలా ప్రస్తావించదలచుకోలేదు. కేవలం కొందరి పంతాలకు, పట్టింపులకు లోబడి మహిళలు ఎన్నో అవమానాలకు, అగచాట్లకు గురి అవుతున్నారు. అంతర్జాతీయ మహిళా

దినోత్సవాలు, మదర్స్ డే లు , యిలాంటివి ఎన్ని జరుపుకున్నా, సమాజంలోని పురుషులలో ' మహిళలు' కూడా తమతో సమానం అనే భావన, ఆ విధమైన మార్పు రావాలి. పురుషుల హృదయాంతరాళాలలో ఈ భావన ఉదయించని నాడు ఎన్ని మహిళా దినోత్సవాలు జరుపుకున్నా నిష్ప్రయోజనం . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీ లోకానికి మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మహిళలపై వేధింపులు జరిపే పరిస్థితి మారి , మహిళలు సైతం తమతో సమానం అనే భావన పురుషులలో కలగాలని, ఆ విధంగా ఆశీర్వదించవలసిందిగా సమాజాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి యల్. లలితకుమారి (పలమనేరు): ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలను తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలర్పిస్తున్నాను. ఈ సందర్భంగా మహిళ గురించి రెండు మాటలు చెప్పదలచుకున్నాను. మహిళ అంటే ఓర్పు, మహిళ అంటే నేర్పు, మహిళ అంటే సహనం, సంయమనం, ఆప్యాయత, ఆత్మీయత, ప్రేమ, పశ్చాత్తాపం, కారుణ్యం, కనికరం, అణకువ. ఈ గుణాలన్నింటి సమ్మేళనమే మహిళ. మానవ జాతి మనుగడకు ప్రాణం పోసేది మహిళ. అటువంటి మహిళ వేధింపులకు గురి అవుతోంది. అవమానాలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, వరకట్న చావులు, వేధింపులు, వ్యతిరేకతలు, అనుమానాలు, అజమాయిషీలు, వీటన్నింటికీ గురి అవుతున్న మహిళ సమాజంలో ఎంతగానో పీడింపబడుతోంది. బాల్యంలో, కౌమారంలో, యవ్వనంలో, వృద్ధాప్యంలో మహిళ ఎన్నో యిక్కట్లకు గురి అవుతోంది. బాలికలను బాల్యంలో బాల్య వివాహాలతో వేధిస్తున్నారు. బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రభుత్వానిది, చట్టానిది, న్యాయానిది. యుక్త వయసులో కొందరు మహిళలు స్వంత నిర్ణయాలు తీసుకుంటూ వుండగా, మరికొంతమంది తల్లితండ్రుల చాటు తనయలుగా వారి నీడన వుంటున్నారు. మరికొందరు యువతులు వయసు ప్రలోభాలకు గురి అవుతున్నారు. ఈనాడు కుటుంబపరంగా వేధింపులు, అజమాయిషీలు, అవమానాలు కలుగుతున్నా వాటన్నింటిని భరిస్తూ , బరితెగించకుండా ఒక ఆదర్శమూర్తిగా మహిళ తన స్థానాన్ని పదిలపరచుకుంటోంది. మహిళ అభిప్రాయానికి తగు విలువనిచ్చే విధంగా చట్టాలు, న్యాయం ఒక కవచంగా తయారై మహిళకు రక్షణ కల్పించాలి. కానీ నేటికీ మహిళకు తగు న్యాయం జరగకపోవడం విచారకరం . లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి ఈనాడు పోలీస్ స్టేషన్స్‌లో ఎన్ని కేసులు వున్నాయి? ఒక కేసు ఒక స్టేషన్‌లో నమోదైన తరువాత పత్రికల్లో, టివిల్లో ఆ కేసు వివరాలు చూస్తున్నాము. పూర్తి విచారణ చేసి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తున్నారా లేదా అనేది అనుమానంగా మిగులుతోంది. ఇవన్నీ వెలుగులోకి రావాలంటే చట్టాలు, న్యాయాలు మహిళల అభిప్రాయాలకు విలువనివ్వడమే కాకుండా తక్కువ సమయంలో యిన్వెస్టిగేషన్ చేసి , అత్యాచారాలు చేస్తున్న వారిని చట్టం తగు విధంగా శిక్షించినప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుంది. ఒక్కొక్క మండలానికి ఒక్క మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయవలసిందిగా మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట) : అధ్యక్షా, స్త్రీలకు, స్త్రీ జాతికి అనాది కాలం నుండి గౌరవం యిస్తూనే వున్నాము. దేవుళ్లను ఉదాహరణగా తీసుకుంటే బ్రహ్మదేవుడు తన తొడపై సరస్వతీ దేవిని కూర్చోబెట్టుకున్నాడు. విష్ణుమూర్తి తన హృదయంలో లక్ష్మీదేవిని కూర్చోబెట్టుకున్నాడు. శంకరుడు గంగమ్మను తన నెత్తిపై కూర్చోబెట్టుకున్నాడు. ఇంతకంటే ఉదాహరణలు ఏమి కావాలి? అంతే కాకుండా సీతాపతి, రమాపతి, రాధాకృష్ణుడు అంటూ తన పేరులో మొదటి భాగం మహిళలదే పెట్టుకున్నాడు పురుషుడు. ఈమధ్య యిదంతా చూసి ఒకామె నాతో ' మీ మగవారిది ఏమి వుంది? మొదటి నుండీ అన్నీ మేమే కనిబెడుతున్నాము. వైద్య రంగంలో అల్లోపతి అంటే ' అలో ' అనే ఆమె పతి, పతి అంటే భర్త, అల్లోపతి కనిపెట్టారు. ' హోమో ' అనే ఆమె పతి హోమియోపతి మందు కనిపెట్టాడు. ప్రతి దానిలో మేము వున్నాము' అంటూ చెప్పడం మొదలెట్టింది. ఇప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటికీ యిన్విటేషన్ యివ్వవలసి వస్తే శ్రీమతి అండ్ శ్రీ రాజశేఖర రెడ్డి అనే వ్రాస్తాము. శ్రీమతి అండ్ శ్రీ చంద్రబాబునాయుడు అనే వ్రాస్తాము. అందువల్ల ప్రతి అంశంలో మీకు ( మహిళలకు) గౌరవం యిస్తూనే వున్నాము. కాకపోతే దౌర్భాగ్యం ఏమంటే కొందరు సరిగా వినియోగించుకోవడం లేదు. చిన్న పాప కానివ్వండి, బాబు కానివ్వండి మొదట అమ్మ అనే అంటుంది. ఎవరైనా దెబ్బ తగిలితే ' అమ్మా' అంటారు. వేదాలలో కానీయండి, పురాణాలలో కానీయండి తండ్రికంటే

తల్లినే వంద రెట్లు ఎక్కువగా పూజింపమని అన్నారు. స్త్రీలను అగౌరవపరచడం అనేది లేదు. ఎవరో వేధవలు చేసిన దానికి పురుష జాతిని అంతటినీ చెడుగా భావించవలసిన అవసరం లేదు. ఈ మధ్య మీ మహిళలు చక్కగా పురోగమిస్తున్నారు. మిమ్ములను చూసి మేము భయపడుతున్నాము. కారణం వేరేమీ కాదు. మీ మహిళలు కుటుంబాన్ని గురించి ఆలోచించినంతగా పురుషులు ఆలోచించరు. సంసారం బాగుపడడంలో స్త్రీ పాత్ర ఎక్కువగా వుంటుంది. అందువల్లనే ప్రభుత్వం ఇళ్లు యిచ్చినా, భూమి యిచ్చినా, ఇళ్లకోసం భూమి పట్టాలు యిచ్చినా , రుణాలు యిచ్చినా మరేమిచ్చినా మహిళల పేరుతో యివ్వడానికి కారణం మహిళలు సంసారాన్ని పొదుపుగా నడిపించడమే. మీ మహిళలకు మంచి భవిష్యత్తు వుంది. మీరు భయపడవలసిన పని లేదు. మహిళలు యింకా పైకి రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): అధ్యక్షా, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సభ్యులు మాట్లాడుతూ నేటికీ మహిళలపై దౌర్జన్యం, అత్యాచారాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అది వాస్తవం . దీన్ని అరికట్టవలసిన అవసరం వుంది. పురుషోత్తమ రెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలోని మహిళలకు అన్నీ యిచ్చామని, యింక యివ్వవలసింది ఏమీ లేదని చెబుతున్నట్లుగా అర్థం అవుతోంది. కానీ వారికోసం చేయవలసింది యింకా చాలా వుంది. అధ్యక్షా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలపై దౌర్జన్యం, అత్యాచారాలు యింకా ఎక్కువ అయినాయి.

( ఇంటరప్షన్స్ )

ఈమధ్య విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం దగ్గరున్న తగపొద్దుపల్లి గ్రామంలో చిలకమ్మ అనే ఒక దళిత మహిళను పోలీస్ యస్ఐ అన్యాక్రాంతంగా పోలీస్ స్టేషనుకు తీసుకువెళ్లి లాఠీతో చితకబొడిస్తే మేము కలుగజేసుకొని ఆమెను ఆసుపత్రిలో అడ్మిట్ చేసి , ఆ యస్ఐ మీద కేసు పెడితే , నెల రోజులైనా ఆ యస్ఐ పైన యఫ్ఐఆర్ బుక్ చేయలేదు. ఈ నెల మూడవ తారీకు మాచవరంపాలెం లోని దళిత మహిళపై అక్కడి యస్ఐ, సిఐ దౌర్జన్యం చేస్తే , పోలీసు స్టేషన్‌లో కేసు పెడితే ఈరోజు వరకు యఫ్ఐఆర్ బుక్ చేయలేదు. ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి మహిళలకు అండదండలుగా వుండాలని తమ ద్వారా కోరుతున్నాను. మహిళలకు సమాన హక్కులు అని అంటున్నారు. పురుషులతో సమానంగా మహిళలకు అధికారం యివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సాలిడారిటీ కోసం ఒకటే నిమిషం మాట్లాడతాను. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సోదరీమణులందరికీ సి.పి.ఐ. (ఎం) పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఇందాక పెద్దలు పురుషోత్తమ రెడ్డి గారు, వారికి అనుభవం వుంది కాబట్టి అనేక విషయాలు చెప్పారు. మరి వారికున్నంత అనుభవం నాకు లేదాయె. అన్నం వండిన అమ్మ కాని, భార్య కాని అందరికీ పెట్టి, తినడానికి తనుకు ఏమీ లేకపోతే పస్తులుంటుంది. అక్కడ నుంచి వివక్షత ప్రారంభమవుతుంది. ఎట్లా చెప్పుకున్నప్పటికీ, ఎన్ని చెప్పుకున్నప్పటికీ, 99 శాతం మహిళలు వివక్షతకు గురవుతూనే వున్నారు. మా జానారెడ్డి గారు లేరు కాని, మేము సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ గురించి గత అసెంబ్లీ సమావేశాలలోనే మెన్షన్ చేసాము. మహిళా ఉద్యోగుల హెరాస్‌మెంట్‌కు సంబంధించిన కేసులను డిపార్ట్‌మెంటల్‌గా రెవ్యూ చేయాలని చెప్పినా ఎక్కడా జరగడం లేదు. పైగా, ఈ హెరాస్‌మెంట్ అనేది రోజు రోజుకు పెరిగిపోతోంది. దీనికి కారణాలు అనేకం వున్నాయి.

మరి సుప్రీం కోర్టు చెప్పిన రీతిలో రెవ్యూ చేయకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. ఈ విషయం గురించి ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో లేరు. ప్రభుత్వానికి తమరి ద్వారా మరొక సూచన చేయదలచుకున్నదేమిటంటే, స్కావెంజర్లకు సంబంధించి సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చిన నేపధ్యంలో గ్రామాలలో వున్న మరుగుదొడ్లను తీసి వేయిస్తున్నారు. మరి బహిర్భూమి లేక గ్రామాలలో వున్న మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అందువల్ల ' సులభ్ కాంప్లెక్స్ ' ల మాదిరిగా టాయిలెట్స్ కట్టించి ఇచ్చి, దాని మెయిన్టెనెన్స్ సంబంధిత గ్రామ పంచాయతీలకు ఇచ్చినట్లయితే బాగుంటుందని మా పార్టీ తరపున ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఇక్కడ ఒక తీర్మానం చేసి పంపించాము. మరి పార్లమెంట్‌లో ఆ బిల్లును పాస్ చేసినట్లయితే 33 శాతం మంది అక్కలూ, అమ్మలూ ఇక్కడకు రావడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే మహిళలకు సంబంధించిన హక్కులు అణగదొక్కబడుతున్నాయని పాలక పక్ష సభ్యులే చెబుతున్నారు. అందరూ శ్రీవైష్ణవులే మరి బుట్టలో వున్న రొయ్యలు ఎట్లా మాయమయ్యాయని అన్నట్లుగా ప్రభుత్వం మహిళా సాధికారత కొరకు, వారి హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేయాలని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మా సి.పి.ఐ. పార్టీ తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేస్తున్నాను. ప్రత్యేకంగా మహిళలు జనాభాలో సగభాగం మంది వున్నారు. గతంలో సమాజంలో వుండే ఆచార సాంప్రదాయాల మేరకు మహిళలు వివక్షతకు గురైన మాట వాస్తవం. అటు తరువాత సమాజంలో చోటు చేసుకున్న అనేకమైన మార్పుల దృష్ట్యా, చట్ట సభలలో వారికి ప్రవేశం వచ్చిన తరువాత ఇంకా అనేకమైన మార్పులు వచ్చాయి. ఇంకా ఎక్కడో గత కాలపు వాసనలు, కొన్ని నీలి నీడలు పట్టి పీడిస్తున్నాయి. ఇంకా కొందరు మహిళలు వరకట్నపు వేధింపులకు గురవుతున్నారు.

మన సమాజంలో వచ్చిన మార్పుల మూలంగా, స్వశక్తి సంఘాలు వచ్చిన తరువాత, చైతన్యం వచ్చింది. ఇంకా మహిళలలో చైతన్యం బాగా రావాలని నేను పూర్తిగా అభిప్రాయపడుతున్నాను. అట్లాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మన శాసన సభలో తీర్మానం చేసి పంపించాము, అది పార్లమెంట్‌లో వస్తుందని అనుకున్నాము కాని ఇంకా రాలేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, పార్లమెంట్‌లో చట్టం త్వరగా తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.విజయరామారావు : స్పీకర్ సర్, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా యావత్ మహిళా లోకాన్ని మా పార్టీ తరపున అభినందిస్తున్నాను. ఈ అంశం పైన పెద్దలు చాలా మంది మాట్లాడారు. మన పురాణాలలో, వేదాలలో, హిందూ మత సాంప్రదాయాల ప్రకారంగా, మహిళలకు గౌరవం సరియైన స్థాయిలో, అపారంగా దొరికింది, ఎన్నడూ కూడా వారికి గౌరవం లభించకుండా పోలేదని, కొన్ని సందర్భాలలో దుర్వినియోగాలు కూడా జరిగాయని పెద్దలు మాట్లాడారు. మన హిందూ సాంప్రదాయాలలో, గ్రంధాలలో, వేదాలలో అనేక సందర్భాలలో సమానమైన కీర్తి ప్రతిష్టలు, గౌరవం ప్రతిపాదించబడి, వాస్తవంగా క్షేత్ర స్థాయికి వెళ్లేసరికి అట్లా జరగలేదు.

నిరంతరంగా, నిర్విరామంగా శతాబ్దాల నుంచి బడుగు, పేద వర్గాలకు చెందిన మహిళలు దోపిడీకి గురయ్యారు, వివక్షకు గురయ్యారు. కాబట్టే ఈ రోజు పురుషులతో పోల్చి చూస్తే, మహిళలకు చట్ట సభలలో సమానమైన హక్కులు కావాలంటున్నారు. ప్రభుత్వ సంస్థలలో రిజర్వేషన్లు కావాలని అంటున్నారు. అయితే మహిళలు, వారు కోరుకుంటున్న విధంగా హక్కులను

పొందాలంటే, ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన పటిష్టమైన విద్యను అందించవలసిన అవసరం వుంది. వారికి సరియైన విద్యను అందించకపోయినట్లయితే, రాబోయే కాలంలో మహిళలు ఒక ఆరోగ్యవంతమైన, మంచి సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కాలేరు. ఒక వైపున ప్రపంచీకరణ, మరొక ప్రక్క సంస్కరణలు జరుగుతున్నాయి. గ్లోబలైజేషన్ కూడా జరుగుతోంది. మరి ఇప్పుడు ప్రభుత్వ పక్షంగా పటిష్టవంతమైన, నాణ్యమైన విద్యను మహిళలకు అందించవలసిన అవసరం ఎంతైనా వుంది.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీమతి పి. సుజాత (ఆచంట) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాట్లాడేందుకు మాకు అవకాశాన్ని కల్పించినందుకు తమకు కృతజ్ఞతలు. ఈ రోజు ఏ విధంగా మాట్లాడేందుకు అవకాశాన్ని కల్పించారో, అదే విధంగా ప్రతి రోజూ కూడా మాట్లాడేందుకు మాకు అవకాశం కల్పించాలని తమను కోరుతున్నాను.

మన పెద్దలు ' యత్ర నార్యస్తు పూజ్యంతు ' అన్నట్లుగా ఎక్కడైతే స్త్రీ పూజించబడుతుందో, అక్కడ శుభాలు జరుగుతాయి. ఎక్కడైతే మహిళలు పూజించబడరో, అక్కడ అశుభాలే జరుగుతాయని మన పురాణాలు కూడా చెబుతున్నాయి. ఆనాడు గౌరవనీయులు, స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు మహిళలకు మంచి ప్రాధాన్యతనిచ్చి, అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించడంతోపాటు మహిళలకు ఆర్థిక స్వావలంబన వుండాలని ప్రతిపాదించడం, మహిళలకు స్థానిక సంస్థలలో 30 శాతం రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. నేడు చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందంటే, దానికి కారణం ఆ రోజు స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు కలలు కన్నది ఈ రోజు సాకారమయ్యే దిశగా మనం పయనిస్తున్నామని చెప్పవచ్చు.

విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనావకాశాలలో మహిళలకు 33 శాతం బదులుగా, 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతున్నాను. గిరిజనులలో అయితే వారి జీవన విధానం చాలా దుర్భరమైన పరిస్థితులలో వుండి, వారు తమ ఇళ్లల్లో జన్మిస్తున్న పసిపిల్లలను, మరీ ముఖ్యంగా ఆడ శిశువులను విక్రయించుకుంటున్నారు. కంచే చేను మేసిన విధంగా అన్యాయాలను అరికట్టి అణగారిన వర్గాల వారికి ఆలంబనగా వుండాల్సిన అధికారులే, విదేశాలకు పసిపిల్లలను విక్రయించుకునే వారికి కొమ్ము కాసిన సందర్భాలు కూడా వున్నాయి. అట్లాగే గిరిజనులలో అవగాహనా రాహిత్యం వల్ల ఆడ శిశువు జన్మిస్తే, వారిని పోషించే శక్తి లేక, పెద్దయిన తరువాత వివాహం జరిపించలేక ఆ శిశువును చంపివేసేవారు. ఎంత గొప్పవారైనా వారి చిన్న తనంలో అమ్మ వడిలో బుడిబుడి రాగాలు నేర్చుకుంటారు. అమ్మ వడిలో వుండే మాధుర్యం ఈ ప్రపంచంలో ఎక్కడా లేదు.

మహిళ ఒక వ్యక్తిగా మాత్రమే కాకుండా ఒక తల్లిగా, భార్యగా, చెల్లిగా, అక్కగా ఇంట్లో అందరికీ కూడా ఒక సమానమైన వ్యక్తిగా ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతోంది. మహిళా లోకం ఎంత ఎదిగింది అంటే మహిళలు ఈనాడు అన్ని రంగాలలో చాలా ముందున్నారు. వారు వ్యవసాయం చేస్తున్నారు, అధికారులుగా పని చేస్తున్నారు, పారిశ్రామిక నేత్తలుగా వుంటున్నారు, పోలీసు శాఖలో పని చేస్తున్నారు, ఆర్మీలో పని చేస్తున్నారు, డాక్టర్లుగా, లాయర్లుగా, జర్నలిస్టులుగా, రాజకీయ నాయకులుగా, దేశాన్నే పాలించే వ్యక్తులుగా ఈనాడు మహిళ ఎదిగింది. అయినప్పటికీ మహిళా లోకం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. మహిళల అభివృద్ధికి పాటు పడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

మ.12.00

అదే విధంగా మహిళా పోలీసు స్టేషన్సును ఇవ్వడం లేదు, మహిళా కానిస్టేబుల్సును నియమించడం లేదు. వాటిని ఏర్పాటు చేయాలని మహిళా కోర్టులను ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. సునీత (గోపాలపురం) : అధ్యక్షా, అనాది నుంచి స్త్రీలకు మన భారతదేశంలో ఎనలేని గౌరవం ఇస్తున్నారు. స్త్రీని శక్తి స్వరూపిణి, దైవ స్వరూపిణి అని కూడా కొనియాడేరు. కాని ఈనాడు రాష్ట్రంలో అశ్లీల సాహిత్యం, సినిమాలు, ప్రకటనలు పోస్టర్లు వాటన్నిటి ప్రభావం పిల్లలు, యువతరం మీద ఎంతగా ఉందంటే వీళ్లల్లో మంచి, చెడు విచక్షణా జ్ఞానం రానురాను నశించిపోతోంది. స్త్రీ విలువలు గౌరవం సమాజంలో దిగజారిపోతున్నాయి. ఇప్పటికీ స్త్రీ హోదా తక్కువ స్థాయిలోఉన్న ఈ సమాజంలో అశ్లీలత ఇలాగే కొనసాగితే ముందు ముందు స్త్రీ భవిష్యత్తు ఎలా ఉంటుందో సంఘంలో. కుటుంబంలో ఆమె స్థానం ఏమిటో, జనాభాలో సగ భాగమైన స్త్రీ జాతి మానసికంగా అంతరించిపోతే, సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల వైపు, పెరుగుతున్న సమస్యలు, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హింస వైపు దృష్టి సారించకుండా మీడియా ప్రసారాలు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయి. సెన్సారు బోర్డు అనుమతి రాకుండానే చిత్రాలకు సంబంధించి పోస్టర్లు వస్తున్నాయి. సిడిలు, పోస్టర్లు, ట్రైలర్లు లాంటి వాటిని ఆ విధంగా రాకుండా చూడాలి.

అధ్యక్షా, ప్రకటనలలో మహిళల శరీరాలను అనవసరంగా చూపడం, మహిళలకు సంబంధం లేని ఉత్పత్తులను, పురుషులకు సంబంధించిన ఉత్పత్తులను ప్రచారం చేయడానికి మహిళలను వినియోగించడం, మహిళల శరీరంలోని కొన్ని భాగాలపైనే ఎక్కువ ఫోకస్ చేయడం నిలిపివేయాలి. ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలలో సైతం జరిగే సంఘటనలు వెంటనే ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు ప్రజల జీవన విధానాలను, వారి సమస్యలను తెలుసుకోడానికి నేడు మీడియా కీలకంగా మారింది. కాని నేడు అత్యాచారం జరిగింది, అది పసి పిల్లల పైన, లేకపోతే మైనర్ బాలికపైన, వృద్ధ మహిళ పైన అంటే, అది ఎందుకు జరుగుతోంది. వాస్తవంలోకి తీసుకువస్తే ఆ నేరం చేసిన వ్యక్తి ఎలా ప్రేరేపించబడి ఈ ఘోరం చేశాడో, మరి అటువంటి సమయంలో ఆ వ్యక్తికి శిక్ష కూడా అన్ని శిక్షల కంటే ఎక్కువగా దొంగతనం, హత్య కంటే ఎక్కువ శిక్ష పడేలా చూసినట్లయితే ఇటువంటి నేరాలు తగ్గే సూచనలున్నాయి. సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల వైపు, పెరుగుతున్న సమస్యలు, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హింస వైపు దృష్టి సారించి ప్రభుత్వ విషయంలో చట్ట బద్ధమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించాలి. నేడు స్త్రీ దేశాన్ని సమాజాన్ని శాసించే స్థితికి, స్థాయికి ఎదిగింది. స్త్రీ ఆత్మవిశ్వాసం దెబ్బ తీయకుండా వుంటే అప్పుడే సమాజంలో ప్రగతి, అభివృద్ధి వుంటుంది.

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ రోజు ప్రపంచం అంతా కూడా మహిళా దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకుంటోంది. మనం మన రాష్ట్రంలో ఈ ఉత్సవాన్ని కేవలం ఏదో వేడుకగానో, సంబరంగానో కాకుండా అర్థవంతంగా జరుపుకోవాలని తమ ద్వారా సభను కోరుతున్నాను. అందరూ అంగీకరించిన మాట, మాతృదేవోభవ అని. తర్వాత పితృదేవో భవ. ఆ తర్వాత ఆచార్య దేవోభవ. మహిళలకు పురాణాల కాలం నుంచి కూడా గౌరవం ఇస్తున్నాము. కాని మనం మహిళలను కూడా సమాన స్థాయికి తీసుకురావడానికి తెచ్చే ప్రయత్నాలు ఇంకా చేయాలని అంగీకరిస్తున్నాను. ముఖ్యంగా మహిళలకు గాని, పురుషులకు గాని అభ్యున్నతి చెందాలంటే విద్య బాగా లభ్యం కావాలి. మహిళాదినోత్సవం గాని, జనాభా దినోత్సవం గాని జరుపుకోవడంలో గల నిగూఢమైన ఆలోచన ఏమిటంటే, ఈ ఉత్సవాలు జరుపుకునేటప్పుడు గతంలో జరిగిన కృషి, వాటి ఫలితాలు బేరీజు వేసుకుని, వచ్చే 2007 మార్చి 8వ తేదీన మరల ఈ ఉత్సవం జరుపుకునేనాటికి ఈ సంవత్సర కాలంలో ఏమాత్రం అధికంగా తోడ్పా టును ఇవ్వగలిగాము అనే అంచనా వేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన ఆంధ్రదేశంలోని మహిళ లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు బాగా అభ్యున్నతి చెందాలని వారి ద్వారా కుటుంబాలన్నీ విలాసవంతమై విలసిల్లాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మళ్లీ మరొక సారి సభ తరపున మహిళ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, tea break for 10 minutes.

(Then the House adjourned at 12.06 )

(సభ టీ విరామానంతరం ఉదయం 11.26 ని.లకు తిరిగి సమావేశమయింది )
(అధ్యక్షస్థానంలో గౌ.సభాపతి ఉన్నారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు నిర్ణయించిన ప్రకారం We will take up the discussion. మహిళా సభ్యురాళ్లతో మ్యాగ్జిమం మాట్లాడించడానికి ప్రయత్నం చేశాను. అయినా కొంత మంది సభ్యురాళ్లు మిగిలిపోయారు. ఉమెన్ వెల్ఫేర్ డిమాండ్స్‌పై చర్చ జరిపే సందర్భంలో తప్పకుండా వారు ఎక్కువ సేపు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. దయచేసి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. I have mentioned to this august House that it will take up the discussion. Now, let the House take up the discussion as decided in the morning.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, తమరు చెప్పినట్లు స్టైట్ అవే డిస్కషన్ చేద్దాము. ఒక్క నిమిషం సమయం కోరుతున్నాను. నిన్న కాశీలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనను ఖండిస్తూ మన సభ తీర్మానం చేయడం గౌరవ ప్రదంగా ఉంటుంది ముఖ్యమంత్రి గారు ఆ తీర్మానాన్ని చేస్తారు.

## తీర్మానము

### ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలోని ప్రార్థనా స్థలాలపై సంఘ విద్రోహ శక్తుల దాడి గురించి

MR.SPEAKER : Yes, let the House take up the resolution.

( The copies of the resolution then distributed in the House)

శ్రీ నాయని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, స్టేట్‌మెంట్ ప్రతులు తెలుగులో రాలేదు.

శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- స్టేట్మెంట్ తెలుగులో రాలేదని అంటే... రేలేదన్న ఇస్యూ మాకు తెలుసు. తెలుగు ట్రాన్స్‌లేషన్‌కి టైమ్ లేదు. ఈ రోజే స్టేట్మెంట్ పెట్టాల్సి ఉంది కాబట్టి ఇంగ్లీష్ లో పెడుతున్నాము. In due course of time, they will come.

అధ్యక్షా, నిన్న కాశీ లో జరిగిన దుర్ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించవలసింది. ఏ కారణం లేకుండా పూర్తిగా, అమాయకులపైన సామాన్య ప్రజలపైన తీవ్రవాదులు ఇటువంటి హింసాత్మక చర్యలు చేపట్టడం, ఏ మాత్రం సభ్యసమాజం ఒప్పుకోకుడదు. ప్రతి ఒక్కరూ చాలా గట్టిగా ఖండించాల్సి ఉంది.

మ. 12.30

ముఖ్యంగా అధ్యక్షా, హిందువులను మహమ్మదీయులపైనా, మహమ్మదీయులను హిందువులపైనా రెచ్చగొట్టే కార్యక్రమాలను ఏ ఒక్కరు చేసినా, దాని వల్ల భారతదేశం వంటి దేశంలో అన్ని మతాల వాళ్లమూ, అన్ని కులాల వారము కూడా ఉన్నాం కాబట్టి మనం అందరం సమరస భావంతో సమైక్యంగా ఉండాలి. అందుకు కారణం మనది సెక్యులర్ దేశం . దానినే మూల సిద్ధాంతంగా చేసుకుని పరిఢవిల్లుతున్న దేశం మనది. ఇటువంటి పరిస్థితులలో ఏ ఒక్క చోట ఇలాంటి సంఘటన జరిగినా ఇది సభ్య సమాజం అంతా ఖండించవలసిందే.

ముఖ్యంగా వారణాసి హిందువులకు పవిత్రమైన ప్రదేశం . అటువంటి చోట నిన్న ఈ సంఘటన జరిగింది. ప్రత్యేకంగా మంగళవారం అని హనుమాన్ దేవాలయంలో బాగా ఎక్కువగా భక్తులు గుమిగూడుతారు. దైవ ప్రార్థనలు చేయడానికి వారంతా వస్తారని అందరికీ తెలుసు. కేవలం హనుమాన్ దేవాలయాన్ని గురిచేసి వారు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దానిని మనం అందరం గర్హించాలి. నిజానికి వారి ప్రధానోద్దేశ్యం ఒక హిందూ దేవాలయం పైన తీవ్రవాదుల యొక్క దాడి జరిగితే దాని మూలంగా ఇదేదో సామాన్య ప్రజలు, ముస్లిం వర్గానికి చెందిన వారు చేసారని, లేకపోతే మరో వర్గానికి చెందిన వారు చేశారని హిందువులు , హిందువులే చేశారని మరొకరు , వారంటూ, వీరు అంటూ ఒకరిని ఒకరు రెచ్చగొట్టుకునే విధంగా , వారందరి చెడును కోరే విధంగా రెండో వర్గం వారు తప్పించుకోవాలన్న విధంగా ఈ కార్యక్రమం చేశారు. ఆ విధంగా వివిధ వర్గాల, కులాల వారు భావించాలని వారు అలా చేశారు. అలాంటి వారందరిపైన ప్రివెంటివ్ మెజర్సు తీసుకోవాలని , హిందువులు, మహమ్మదీయులు అని కాదు, అన్ని కులాలు, మతాలకు, వర్గాలకు సంబంధించిన వారు పరస్పరం తగువులు పడితే చూసి సంతోషించాలని తీవ్రవాదులు ఆరాటపడుతున్నారు. అందుకే ఇలాంటి సంఘటనలు సృష్టించారు. నిజంగా భారత దేశంలో ఉన్న అన్ని మతాలకు, అన్ని కులాలకు సంబంధించిన వారంతా కూడా సమరస భావంతో చరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మనలోని గొప్పతనమే యూనిటీ అండ్ డైవర్సిటీ. ఏ మతానికి సంబంధించిన వారైనా సరే అందుకోసం స్వేచ్ఛాయుత వాతావరణంలో బ్రతకాలి. ఆ విధంగా బ్రతికేందుకు పిల్లలకు మంచి అవకాశాలు ఉండే విధంగా మనం ప్రయత్నం చేయాల్సి ఉంది. అటువంటి పరిస్థితులను మనం కల్పించాలి. అందుకే మనం కుల మతాలను రెచ్చ గొట్టే విధంగా ఉండే కార్యక్రమాలను తీవ్రంగా ఖండించాలి. నా అభిప్రాయం ఎక్కడా కూడా కులం, మతం అనే ప్రాతిపదిక ఉండ కూడదు. ప్రతి ఒక్కరు కూడా అటువంటి వాటిని అధిగమించే విధంగా , ఈ విధమైన సంఘటనలను పూర్తిగా ఖండిద్దాము. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదు. దొంగ చాటు దెబ్బల వల్ల ఏ ఒక్కరూ బాగు పడే అవకాశం లేదు. కేవలం ఒకరిని ఒకరు రెచ్చగొట్టుకునే విధంగా ఈ విధమైన కార్యక్రమాలు సాగించడాన్ని సభ్య సమాజం పూర్తిగా ఖండిస్తుంది. మొత్తం భారత దేశం, ప్రపంచం అంతా తెలుసుకునేట్లుగా నేను ఒక రెజల్యూషన్ చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నాను. ఆ రెజల్యూషన్‌ను నేను మీ అనుమతితో చదువుతాను.

" నిన్న 20 మంది అమాయకులైన ప్రజలు మరణించారు. వారందరి పట్ల నా సంపూర్ణ సానుభూతిని మనం చూపించాలి. వారి కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని నేను తెలియజేస్తున్నాను. దానితోబాటు ఆ సంఘటనలో 50 మంది క్షత గాత్రులు అయ్యారని వార్తా పత్రికల ద్వారా మనం చూస్తున్నాము. వారందరికీ మనం మన సానుభూతి చూపవలసిన అవసరం ఉంది. నేను ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడతాను. దయచేసి సభ్యులందరూ కూడా దీనిని ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

" ఉత్తర ప్రదేశ్‌లో వారణాసి అతి పవిత్రమైన ప్రదేశం . నిన్నటి రోజు సంఘ విద్రోహ, ఉన్మాద శక్తులు మత సామరస్యానికి భంగం కలిగిస్తూ, అశాంతిని కలిగిస్తూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఆ పవిత్ర ప్రదేశంలో దేవాలయంలోను, ఇతర స్థలాలపైనా దాడి చేసి, ఉద్రిక్త పరిస్థితులను సృష్టించారు. ఈ దేశ మనుషుల మనోభావాలను గాయపరచారు. ఈ అసాంఘిక దుశ్చర్యలతో అనేక మంది చనిపోయారు. ఎంతో మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రజాస్వామిక దేశంగా , సెక్యులర్ దేశంగా ఉన్న భారత దేశంలో ఇలాంటి దుస్సంఘటలను ఎవరమూ సహించలేము, క్షమించ లేము. అందువల్ల ఈ శాసన సభలో ఈ సంఘటనను అందరం ఖండిస్తూ, ఈ ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మీరందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఈ తీర్మానం ప్రవేశ పెడుతున్నాను.

ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసి పవిత్ర దేవాలయం మరియు ఇతర స్థలాలలో బాంబు పేలుళ్లతో దాడి చేసి కోట్లాది భారతీయుల మనోభావాలను గాయపరుస్తూ, దేశంలో మత సామరస్యానికి భంగపరస్తూ అనేక మంది ప్రాణాలకు హాని కలిగిస్తూ , ఎందరినో గాయపరచి, అక్కడ ఉద్రిక్త పరిస్థితులను , అశాంతిని సృష్టించాలని తలపడిని సంఘ విద్రోహక శక్తుల ఈ సంఘటన పట్ల ఈ సభ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సభ తన తీవ్ర సాను భూతిని సంఘటనలో చనిపోయిన, గాయపడిన వారిపట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ , వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాను. థాంక్స్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, ఏది అయితే కాశీలో జరిగిన సంఘటన ఉందో, ఆ సంఘటన ముఖ్యంగా హిందువుల దేవాలయాలపై , ఇతర స్థలాలపైన , అక్కడ రైల్వే స్టేషను పైనా కూడా బాంబు దాడి చేయడం జరిగింది. హిందువుల దేవాలయంలో బాంబు పేలుడు జరగడం , అదే విధంగా ఆ బాంబు పేలుడులో 20 మంది చనిపోవడం , 50 మంది గాయపడటం జరిగింది. ఈ సంఘటనను మనం అందరం తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది.

భారత దేశం ఒక సెక్యులర్ దేశం . ఆ దేశంలో ఇలాంటి మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలను మనం అందరం సమైక్యంగా ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనిని తెలుగుదేశం పార్టీ చాలా తీవ్రంగా ఖండిస్తున్నదని, గర్హిస్తున్నదని తెలియజేస్తున్నాను. అదృష్టం ఏమిటంటే ఇంకా అక్కడ 4 బాంబులు ఉన్నాయని తెలిసింది. అవి కూడా పేలి ఉంటే ఇంకా చాలా మంది చనిపోయి ఉండే వారు. అదృష్టవశాత్తు మనం ఆ ప్రమాదం నుంచి తప్పించుకున్నాము. ఈ దేశంలో మనందరం కూడా హిందువులు, ముస్లిములం అందరం కలసి ఉండవలసిన అవసరం ఉంది. కొంత మంది ఈ మత సామరస్యానికి విఘాతం కలిగిస్తూ, వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా నేడు ఈ తీవ్రవాదులు ప్రవర్తిస్తున్నారు. వారిని , వారి చర్యలను నేను వ్యతిరేకిస్తున్నాను. ఇటువంటి విద్రోహక శక్తుల పట్ల మా వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాను. ఈ సంఘటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు, ఇంకా ఇంటెలిజెన్సు యాక్టివిటీస్‌ను ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి. ఇటువంటి రూమర్స్ వచ్చినప్పుడు ఇంకా కొంత మంది రెచ్చగొట్టే ప్రయత్నాలు, పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి అలాంటి పరిస్థితులలో రాజకీయ పార్టీలు, మతాలు, కులాలు, ప్రాంతాల అన్నిటికీ అతీతంగా అందరం కలసి ఉండాలి. ఒకరిని ఒకరు రెచ్చగొట్టుకో కూడదు. ఈ సందర్భంలో కుల, మత విద్వేషాలు పెరిగే అవకాశం, వయలెన్సు పెరిగే అవకాశం ఉంటుంది. ఈ రోజు ఏ పాపం చేయని, అమాయకులైన ప్రజలు, ఎవరికీ హాని చేయని వ్యక్తులు

బాగా దెబ్బలు తిన్నారు. కొందరు చనిపోవడం జరిగింది. ఇది చాలా దారుణం, బాధాకరమైన విషయం . దీనిని నేను, మా పార్టీ వారం అందరం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రపంచంలోని అన్ని దేశాలలో, ఇటువంటి సంఘటనల మూలంగా మత, కుల విద్వేషాలు పెరుగుతున్నాయి. దీని మూలంగా వయలేషన్ పెరిగే పరిస్థితి ఉంది. ఈ విధంగా ఉండటం కరెక్టు కాదు. కాబట్టి మనందరం ఒకరిని ఒకరు రెచ్చగొట్టుకునే విధంగా కాకుండా సమిష్టిగా ఉండే విధంగా పిల్లలలో చిన్నప్పటి నుంచే ప్రేరేపణ చేయాలి. అటువంటి పుస్తకాలు పిల్లలతో చదివించాలి. పిల్లలకు టీచ్ చేయించాలన్నది నా అభిప్రాయం . అందువల్ల ఒకరినొకరు రెచ్చగొట్టుకునే విధంగా కాకుండా, అందరూ ఒకరితో ఒకరు సంయమనం పాటించే విధంగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. అలాగే లా అండ్ ఆర్డర్ మెయిన్టైయిన్ చేయాలి. ఇంటెలిజెన్సు ను ఇంకా యాక్టివేట్ చేయాలి. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ విధంగా డీల్ చేయాలో, అవి జరగకుండా అప్రమత్తంగా ఎలా ఉండాలన్న విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆ విధంగా ఉంటారని ఆశిస్తూ, ఈ సంఘటనలో ఎవరైతే చనిపోయారో వారి అందరి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతున్నాను. అలాగే గాయపడిన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ, వారికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.
మ.12.40

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, సభా నాయకులు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను. నిన్న జరిగిన సంఘటన దేశంలో ఉన్న కొంతమంది మతవ్యతిరేక శక్తుల చర్య ఇది. మన భారతదేశం మత రహిత, కుల రహిత సెక్యులర్ వ్యవస్థ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరూ కూడా అవలంబించిన ఈ వ్యవస్థలో ఇంకా కొంతమంది మత వ్యతిరేకశక్తులు, ఫండమెంటలిస్టు లు మెజారిటీ ప్రజల అభిప్రాయాలను గాయపర్చే విధంగా నిన్న జరిగిన సంఘటన చాలా విచారించ తగ్గ విషయం . కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం వరకు అప్రమత్తంగా వుండి ఇలాంటి మత వ్యతిరేకశక్తులను ఎప్పటికప్పుడు కంటకనిపెడుతూ వారిని నిర్దాక్షిణ్యాంగా వేరు చేయవలసిన అవసరం వున్నది. భవిష్యత్తులో ఇంకా ఈ దేశంలో మత రహిత కుల రహిత స్థాపన కొరకు అన్ని రాజకీయ పార్టీలు దేశంలో ఉన్న సామాజిక సంస్థలు చురుకుగా అంకిత భావంగా పనిచేయవలసిన అవసరం వున్నది. నిన్న జరిగిన సంఘటన దేశంలో ఉన్న పౌరులందరికి చాటిచెబుతుంది. రాబోయే కాలంలో మతానికి కులానికి అతీతంగా మన దేశంలో సామాజిక వ్యవస్థని ఏర్పాటు చేసుకుంటే తప్ప ఇలాంటి దుర్ఘటనలకు నివారించలేమని మీ ద్వారా మనవిచేస్తూ నిన్న చనిపోయిన కుటుంబాలకు వారి సభ్యులకు తీవ్రమైన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపర్చూ దీనికి సంబంధించి వారణాసిలో నిన్న జరిగిన వంటి సంఘటన చాలా ప్రాంతాలలో బాంబే ప్రేలుళ్లు కాని గోధ్రా సంఘటనలు జరుగుతున్నాయి. మా ఆందోళన అల్లా ప్రభుత్వాలకు సంబంధించి వాటి పూర్వపరాలుఆలోచించి వీటిని నిరోధించడానికి కావలసినటువంటి అన్ని చర్యలు తీసుకోకపోవడంవల్ల ఇవి పెరిగిపోతున్నాయి. సాధ్యమైనంతవరకు ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి వీటిని అరికట్టవలసిన అవసరం వున్నది. మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యాంగం మనది . దురదృష్టం అందరం లౌకిక పదాన్ని వాడుకున్నప్పటికి కూడా దీనిని మనం రక్షించలేకపోవడం ఒకవైపు నుంచి హిందూ దేవాలయాలు, ముస్లీం దేవాలయాలు, సంబంధం లేని వాళ్లు, వీళ్ల మతాల మధ్యన చిచ్చు పెట్టడం కోసం వాళ్ల పబ్బం గడుపుకోవడం కోసం దీని వెనుకాల అంతర్జాతీయంగా దుర్మార్గమైన శక్తులు ఉన్నటువంటి దాఖలాలు కూడా ఉన్నాయి.ఈ రకమైన పరిస్థితిని ఖచ్చితంగా పాలకులు ఎండకట్టి వీటిని అణిచి వేయవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దీనిని సాకుగా తీసుకొని మైనారిటీస్‌ను హింసించే ప్రకారంగా మరొకరిని ఎదో పద్దతిలో ఇబ్బంది పెట్టే ప్రకారంగా పోతున్నటువంటి పరిస్థితి కూడా వున్నది. ఏదో ఒకరిని పెట్టాలని కదా? అటువైపు నుంచి కాకుండా వాస్తవంగా ఏమి జరిగింది . హిందూ మతానికి సంబంధించి కాని ఇతర మతాలకు సంబంధించిన దేవాలయాల మీద దాడులు చేయడంవల్ల వచ్చేది ఏమిటి? వాటికి సంబంధించిన ఏజెన్సీలు, మొత్తం రూట్సును బయటకు

తీయడంలో మాత్రమే తగిన విధంగా లేకపోవడమే ఇది మాటిమాటికి పెచ్చరిల్లుతున్నటువంటి పరిస్థితి వున్నది . ఈ రకమైన అలజడి రావడంవల్ల జరుగుతున్నది ఏమిటి? కొంతమంది పబ్బం గడుస్తుంది. ఆ రకంగా పబ్బం గడుపుకోవడం కోసం కూడా ఈ పనులు చేస్తున్నటువంటి పరిస్థితి మనం చాలా రకాలుగా చూస్తున్నాము. చేతుల కాలిన తరువాత ఆకులు పట్టుకొనే దాని కంటే అంతకుముందే మన ప్రయత్నం వుంటే బాగుంటుంది అనేది అవసరం . ప్రభుత్వాలు ఆ రకంగా వ్యవహరించవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నిన్న జరిగినటువంటి సంఘటనలు సంబంధించి చనిపోయినటువంటి మృతులందరికి సిపిఐ (ఎం) పార్టీ ప్రగాడ మా సంతాపాన్ని తెలియచేస్తూ ఆ కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశెపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నిన్న వారణాసిలో జరిగిన సంఘటన ఒక పవిత్ర స్థలంలో జరిగిన సంఘటన తీవ్ర ద్రిగ్బాంతికి గురిచేస్తుంది. ఒక రకంగా భయభ్రాంతులను చేస్తుంది అనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను. 20 మంది మరణించడం, 50 మంది గాయాలుపాలుకావడం అనేది ఒక మనోవేదనకు గురిచేస్తున్నది. అమాయకులు అయినటువంటి వాళ్లు ఒకసారి బాంబు పేలుళ్లవల్ల వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. ఒక రకంగా మన ప్రాణాలకు రక్షణ కరువు అవుతున్న పరిస్థితులు ఎదురౌతున్నాయి. అమాయకులు బలికొన్న సంఘ విద్రోహుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి ఘటనలు జరగకుండా మరింత కఠినంగా మనం వ్యవహరించాల్సిన అవసరం వుందని ఈ సందర్భంగా మేము అభిప్రాయపడుతున్నాము. గతంలో అనేక సంఘటనలు జరుగుతూవచ్చాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి. మనం కూడా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొనే దాని కంటే ముందే జాగ్రర్తలు తీసుకొని సంఘ విద్రోహులను పేరివేసే పరిస్థితి తీసుకుంటే బాగుంటుంది అనే అభిప్రాయపడుతున్నాము. మన రాజ్యాంగం చె బుతున్నది మతాలకు అతీతమైనటువంటిది నిజంగా లౌకిక వ్యవస్థను నిర్మించుకున్న దేశం, ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం నేను అభిప్రాయపడుతూప్రధానంగా చనిపోయిన కుటుంబాలకు మా సిపిఐ పార్టీ వైపున ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبر الدین اویسی۔ (MR. AKBARUDDIN OWAISI) ہندوستان ایک گلدستہ ہے ۔ یہاں پر کئی مذاہب کے ماننے والے لوگ رہتے ہیں۔ ہندوستان میں ہندو، مسلمان، سکھ ، عیسائی اور دیگر مذاہب کے ماننے والے رہتے ہیں اور اُن کو اپنے، اپنے مذاہب اور عقائد پر عمل پیرا ہونے کی آزادی حاصل ہے ۔ اس گلدستہ میں چند عناصر کی جانب سے انتشار اور عدم استحکام پیدا کرنے کی کوشش کی جارہی ہے ۔ ہم سب ملکر ہندوستان میں دہشت گردی کے خلاف مذمت کرتے ہیں اور عبادت گاہوں پر جو حملے کئے جارہے ہیں اُس کے خلاف بھی مذمت کرتے ہیں ۔ کل وارناسی کنٹونمنٹ علاقہ ریلوے اسٹیشن پر اور مندر پر جو بم دھماکے ہوئے ہم اس کی مذمت کرتے ہیں ۔ جمہوریت میں دہشت گردی کیلئے کوئی جگہ نہیں اور اس کی کوئی تائید بھی نہیں کرتا ۔ ہم تمام کو ہندوستان کے دائرہ دستور میں رہ کرہی جستجو کرنا ہے ۔ چیف منسٹر صاحب نے جو اس واقعہ پر ایوان میں جو قرارداد پیش کی ہے اس قرارداد کی ہماری پارٹی تائید کرتی ہے ۔ نہ صرف تائید کرتی ہے بلکہ ان واقعات میں ہلاک ہونے والے افراد کے پسماندگان کے ساتھ اظہار ہمدردی اور دلی جذبات کا اظہار کرتی ہے اور جو افراد زخمی ہوئے ہیں اُن افراد ہم اُن کے لئے اللہ سے دعا کرتے ہیں کہ وہ جلد سے جلد صحت مند ہوجائیں ۔ میں ہندو طبقہ سے تعلق رکھنے والوں کے ساتھ اظہار ہمدردی وابستہ کرتے ہوئے یہ بھی کہنا چاہتا ہوں کہ یہ وقت ہم سب کیلئے آزمائش کا ہے۔ ہم کو صبر و تحمل کیساتھ ان حالات کا سامنا کرنا ہے ۔ جو عناصر دہشت گردی کے ذریعہ ہندوستان میں عدم استحکام پیدا کرنے کی کوشش کررہے ہیں ہم سب ملکر اُن سے لڑ کر اُن کو شکست دینا ضروری ہے اور اس گلدستہ کو بچانا ہے ۔ جمہوریت کے دائرہ میں رہ کر جستجو کرتے ہوئے دوسروں کو بھی ترغیب دینا چاہئے ۔ میں چیف منسٹر صاحب کی پیش کردہ قرارداد کی تائید کرتا ہوں ۔

---

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న వారణాసిలో జరిగిన సంఘటనలపైన ప్రవేశపెట్టిన తీర్మానానికి, వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మనది లౌకిక దేశం .ఈ దేశంలో గత కొన్ని రోజులుగా ఒక పథకం ప్రకారంగా-ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని,మత సామరస్యాన్ని దెబ్బతీయాలని, శాంతి సామరస్యాన్ని భంగం కల్గించాలని కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తూవున్నాయి. నిన్న జరిగిన సంఘటనలో రెండు దేవాలయాల మీద, రైల్వే ట్రైన్ మీద దాడి చేయడం వల్ల 20 మంది చనిపోవడం 50 మంది గాయాలు కావడం జరిగింది. మన హైద్రాబాదు నగరంలో కూడా ఇటీవల మన ప్రభుత్వానికి తెలుసు.
మ.12.50

హైదరాబాద్ సిటిలో కొన్ని దేవాలయాలమీద కావాలని దాడిచేస్తూ ఇక్కడ ఉన్న మతసామరస్యాన్ని దెబ్బతీయటానికి ప్రయత్నించటం జరుగుతోంది. కార్వాన్ దర్బారు మైసమ్మ దేవాలయంమీదగాని, అదేవిధంగా రాజేంద్రనగర్, మాదన్నపేట ప్రాంతాలలో దేవాలయాలమీద దాడిచేసి అక్కడ ఉన్న శాంతిని దెబ్బతీసేందుకు, ఒక వర్గాన్ని రెచ్చగొట్టటం కోసం, ఒక వర్గాన్ని అవమానించటం కోసం జరుగుతున్న సంఘటనలను మనం తీవ్రంగా ఖండించాలి. ఈ విషయంపైన మీకు నోటీసు ఇచ్చాను. నేను అడిగిన వెంటనే ప్రభుత్వం తరపున మన ముఖ్యమంత్రిగారుగాని, ఆర్థికశాఖామాత్యులు రోశయ్యగారుగాని, అదేవిధంగా ఎమ్.ఐ.ఎమ్. ఫ్లోర్‌లీడర్ మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీగారు, జనతాపార్టీ ఫ్లోర్‌లీడర్ రాములుగారు, సమాజ్‌వాద్‌పార్టీ శాసనసభ్యురాలు శ్రీమతి డి.కె. అరుణగారు, అదేవిధంగా టి.ఆర్.ఎస్.కు సంబంధించిన పెద్దలు విజయరామారావుగారు,

కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు జనార్దనరెడ్డిగారు ముందుకువచ్చి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరటం, ముఖ్యమంత్రిగారు స్పందించి ముందుకువచ్చినందుకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తీర్మానానికి మద్దతు ప్రకటిస్తూ చనిపోయిన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

SRI K. RAMULU: Speaker Sir, we wholeheartedly support the resolution moved by the Hon'ble Chief Minister here. Sir, India is the greatest country in the world with the secular fabric. We have a Muslim President, a Sikh Prime Minister, a Christian U.P.A. Chair-person and a Sindhi Leader of the Opposition. Absolutely there is no difference between a religion or a community. However, yesterday's incidents at Varanasi definitely are very bad incidents. We have seen bomb attack at Parliament and such incidents should definitely be condemned. We support the resolution moved by the Hon'ble Chief Minister and we extend our deep condolence through you to the bereaved families, Sir.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రమైన కాశీలో నిన్న జరిగిన సంఘటనపైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. మతోన్మాదశక్తులు విధ్వంసం సృష్టించాలనే లక్ష్యంతో, ఒక మతంపైన మరొక మతంవారిని రెచ్చగొట్టేవిధంగా సృష్టించబడే ఇటువంటి సంఘటనలను అందరూ ఖండించాలి. ఈ సంఘటనల్లో గాయపడిన వ్యక్తులు తొందరగా కోలుకోవాలని కోరుకుంటూ చనిపోయిన వ్యక్తుల కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: The question is:

(Pause)

The motion was carried and the resolution was adopted.

## లఘు చర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్ గురించి(కొనసాగింపు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, ఈరోజు ఒక ప్రధానమైన అంశంమీద చర్చ జరుగుతోంది. 2వ తారీఖునాడు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు మంత్రిగారు జవాబుచెబుతున్నప్పుడు దానికి సంబంధించిన వివరాలను అడగటానికి తమరు అవకాశం ఇచ్చారు. క్లారిఫికేషన్స్ అడిగాము. మావద్ద ఉన్న సమాచారం సభముందు పెట్టాము. ప్రభుత్వంనుండి సరైన సమాధానం రాని కారణంగా గత నాలుగైదుసార్లు సభ వాయిదాపడటం, రెండు రోజులు మేము బయటకు వెళ్లటం, మమ్మల్ని బయటకు పంపటం, ఇవన్నీ చూశాము. ఈనాడు శ్రీపాదసాగర్ స్టేజ్-2, ఫేజ్-1కు సంబంధించిన టెండర్ కాంట్రాక్ట్ విషయంలో మావద్ద ఉన్న ఆధారాలన్నీ మీకు ఇచ్చాము. ఇప్పుడే మినిస్టర్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి సంతకం మాత్రం స్టేట్‌మెంట్‌లో లేదు. ముఖ్యమంత్రిగారు చూశారా లేక మంత్రిగారు చూశారా, ఎవరు ఆమోదించారు అనేది నాకు తెలియదు. దీనిపై స్టేట్‌మెంట్ ఇప్పుడు పెట్టారు, నోట్ పెట్టారు. దానిని పూర్తిగా తమరు ఒక్కసారి చదవాలి. ఒక సభ్యుని పేరు, నాయొక్క పేరు పదేపదే మెన్షన్‌చేస్తూ దానికి సంబంధించి ఎన్ని తిట్లు తిట్టాలో అన్నీ తిట్టారు. బహుశా ఒక శాసనసభ చరిత్రలో ఒక ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యుని పేరు మెన్షన్‌చేస్తూ ప్రభుత్వం ఇచ్చే జవాబులో ఈవిధంగా ఇంత కోపం ప్రదర్శించిన సందర్భాలు నాకు తెలిసి లేవు. అనుభవజ్ఞు రోశయ్యగారు ఉన్నారు, వారు చెప్పాలి.

మేము ప్రతిపక్షంలో ఉన్నాము. ప్రతిపక్షానికి సర్వాధికారాలు ఉన్నాయి. ప్రభుత్వధనం, ప్రజాధనం ఖర్చుచేసేప్పుడు ఎవరి ఇష్టానుసారం వారు ఖర్చుచేయటానికి అవకాశం లేదు, ఆవిధంగా చేయకూడదు. దానికి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి, చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉన్నాయి. ఒక పద్ధతి ప్రకారం ఖర్చుపెట్టాలనేందుకు మనవద్ద ప్రొసీజర్స్ ఉన్నాయి. కాని

ప్రభుత్వం అధికారం తమవద్ద ఉన్నదని చెప్పి అధికారాన్ని దుర్వినియోగంచేసి తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నదో అప్పుడు ప్రతిపక్షం మాయొక్క నోటీస్‌కు వచ్చిన విషయాన్ని సభముందు పెట్టటానికి, ప్రభుత్వంనుండి కూడా సరైన సమాచారం కావాలని కోరటానికి అవకాశం ఉన్నది. అది ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంయొక్క కీలకమైన పాత్ర. మేము అదే పాత్రను పోషించాము. ఆ పాత్ర పోషించినందుకు ఈవిధంగా కాంప్లిమెంట్ చేసినందుకు చాలా ధన్యవాదాలు. దానినెవరూ తప్పు పట్టటంలేదు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. కనీసం వారు చూశారా? ఒక సభ్యుని పట్టుకుని పదేపదే ప్రతి పేరాగ్రాఫ్‌లో తిట్టారు. తిట్టినా బాధలేదు. మాకు ఉన్న సమాచారం తెలిపాము. ఈయొక్క స్టేజ్-2, ఫేజ్-1లో ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ విషయానికి తరువాత వస్తాను. మన పెద్దలు చాలా అనుభవంతో చెప్పారు. తప్పుచేసిన వ్యక్తి ఆ తప్పును కప్పిపుచ్చుకోవటానికి పదేపదే తప్పులు చేస్తాడు. ఆవిధంగా గౌరవసభ్యులు ఒక్కసారి ఈ స్టేట్‌మెంట్‌ను చదివితే ప్రభుత్వం ఎంత కాంట్రడిక్టరీగా మాట్లాడుతుందో, ఒక పేరాగ్రాఫ్‌కు రెండవ పేరాగ్రాఫ్‌కు ఏవిధంగా తప్పుచేశారో తెలుస్తుంది. మేము కూడా అదే కోరుకుంటున్నాము. ఆ వాస్తవాలు తెలిసో, తెలియకో చాలా స్పష్టంగా చెప్పారు. ఆ స్టేట్‌మెంట్‌లో ఉన్న వాస్తవాలు, అవాస్తవాలు ఏమిటో కూడా చెబుతాను. ఎల్లంపల్లి-శ్రీపాదసాగర్‌కు సంబంధించి మొదట్లో 1,36,000 ఎకరాలకు అంచనాలు వేశారు. మేము వేసిన క్వశ్చన్‌లో క్లియర్‌కట్‌గా అడిగాము. అంచనాలలో వ్యత్యాసం ఉంది, వాస్తవమా అని అడిగాము. దాని ప్రకారమే మినిస్టర్‌గారు జవాబిచ్చారు. 1,36,000 ఎకరాలకు రూ.935 కోట్ల అంచనా విలువ అవుతుందని, లైన్ ఎస్టిమేట్ చెప్పారు. కాని తరువాత దానిని రూ.1757 కోట్లకు మార్చామని వారు జవాబులో చెప్పారు. దానిపైన మావద్ద ఉన్న సమాచారం ఆధారంగా మేము ఒక కాగితం ఇచ్చాము. వారు 01-02-2005 నాడు 1,36,000 నుండి 2 లక్షల ఎకరాలకు పెంచాము కాబట్టి సహజంగానే అంచనాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ 01-02-2005 నాడు 2 లక్షల ఎకరాలకు పెంచుతూ అమెండ్‌మెంట్ ఇచ్చారు.

మ.1.00

ఆ విధంగా టెండర్ డాక్యుమెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. తరువాత టెండర్స్ కూడా ఇవ్వడం జరిగింది. తరువాత టెండర్స్ వేయడానికి ఆఖరు తేదీ కూడా నిర్ణయం చేశారు. డాక్యుమెంటేషన్ రు.1366 కోట్లు అయితే 15వ తారీఖున ఓపెనింగ్ ఆఫ్ టెక్నికల్ బిడ్స్ కోసమని చెప్పి అక్కడున్న ఎస్ ఇ గారుల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసేసి ఇంటర్నెట్‌లో రు. 1344 కోట్ల 50 లక్షలకు పెట్టారు. కన్‌ఫ్యూజన్ ఏమంటే రు. 1366 కోట్లకు సంబంధించిన డాక్యుమెంటేషన్ వుంటే ఇంటర్నెట్‌లో మాత్రం కాస్ట్ ఆఫ్ ల్యాండ్ అక్విజిషన్ తీసేశారు కాబట్టి తీసేసిన తరువాత ఇంటర్నెట్‌లో ఎస్టిమేట్ వాల్యూ క్రింద రు. 1344.5 కోట్లని చెప్పి పెట్టారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్ క్రింద క్లియర్ కట్‌గా రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్ అని చెప్పి అందులో పెట్టారు. పెట్టిన తరువాత టెండర్స్ ఆల్‌రెడీరిసీవ్ అయిపోయాయి కాబట్టి 14వ తారీఖునే ఫైనల్ బిడ్ కూడా ఓపెన్ చేసేముందు మళ్లీ ఇక్కడ నుంచి 17వ తారీఖున నాలుగు గంటల 30 నిమిషాలకు సి ఇ గారు సంబంధిత ఇ ఇ గారికి ఫోన్ చేసి ఇంటర్నెట్‌లో పెట్టిన కాగితం రు. 1344 కోట్లకు సంబంధించి ఏదైతే వుందో అది కరెక్ట్ కాదు. మేము తరువాత ఇంటిమేషన్ ఇస్తాము. ముందు అది తొలగించమని చెప్పినట్లుగా అతను చెప్పాడు అధ్యక్షా. ఆ విధంగా సంబంధిత ఇ ఇ ఎస్ గారి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఇన్ రైటింగ్‌లో ఇచ్చారు నాకు. ఆ విధంగా దీనిని రు. 1725 కోట్లకు మార్చమని చెప్పి హైదరాబాదు నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి. ఆ విధంగా మార్చాలని చెప్పి సంబంధిత ఏజన్సీకి మీరు ఇంటిమేట్ చేయాలని కూడా చెప్పారు అధ్యక్షా. ఆ విధంగా ఇంటిమేషన్ పోయింది. 18వ తారీఖున ఎస్ ఇ గారు సంబంధిత ఏజన్సీకి రు. 1725 కోట్ల 50 లక్షలకు మారుస్తూ ఈ రు. 1344 కోట్లను తీసేసి ఇది పెట్టారు అధ్యక్షా. పెట్టిన తరువాత టెండర్స్ యాక్సెప్ట్ అయ్యాయి. 30వ తారీఖున యాక్సెప్టెన్స్ లెటర్స్ ఇచ్చారు. 31 లోపల అగ్రిమెంట్ అయిపోయింది. స్టాంప్ పేపర్స్ 29వ తారీఖున కొనుకున్నారు. ఎందుకంటే వారికి తెలుసు. ఎట్లాగో వారికే వస్తుంది కనుక స్టాంప్ పేపర్స్ అవీ ముందే కొనుకున్నారు. 31వ తారీఖున అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు. ఆ తరువాత అడ్వాన్స్ అని కొంత తీసుకున్నారు. అధ్యక్షా, ఆరోజు ఇచ్చిన సమాధానం ఒకసారి పరిశీలిస్తే ముఖ్యమంత్రి గారు మాట్లాడారు, మంత్రి గారు మాట్లాడారు ఆ రోజు క్వశ్చన్ అవర్‌లో వచ్చిన అనేక విషయాలు కూడా ఇందులో ప్రస్తావనకు తీసుకొచ్చారు. రు. 1366 కోట్లు అని ఏదైతే మెన్షన్ చేస్తున్నారో, ఆ డాక్యుమెంట్ రాంగ్ అని అది పొరపాటు అని మేము ఒక లక్షా ముప్పై ఆరు వేల

ఎకరాలకు అనుకుంటూ రు. 933 కోట్లు మేము ఒరిజినల్‌గా అనుకున్నాము. దానిని రెండు లక్షల ఎకరాలకు మార్చిన తరువాత రు. 1725 కోట్లు అయ్యిందే తప్ప ఈ 1366 కోట్లు అనే ఫిగర్ ఎక్కడా లేదు. అది పొరపాటున మా యొక్క ఎస్.ఇ పెట్టారు. అది ఒకటే పొరపాటు జరిగింది. దానిని తొలగించామని చెబుతున్నారు. అధ్యక్షా, ఈరోజు ఒకసారి చూస్తే నాకు అర్థం అయినంతవరకు నేను మాట్లాడుతున్నాను. నాకు అర్థం అయిన దాంట్లో ఏదైనా పొరపాటు ఉందేమో అది మీరు చెబితే నేను కరెక్ట్ చేసుకుంటాను. నాకు అర్థమైన విషయాలు నేను చెబుతున్నాను. If I am wrong let them clarify. మేము మంత్రి గారికి చెప్పేదేమిటంటే, మీరు క్లారిఫై చెయ్యండి. నేను చెప్పిన దానిలో ఇది కరెక్ట్ కాదు. మీరు ఇచ్చిన దాంట్లో ఈ విధమైన తప్పులు ఉన్నాయని అనుకుంటే చెప్పండి. మీరు ఈ రోజు సభలో మీరు ఇచ్చిన విషయాల గురించి కావాలంటే దానిని నేను చదివి వినిపిస్తాను. ఆ విషయాల గురించి కూడా చెబుతాను. వారు మార్చినవిధంగా రు. 1757 కోట్లు అయితే ఇందులో ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ పోగారు. 1725 కోట్లు అవుతుంది. ఎస్.ఇ. గారు ఇచ్చిన లెటర్ కూడా నేను మీకు ఇచ్చాను. మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన విధంగా కాగితాలు కూడా మీకు ఇచ్చాను. తరువాత అధ్యక్షా, నెక్స్ట్ డే ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ నేను ఈ సభలో జరిగిన విషయాలన్నిటిపై అధికారులను పిలిపించి వారితో మాట్లాడితే వారు ఎస్టిమేట్స్ ఎందుకు పెంచవలసి వచ్చిందో చూపెట్టారని స్పష్టంగా చెప్పారు. స్టీల్ ప్లేట్ యొక్క థిక్‌నెస్ పెరగడం , ఆయకట్టు పెరగడం వంటి మూడు నాలుగు కారణాలవల్ల ఈ విధంగా రేట్ పెరిగిందని చెప్పి ముఖ్యమంత్రి గారు శాసన సభలో చెప్పిన దానినే నేను కోట్ చేస్తున్నాను.ఆ తరువాత ఎస్.ఇ దగ్గర నుండి పర్టిక్యులర్ ప్రాజెక్టు వివరాలు తీసుకొచ్చారని చెప్పి దానికి సంబధించిన ఎస్టిమేషన్ అంటూ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ లైన్ ఎస్టిమేట్ పంపించింది. దానిని డీటెయిల్డ్‌గా ఎంక్వయిరీ చేశాము. డిపార్ట్‌మెంటు వారు వారికి సంబంధించి ఎస్టిమేట్స్ ఇచ్చారని చెప్పారు. ఇందులో ఏమాత్రం తియ్యలేనిది నేను ప్రెస్‌లో వచ్చింది కూడా చూశాను. వార్తాపత్రికలలో వచ్చింది చూశానని స్పష్టంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. అంటే, వాటికి సంబంధించిన ఫైల్స్ అన్నీ కూడా వారు వెరిఫై చేసి సంబంధిత అధికారులతో బ్రీఫింగ్ తీసుకున్నానని కూడా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆరోజు బ్రీఫింగ్ మీరు తీసుకొని ఉంటే సంబంధిత మంత్రి గారేమో రు. 1344 కోట్లు అని పొరపాటున అంగీకరించామని దానిపై చర్య తీసుకుంటామని మినిస్టర్ లక్ష్మయ్య గారు ఆరోజు స్టేట్‌మెంట్ ఇచ్చినది పొరపాటని ఆయనే చెప్పారు. అదే విధంగా ఇక్కడ ఒక లెటర్ ఉంది. సభ పని చేసే 48 గంటల కథ అని ఈనాడు పేపర్‌లో వచ్చింది. దాని పైన ఎస్.ఇ గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి ఒక లెటర్ రాసారు క్లారిఫికేషన్ చేస్తూ. నలభై ఎనిమిది గంటల కథలో ఈ లెటర్ ఒకసారి చదువుతాను. మీ కోసం అదే విధంగా సభ్యుల కోసం , ఇవన్నీ తెలియాలి కాబట్టి "With reference to the above, I have to submit that the news published in Eenadu daily newspaper, dated 31.07.2005 are not correct and baseless. No pressures are received from the higher officers by this office. Tenders have been finalised duly following the terms and conditions of tender under E.P.C. The tender under phase 2 and 1 of Sripadasagar has been called for by this office vide tender No.3/2004-05 for irrigating the ayacut of 1.36 lakh acres. Subsequently so many representations from local M.L.As. have been received to include extra ayacut in the phase-1 only. As such the above tenders have been cancelled and fresh tenders have been called for vide tender No.4/2004-05, dated 19.1.2005 to cover an ayacut of two lakh acres duly considering the need of the villages based on tenders already called for and tender work was under execution of Devadula Project earlier as guided and estimated for the 1344.5 acres prepared and submitted to the C.E., G.L.I., Chinthakunta, Hanamkonda to approve and communicate administrative approval from the Government and technical sanction from C.E., G.L.I., but the same was pending till now. The issue was at C.E's level."

Sir, this paragraph is very important. "The I.B.M. value adopted in internet based on estimate submitted by this office, for the 1344.5 acres to the C.E. and G.L.I., but the instructions have been issued from the C.E. stating the I.B.M. value was not correct and correct I.B.M. value will be communicated. Accordingly, the I.B.M. value which was adopted has been cancelled by this office and intimated to higher officers such as Principal Secretary, Advisor and ex-officio Secretary to the Government, Engineer-in-Chief, Major and C.E., G.L.I. and correct I.B.M. value of 1725.5 acres as suggested, was adopted in the internet." This was written by Superintending Engineer to the Principal Secretary. It is in the file.

ఈరోజు ఇచ్చినటువంటి జవాబులో , మాకు ఇప్పుడు ఇచ్చిన నోటులో , నిన్నటి నుంచి గవర్నమెంటు చెబుతున్న తీరులో రెండు విషయాలు అర్థం చేసుకోవాలి. ఒకటి – 1.36 లక్షల ఎకరాలకు రూ. 935 కోట్లతో మేము లైన్ ఎస్టిమేషన్ వేశాం, ఆ తర్వాత రెండు లక్షల ఎకరాలకు దీన్ని మార్చడం మూలంగా ఇది రూ. 1725.50 కోట్లు అయిందన్నది వారి వాదన . ఆవిధంగా జవాబులో చెప్పారు, ఇందులో కూడా చెప్పారు. ఈరోజు రూ. 1366 కోట్లకు ఏదైతే ఎస్టిమేషన్స్ వేశారో దాన్ని ఇంటర్నెట్‌లో పెట్టడం జరిగింది. ఆవిధంగా పెట్టడం చీఫ్ ఇంజినీర్ చూశారు, వారి సంతకం కూడా వుంది. అదే విధంగా సంబంధిత అధికారుల సంతకాలు కూడా వున్నాయి. ల్యాండ్ అక్విజిషన్ పోగా పెట్టినటువంటి రూ. 1344.50కోట్ల ఫిగర్‌కు సంబంధించి అందరి సంతకాలున్నాయి. ఈ ఫిగరన్నది రాత్రికి రాత్రికి, అప్పటికప్పుడు వచ్చినటువంటి ఫిగర్ కాదు. చాలా క్లియర్‌గా రెండు లక్షల ఎకరాలకని చెప్పి ..........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, వారు రూ. 1344 కోట్ల గురించే చెబుతున్నారు కాని ఏకరేజ్ గురించి చెప్పడం లేదు. ఏకరేజ్ గురించి కూడా చెప్పాలి కదా, that is very important thing.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, రూ. 1366 కోట్లు రెండు లక్షల ఎకరాలకని ఎస్టిమేషన్ వేయబడింది. రెండు లక్షల ఎకరాలకు ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేయబడ్డాయి. రెండు లక్షల ఎకరాలని ఎస్.ఇ. పదేపదే కరస్పాండెన్స్ కూడా చేశారు. వీళ్లేమో తాము చాలా తెలివైన వాళ్లమనుకుంటున్నారు. Sir, this is the original file(తన దగ్గరున్న వున్న ఫైలును గౌరవ సభాపతికి చూపిస్తూ). రూ. 1344 కోట్లకు సంబంధించి each para వారీగా వివరాలున్నాయి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ... షేమ్, షేమ్ అని గట్టిగా నినాదాలు చేశారు. )

నిన్న, మొన్న రాత్రంగా మీ ఆఫీసుల్లో యజ్ఞాలు చేశారు . కాగితాలు ఎవ్వరికీ దొరకకుండా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, యజ్ఞాలు చేశారు . డాక్యుమెంట్స్ లేకుండా మాట్లాడుతున్నామని అనుకుంటున్నారు వీళ్లు . రెండు లక్షల ఎకరాలకు .. Phase-I and II, to irrigate 2 lakh acres of ayacut in upland areas of Karimanagar. each estimate....చాలా డీటెయిల్డ్‌గా వుంది.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ... షేమ్, షేమ్ అని గట్టిగా నినాదాలు చేశారు. )

పేరాల వారీగా ఎక్కడెక్కడ ఎంత కాస్ట్ అవుతుంది, ఈచ్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు, ఎంత కాస్ట్ అవుతోంది అన్నదానికి సంబంధించి this is the detailed estimate given by SE. రూ. 100, 200 కాస్టింగ్‌తో సహా డీటెయిల్స్ వున్నాయి.

అధ్యక్షా, ఇక రూ. 1725 కోట్ల కథ చెబుతాను. రూ. 1344.50 కోట్ల డీటెల్డ్ ఎస్టిమేట్స్‌తో సహా అధికారులందరి సంతకాలు ఉన్నటువంటి ఎస్టిమేట్స్, గవర్నమెంటుకు పంపించిన ఎస్టిమేట్స్ వాటన్నింటినీ కూడా తొక్కిపెట్టి, అసలు 1.36 లక్షల ఎకరాలకు రూ. 1366 కోట్లని చెప్పి ఇంకొక జవాబులో ఇంకొక రకంగా చెబుతున్నారు. ఇంకొకటి ఏమి చెబుతున్నారంటే, అసలు ఎక్కడి నుంచి వచ్చిందో మాకు తెలియదు, ఎస్.ఇ. కి పిచ్చి పట్టింది, అతను eccentric person , ఎక్కడి నుంచి ఇచ్చాడో ఆ ఫిగర్ మాకు తెలియదని చెబుతున్నారు. రూ. 1725 కోట్లకు పెంచిన తర్వాత ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, నేను అఫీషియల్స్‌తో బ్రీఫింగ్ తీసుకున్నాను, అక్కడ వున్నటువంటి స్టీల్ థిక్‌నెస్ పెరిగిన తర్వాత ఎస్టిమేట్స్ పెరిగాయని చెప్పారు. క్లియర్‌కట్‌గా ఇక్కడ రెండు విషయాలున్నాయి. రూ. 1725కోట్లకు సంబంధించినటువంటి .......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ హౌస్‌లో రెండు రోజుల నుంచి చూస్తున్నాం, మాదగ్గర కాగితాలున్నాయని చెప్పి వాదించి బయటకు పోయి పత్రికలకు చెప్పి రెండవ రోజున మీకు వాటిని ఇచ్చారు. He is telling certain things, for which he is unable to produce any evidence. He is quoting out of context. మీకు ఇచ్చిన పేపర్ల ఆధారంగా మేము ఇక్కడ స్టేటుమెంటు ఇచ్చాం . వారు ఇచ్చిన పేపర్లు bogus one అని చెప్పాం . మళ్లీ ఈరోజు మరొక పుస్తకాన్ని తీసుకొచ్చి చూపిస్తున్నారు. మాదగ్గర ఆధారాలున్నాయని చెబుతున్నారు. Sir, he is misleading the House. ఆరోజు అంతే చేశారు, ఈరోజు కూడా అంతే చేస్తున్నారు. Sir, how can he quote something which he has not produced earlier. He is quoting fabricated evidence. Day after tomorrow, he will come here and produce something else. Sir, this is done only to make the people believe that they are saying the right thing.

(ఈ దశలో టిడిపి సభ్యులు షేమ్, షేమ్ అని నినదించారు.)

మిష్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడు గారూ, kindly forward the documentary evidence that you have with you.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : తప్పకుండా ఇస్తాను సార్. ప్రతి పేజీ మీద సంతకం పెట్టి ఇస్తాను. స్పీకర్‌గారికి ఇచ్చిన నాడు దాని మీద సంతకాలు లేవని వాళ్లన్నారు. వారు ఇచ్చిన స్టేటుమెంట్ల మీదే దిక్కులేదు సంతకాలకు . అయినప్పటికీ కూడా, అపోజిషన్ మెంబర్‌గా అన్ని పేపర్ల మీద సంతకం పెట్టి ఇస్తాను. ఈరోజు ఈ రెండింటి డిఫరెన్స్ ఒకసారి చూడండి. ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే, కాస్ట్ పెరగడం మూలంగా ఎస్టిమేట్స్ పెరిగాయని, ఏకరేజ్ పెరిగిందని, ప్రాజెక్టుకు సంబంధించి స్టీలు, పైప్స్ థిక్‌నెస్ పెరిగాయనే మాట చెబుతున్నారు. అధ్యక్షా, ఇది మ్యాప్(గౌరవ సభాపతికి చూపిస్తూ) . రూ. 1366 కోట్ల ఎస్టిమేట్స్‌కు సంబంధించి, రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన మ్యాప్ ఇది. సేమ్ మ్యాప్, మేమంతా కూడా చూశాం . పైప్స్ లెంగ్త్ ఏమైనా పెరిగిందా? విలేజెస్‌ను ఏమైనా పెంచారా? అటువంటిదేమీ లేదే . ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఎస్టిమేట్లలో కూడా సేమ్ మ్యాప్ వుంది. స్టీలు గురించి మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రిగారు. స్టీలు 16 ఎంఎం, ఎంఎస్ షీట్ త్రీ మీటర్స్, ఇంటర్నల్ డయా త్రీ మీటర్స్, అందులో అంతే వుంది, ఇందులో కూడా అంతే వుంది. రూ. 1344 కోట్లని మెన్షన్ చేస్తున్న దాంట్లో కూడా సేమ్ వుంది, అలాగే రూ. 1725 కోట్లని మెన్షన్ చేసిన దాంట్లో కూడా సేమ్ వుంది. చాలా ఇంట్రెస్ట్ పార్ట్ అందులో వుంది. 16 ట్యాంకుల గురించి అందులో మెన్షన్ చేశారు. 1.20 టిఎంసి కెపాసిటీతో మొత్తం 16 ట్యాంకులు కట్టాలని దాంట్లో ప్రపోజ్ చేశారు. 1.20 టిఎంసి చెరువు కు రూ. 8.30 కోట్లవుతుందని మొదటి దాంట్లో ఉంది. ఆయకట్టు విషయం కూడా ప్రతి చోటా మెన్షన్ చేస్తున్నారు, మొదటి దాంట్లో 1,97,500 ఎకరాలని మొదటి దాంట్లో చెప్పారు, అలాగే 1.20 కెపాటిసీ ట్యాంక్స్ అని చెప్పారు. రూ. 1725 కోట్ల ఎస్టిమేట్స్‌లో కూడా 1,97,500 ఎకరాల ఆయకట్టని, 1.20 టిఎంసి ట్యాంక్స్ అని వుంది. అయితే ఒక టిఎంసి చెరువు కట్టడానికి రూ.86.54 కోట్లని చెప్పి రూ. 1725కోట్ల ఎస్టిమేట్స్‌లో మెన్షన్ చేశారు. Improvement of tanks కు రూ. 86.54 కోట్ల చొప్పున అవుతుందని మెన్షన్ చేశారు. అంటే ఆదరాబాదరగా రెండు రోజుల టైముంది గనుక ఇచ్చినటువంటి ఎస్టిమేట్స్‌లో అప్పటికపుడు చేసేశారు. ఇదంతా కూడా లైన్ ఎస్టిమేట్స్‌కు చెందిన కథ . ఏఏ చెరువులకు ఎంత మట్టి అవుతుంది, ఏవిధంగా చేస్తారు ఇంప్రూవ్‌మెంటని వివరంగా చెప్పిన దాంట్లేమో ట్యాంకుకు రూ. 8.30 కోట్లవుతుందని చెప్పారు.

మ.1.20

ఒక టిఎమ్‌సి చెరువు కట్టడానికి రు.8 కోట్లు కాకపోతే రు.80 కోట్లు అవుతుందా? ఆత్రపడిపోయి 16 చిన్న చిన్న ట్యాంక్సుకు రు.86కోట్లు ఎస్టిమేట్సు మార్చారు. ఎవరు చూస్తారు? రాజ్యం మనదే, కాగితాలు మనవే అప్పటికప్పుడు అవ్వాలి. అవతల ఉన్న ఆఫీసర్సు ఫీల్డుకు వెళ్లలేదు. కాగితాలు మార్చివేశారు. ఆ విధంగా ఎస్టిమేటు వేసి రు.1725 కోట్లకు తయారు చేశారు. ఇది గ్లేరింగ్‌గా ఉంది. కాస్త గ్రావిటీ కెనాల్‌కు మొదటి ఎస్టిమేట్‌లో డీటెయిల్డుగా రు.31.66 కోట్లు ఉంది. అదే గ్రావిటీ కెనాల్‌కు అదే సేమ్‌దింగ్, కొద్దిగా కూడా మార్చకుండా రు.68.90 కోట్లు చేశారు. ఇదేమిటి? మేము రాంగ్ అంటారా? ఫాల్స్, ఫాబ్రికేటెడ్, మిస్‌లీడింగ్ యాజ్ ఇఫ్ అని చెబుతున్నారా? ఆ విధంగా మమ్ములను తిట్టడం జరిగింది. ఇన్ని తప్పులు డెలిబరేట్‌గా చేస్తూ , ఈ తతంగం అంతా చూస్తున్నారు. కాంట్రాక్టు సిస్టమ్ అంతా మనకు తెలుసు. మేము మొదటి నుండి ఇపిసిలో ఎల్జిబిలిటీ క్రైయిటీరియా పెట్టినట్లయితే కొద్దిమంది మాత్రమే కాంట్రాక్ట్సు చేసే పద్ధతి మీరు పెట్టారు. ఇది పొరపాటు అని చెప్పాము. ఒప్పుకోలేదు. ప్రతి రోజు పత్రికలలో చూస్తున్నాము. మేము చెప్పాము, మా ధర్మం మేము నిర్వహిస్తున్నాము. టోటల్ ఇంపాక్ట్ వారు ఇచ్చిన ఎస్టిమేట్సును ఎప్పుడైతే కాంట్రాక్టర్సు టెండర్సు వేశారో 14వ తేదిన టెండర్సు పంపిన తరువాత అప్పుడు ఎవరు చేశారు? ఇది తక్కువగా ఉంది. ఇంత ఎక్సెస్‌కు పోతున్నామని, ఇది సాధ్యమయ్యే పని కాదని, రిజెక్ట్ అయ్యే పని కాదని అధికారులు మీటింగ్ పెట్టి సి.ఇ. ద్వారా కాగితం మారిస్తే సరిపోతుందని, రు.1737 కోట్లకు ఇతను ఆల్‌రెడీ టెండర్ వేశాడు కనుక దీనినివీళ్లు తయారు చేసి అతనికి పంపాడు. దానిని తీసి వేసి దీనిని పెట్టారు. మేము ఎక్సర్‌సైజ్ చేయలేదు. ఆదరాబాదరాగా మూడు రోజులలో చేసిన తతంగం అని కనపడుతుంటే మేము పొరపాటు చేసినట్టు మమ్ములను తిడితే ఎలా? మేము కాగితాలు క్రోనలాజికల్‌గా ఇస్తున్నాము. మీ అధికారులు చేసిందే. ఎస్ .ఇ. పిచ్చోడని చెబుతున్నారు. ఇచ్చిన దానిలో అతని బిహేవియర్ బాగలేదని చెబుతున్నారు. రు.1725కోట్లు చేసింది ఎస్.ఇ. ఆయన కాదా. ఆయననే సంతకం పెట్టాడు కదా. రు.1366 కోట్లకు పెట్టినప్పుడు తప్పు. రు.1725 కోట్లు చేస్తే అతను తెలివిపరుడా? తెలివి లేక పిచ్చి ఎక్కిందా? ఈ విధంగా అతనికి బ్రహ్మాండమైన జ్ఞానోదయం అయిందా? పచ్చి అబద్దాలు ఆడుతూ ఇచ్చిన సమాచారాన్ని తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఏ విధంగా పొరపాటును సమర్థించుకోవడానికి ఎన్ని తప్పులు చేస్తారో చూడండి. నేను ఐదు నిమిషాలలో చెబుతాను. ఇది చాలా సుదీర్ఘంగా నాలుగు రోజులుగా తర్జనభర్జన పడుతూ చేస్తున్నారు. క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తుందని సంతోషపడ్డాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఉన్న ఆఫీసర్సుతో ఇదే పనిలో ఉన్నారు. బ్రహ్మాండంగా జవాబులు తయారు చేస్తున్నారని అనుకున్నాము. మార్నింగ్ సిఎల్‌పి పిలిచారు. లైట్‌గా తీసుకోలేదు. రు.400కోట్లకు సంబంధించిన సమస్య. శాసనసభలో మిస్‌యూజ్ జరిగిన సమస్య. జవాబులో నేను ఇంతకుముందు చెప్పినట్లు 935 అని జవాబు చెప్పారు. ఈ రోజు 1లక్షా 36 వేల ఎకరాలకు మేము రు.1366 కోట్లు ఎస్టిమేట్ తయారుచేశామని అన్నారు. మొదట్లో 935 అని జవాబు చెప్పారు. దానిని డిబేటులో సమర్థించుకున్నారు. ఇప్పుడు దానిని రు.1366 కోట్లకు 1లక్షా 36 వేల ఎకరాలకు తయారు చేశామని అంటున్నారు. రు.1344.50 కోట్లు ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు. దిస్ వాల్యూ. మెన్షన్ చేస్తున్నారు. ఇటీజ్ రిలవెంట్. చాలా ధన్యవాదాలు . ముఖ్యమంత్రిగారు తన స్టేట్‌మెంట్‌లో ఒప్పుకున్నారు. 1లక్షా 36 వేల ఎకరాలకు రు.1366 కోట్లని ఒప్పుకున్నారు. ఎలా బోగస్ అవుతుంది? రు.1366 కోట్లనుండి ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసివేస్తే మీ యొక్క ఎస్.ఇ. పెట్టి రు.1344.50 కోట్లు కాదేమో ఒకసారి చూడండి. అవును ఇటీజ్ రాంగ్ అని చెబుతున్నాను. 2 లక్షల ఎకరాలకు రు.1344.50 కోట్లు అని చెప్పి ఎస్.ఇ. ఇంటర్‌నెట్‌లో పెట్టారు. రు.1366 కోట్లు మీరు మెన్షన్ చేస్తున్నారు. 1లక్షా 36 వేల ఎకరాలకు చెప్పడం తప్పు. మీ స్టేట్‌మెంట్‌లో 2 లక్షలని ఒప్పుకున్నారు. మీరు ఇచ్చిన జవాబులో 1లక్షా 36 వేలకు 935 అని జవాబు ఇచ్చారు. దీనిని తరువాత మార్చివేసి ఎస్.ఇ. ఎక్కడి నుండి పెట్టాడో తెలియదని అంటున్నారు. రు.1366 కోట్లు ఇది కరెక్ట్ . 1లక్షా 36 వేలకు అంటున్నారు. ఇది ఎలా సాధ్యమవుంది చూడండి. 1లక్షా 36వేలకు రు.935 కోట్లు అని మీరు చెప్పి 1లక్షా 36 వేలు కాదని 2 లక్షలకు మాట్లాడిన తరువాత 1లక్షా 36 వేలు కాదు. 2 లక్షలకు మార్చిన ఎస్టిమేట్సు తరువాత ఈనాడు 1366లో ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసి వేసి 1344 అని చెప్పి డీటెయిల్సుతో సహా ఈచ్ ఐటెమ్ వారీగా ఎస్టిమేట్సు ఉన్నాయి. ఆ ఎస్టిమేట్సును అక్కడ పెట్టాడు. అది మీరు ఖచ్చితంగా మార్చి రు.1725 కోట్లు చేశారు. రు.1725 కోట్లు ఫ్యాబ్రికేటెడ్‌గా ట్యాంక్సు మార్చారు. దానికి సంబంధించిన స్టీలు రేట్సు మార్చారు. లైన్స్ అన్నీ సేమ్

పద్ధతిలో సేమ్ ఎస్టిమేట్సులో ఫిగర్సు అన్నీ మార్చి రు.1725కోట్లు చేసిన సంగతి వాస్తవం కాదంటారా? క్రోనలాజికల్‌గా మేము ఇస్తున్న సమాచారం ఏ విధంగా తప్పు ఉంటుందో ప్రభుత్వ సమాధానంలో చెప్పాలి. మ్యాపింగ్ రెండింటిలో 1366లో 2 లక్షల ఎకరాలు చాలా స్పష్టంగా చెప్పారు. రు.1725 కోట్లు చేసిన దానిలో 2లక్షలు ఎకరాలు అని చెప్పే మ్యాప్స్ ఇచ్చారు. ఎస్టిమేట్సు, ఐటెమ్ వారీగా బ్రేకప్ ఇచ్చారు. కొత్తగా కనుక్కున్నాను. 1లక్షా 36 వేలకు ఈ ఫిగర్ తగ్గిస్తే ఈ ఫిగర్ నుండి ప్రభుత్వానికి పంపించిన

మ. 1.30

సమాచారం వాళ్లందరి దగ్గరా ఉంటుంది. జల యజ్ఞంలో ఆ సమాచారాన్ని ఎట్లా తగలబెట్టాలి అని చూస్తున్నారు. ఈ సమాచారం మొత్తం మా దగ్గర ఉంది. ఈచ్ పేరా, ఈచ్ పేజ్ మొత్తం ఉంది. I will sign and give it to you. ఖచ్చితంగా ఇస్తాము. Let the Government place the documents before you. దాని తరువాత డిబేట్ చేద్దాము. మేము ఇచ్చింది తప్పు అంటున్నారు, ఎక్కడెక్కడ పొరపాటు జరిగిందో, ఎక్కడ ఎస్కలేషన్ చేశారో అవన్నీ మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరిది తప్పో, ఎవరిది కరెక్టో మేము ప్రూవ్ చేస్తాము.

•శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి): అధ్యక్షా, ఈరోజు శ్రీపాదసాగర్ ప్రాజెక్టు పైన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్ నేను ముగించలేదు.

MR. SPEAKER: You put-forward your demand. Let the Government reply.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు మధ్యలో మినిస్టర్ గారు క్లారిఫికేషన్స్ ఇచ్చే ప్రయత్నం చేసారు. నేను కొత్తగా లేపిన విషయాన్ని మీ ముందు పెట్టాను. మినిస్టర్ గారు చెప్పిన తరువాత నేను మాట్లాడుతాను. I have not completed my speech.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Devender Goud garu, you are a senior Member. When you put-forward your argument then the Government will reply. Further if you have any objection you will be given opportunity to seek clarification.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మై ఓన్లీ రిక్వస్ట్ ఏమిటంటే, ప్రొసీజర్‌తో డీవియేట్ అయిపోవడమో, హౌస్‌ని గందరగోళంలో పెట్టడమో నా ఉద్దేశ్యం కాదు. It is very important subject. మాకున్నటువంటి ఆధారాలతో మేము మాట్లాడుతున్నాము. ప్రభుత్వం రోజుకొక రకంగా జవాబు ఇస్తుంది. క్లారిఫికేషన్స్ అప్పుడు మాకు సఫిషియెంట్ టైం ఇవ్వాలి. I want to go on record. నేను కంప్లీట్ చెయ్యలేదు, పూర్తి చెయ్యలేదు.

మిస్టర్ స్పీకర్: దేవేందర్ గౌడ్ గారు! మీరు కంప్లీట్ చేయలేరు, కంప్లీట్ చేయమని నేను అవకాశం ఇచ్చాను. ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్‌కి టైం ఇవ్వమని చెప్పారు. The procedure is very clear in the House. కొత్తగా ఏమి లేవు. మీ డిమాండ్స్‌ని మూవ్ చేశారు. After the Minister's reply I will give you opportunity to seek clarifications.

• An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి: అధ్యక్షా, ఒక ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బ్లేం చేసేటప్పుడు దానికి ఆధారం ఉండాలి. ఎందుకంటే, ఎస్టిమేషన్‌లో ముందు ఒకటి జరిగింది తరువాత 1757 కోట్ల రూపాయలకు మారిందని చెబుతున్నారు. ఈ ఎస్టిమేషన్‌ని ఎక్కడ ప్రిపేర్ చేస్తున్నారు, దేనిని బేస్ చేసుకొని చేస్తున్నారో ఒకసారి అందరూ అర్థం చేసుకోవాలి. ఎస్టిమేషన్ గురించి మారుతి గారికి బాగా తెలుసు. నలభై సంవత్సరాలు వారు సర్వీసులో ఉన్నారు. ఎస్టిమేషన్లు మారుతిగారి సర్వీసులో ఆయన ఎన్నిసార్లు రివైజ్ చేశారో వారికి తెలుసు. టెండర్ వేసాకా ఎన్నో సార్లు మారుతుంటాయి. బేసిక్‌గా, కాంట్రాక్ట్‌లో అవినీతి జరిగినప్పుడు ఎస్టిమేషన్ కంపేర్ చేసుకోవడం సరైన విధానం కాదు. ఎస్టిమేషన్‌లో పొరపాటు జరిగిందని పదేపదే చెబుతున్నా, కాదని అంటున్నారు. దానికి కారణాలు కూడా ఆలోచించాలి. దీనికి పూర్వం ఏదైనా ప్రాజెక్టులో సేమ్ టైప్ అఫ్ వర్క్ చేసినట్లయితే దానిని బేస్ చేసుకుని తయారుచేయడం ఒక ఎత్తు, అలాంటి ఎస్టిమేషన్‌తో కంపేర్ చెయ్యాలి లేదా అంతకంటే తక్కువ కాంట్రాక్ట్‌తో ఏదైనా ప్రాజెక్టులో అలాంటి వర్కు చేస్తుంటే .. పక్కనే దేవాదుల ప్రాజెక్టు పని జరుగుతుంది, ఆ ప్రాజెక్టుతో కంపేర్ చేసి, అవినీతి జరిగిందని బ్లేమ్ చేయవచ్చు, అలాకాకుండా కేవలం డిపార్ట్‌మెంట్‌లో జరిగిన చిన్న మిస్టేక్ ను అడ్డం పెట్టుకొని గోల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులను ఆపేయాలనే ఉద్దేశ్యంతో ఇదంతా చేస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ కాంట్రాక్ట్‌కి ఓపెన్ క్యాటగిరి లో టెండర్ పిలిచారు. అంతకు ముందు క్యాటగిరీ I లో ఉన్న లిమిటెడ్ కాంట్రాక్ట్‌లా కానేకాదు. ఓపెన్ క్యాటగిరీలో టెండర్స్ పిలిచినప్పుడు ఇంజనీర్లు చెబుతున్నట్లుగా పదమూడు వందల కోట్లకే ఉంటే మిగతా కాంట్రాక్ట్‌లు, అంతకంటే (1757 కోట్ల కంటె)ఎక్కువ ఎందుకు వేశారు? టెండర్లు కోట్ చేసామని చెప్పాము. వాళ్లు చెప్పినట్లుగా నాలుగు వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగి ఉంటే, అంత కంటే తక్కువ ఓపెన్ కాంట్రాక్ట్‌లో ఎందుకు కోట్ చేసుకోలేకపోయారని అడుగుతున్నాను. ఎల్.1ను కాదని, ఎల్.2, కానివ్వండి ఎల్.3 కి కాని వర్కు మానిపులేట్ చేసి, ఇస్తే దానిని అవినీతి అంటారు కాని, టెక్నికల్‌గా జరిగిన చిన్న మిస్టేక్‌ని పట్టుకొని అవినీతి అనడం సరైన పద్ధతి కాదు. ఆ ప్రాజెక్టు పక్కనే దేవాదుల ప్రాజెక్టులో చేసిన కాంట్రాక్టులు, అంతకంటే ఎక్కువ కోట్ చేశారంటే మీరే అర్థం చేసుకోండి. ఎక్కడైనా కాంట్రాక్టర్లు, పక్కన సైట్‌లో ఆ కాంట్రాక్టరువర్క్స్ జరుగుతుంటే, ఖచ్చితంగా ఆ కాంట్రాక్టరు మిగిలిన కాంట్రాక్టర్ల కంటే లెస్ చేసే అవకాశాలున్నాయి. పక్కన ఆల్‌రెడీ , లిఫ్టు వర్క్స్ పైప్‌లైన్ల వర్క్ చేస్తున్నారు. వారు ఆ మెషీన్స్ పక్కన పెట్టుకొని బయట నుండి వచ్చి కాంట్రాక్టర్లు అంత కంటే రేటు తక్కువ కోట్ చేస్తే, ప్రక్కనే దేవాదుల వర్కు చేస్తున్న వారు తక్కువ ఎందుకు కోట్ చెయ్యలేదని అడుగుతున్నాను. దేవాదుల ప్రాజెక్టులో కంటే ఈ ప్రాజెక్టులో పైప్‌లైన్స్ కాని, లిఫ్ట్ స్కీమ్స్ గాని ఏ రకంగా చూసినా తక్కువగా ఉన్నాయి. దేవాదులకు సంబంధించి ఏ రోజున స్టీల్ రేటు కోట్ చేశారో అదే స్టీల్ రేటును కోట్ చేశారు, అదే స్టీలు రేటును రెండు సంవత్సరాల తరువాత ఈ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది. అలాగే అక్కడ 274 మీటర్ల హైట్‌తో తీసుకుంటే ఈరోజు 326 మీటర్ల లిఫ్ట్ హైట్‌తో ఈరోజు ప్రాజెక్టును కంప్లీట్ చేస్తుంటే, అంతకంటే తక్కువ రేటుకు పర్ టి.యం.సికి ఈరోజు ఈ ప్రాజెక్టును కట్టుచున్నారు. ఆరోజు అక్కడ కోట్ చేసిన దేవాదుల ప్రాజెక్టు కంటే తక్కువ రేటుకు చేస్తున్న ఈ ప్రాజెక్టులో ఏవిధంగా అవినీతి జరిగిందో అర్థం చేసుకోవాలి. అలాగే పవర్ కన్సెంప్షన్ 54 మెగావాట్లు అవుతుంది దేవాదులలో , 134 మెగావాట్ల కన్సెంప్షన్ అవుతుంది ఈరోజు పవర్ కన్సెంప్షన్ పెరిగి, స్టీల్ రేట్లు పెరిగి ఈ విధంగా పర్ టి.యం.సికి తక్కువ రేటుకు వర్క్ జరుగుతుంటే, దాంట్లో అవినీతి జరుగుతుందని తెలుగుదేశం వాళ్లు అంటున్నారు. వాళ్లు కేవలం బోగస్ పేపర్లు పట్టుకొని చూపిస్తున్నారు. ఒక ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసేటప్పుడు రకరకాలుగా డ్రాఫ్టులు తయారుచేస్తుంటారు. ఫైనల్‌గా ఏ డ్రాఫ్ట్ ఉంటుందో, దానిని అడ్మినిస్ట్రేటీవ్ అప్రూవల్‌గా తీసుకుంటారు. చిన్న మిస్టేక్‌ను పట్టుకొని ఈ విధంగా అవినీతి జరిగిందని బ్లేమ్ చేయడం మంచిది కాదు. మారుతి గారు ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ ఎస్టిమేషన్లను కంపేర్ చేసుకునే ముందు ఇంకా ప్రాజెక్టులకు కొన్ని తీసుకోండి. ఈ ప్రాజెక్టుకు ఎక్కువ కాస్ట్ పెట్టామా అంతకంటే తక్కువతో జరుగుతుందో కంపేర్ చేయకుండా, టెక్నికల్ మిస్టేక్‌ను పట్టుకొని ఈ విధంగా చేయడం సరైనది కాదు. చాలా ప్రాజెక్టులలో గతంలో జరిగిన రేట్స్‌తో, ఈరోజు ఉన్న రేట్స్‌తో కంపేర్ చేయాలి ఈ ప్రాజెక్టును.

(అంతరాయం)

అధ్యక్షా, 1997-98 లో ఎస్.ఆర్.ఎస్.పి ఫేజ్.1కి Excavationకి ఆరోజు 25 రూపాయలుంటే ఈరోజు 16.7 రూపాయలు ఉంది. అలాగే Hardrock ఆరోజు యాభై ఆరు రూపాయలుంటే, ఈరోజు 25 రూపాయలు ఉంది. అలాగే శ్రీశైలం ప్రాజెక్ట్‌లో చేసిన వర్క్స్‌కి, పోలవరం వర్క్స్‌కి టన్నల్ డిఫరెన్స్‌లో దాదాపు నలభై శాతం ఉంది. ఈరోజు నలభై శాతం లెస్‌తో ప్రాజెక్టు కడుతుంటే అవినీతి అంటూ కేవలం టెక్నికల్ మిస్టేక్స్‌ని పట్టుకొని మాట్లాడడం భావ్యం కాదు.

మ.1.40

అధ్యక్షా, 1997-98లో యస్ఆర్‌యస్‌పి స్టేజ్ వన్ కి సంబంధించిన పనులకు ఈ రోజు జరుగుతున్న పనులకు సంబంధించిన రేట్లను బేరీజు వేసినట్లయితే , ఆనాడు అంటే 1997-98లో రు. 25 ఎస్టిమేట్ వేసిన పనులకు ఈనాడు రు. 16 మాత్రమే ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఆనాడు హార్డ్ రాక్ రు. 56 వుంటే, పది సంవత్సరాల తరువాత యిప్పుడు రు. 25. యఫ్ అండ్ యఫ్ ఆనాడు రు. 110 వుంటే ఈనాడు రు. 49.7వుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ గురించి తీసుకుంటే 1997-98 నాటికి 2004 నాటికి కంపేర్ చేసినట్లయితే చాలా తేడావుంది. అదే విధంగా శ్రీశైలం వర్క్స్‌కు పోలవరం వర్క్స్‌కు కంపేర్ చేసినా చాలా తేడా వుంది. శ్రీశైలం పవర్ హౌస్ ప్రాజెక్ట్ చేపట్టిన నాటి వర్క్స్ కంటే 40 శాతం లెస్ కాస్ట్‌తో నేడు వర్క్స్ అవుతూ వుంటే , 40 శాతం లెస్‌తో ప్రాజెక్టులు కడుతూ వుంటే , ప్రతిపక్షాల వారు చిన్న చిన్న టెక్నికల్ మిస్టేక్స్‌ను పట్టుకొని , ప్రభుత్వంలో అవినీతి జరిగిందంటూ మాట్లాడడం భావ్యం కాదు. అదే విధంగా కాకతీయ కెనాల్ విషయంలో కూడా ఆనాడు ఆనాడు రు. 25 ఎస్టిమేషన్ వుంటే ఈరోజు తీసుకునే ప్రాజెక్టుల విషయంలో రు. 167 ఎస్టిమేషన్ వుంది. హార్డ్ రాక్ విషయంలో ఆనాడు రు. 65 రేట్‌వుంటే నేడు రు. 25 మాత్రమే వుంది. నేను ఒకటే చెబుతున్నాను. గత పది సంవత్సరాలుగా వారు చేసిన ప్రాజెక్టుల పనుల రేట్లను, యిప్పటి రేట్లతో పోలిస్తే యిప్పుడు రేట్లు చాలా తగ్గాయి. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ప్రాజెక్టుపైన చర్చ జరిగి విషయం పబ్లిక్‌లోకి పోవడం వల్ల ఈనాడు రేట్స్ ఈ విధంగా కంపేర్ చేసుకో గలుగుతున్నాము. ఆనాడు ఈ నాడు వున్న రేట్లను ఏ ఒక్క ఐటమ్‌కు సంబంధించి తీసుకున్నా – గత పది సంవత్సరాల రేట్లు, యిప్పటి రేట్లు – ప్రతి ప్రాజెక్టు విషయంలో చాలా తేడా వుంది. చిన్న చిన్న వర్క్స్ విషయంలో కూడా ఆ తేడా ప్రస్ఫుటమౌతోంది. హార్డ్ రాక్, టన్నల్ గ్రోటింగ్, కాంక్రీట్, రకరకాల ఐటమ్స్‌ను తీసుకున్నా తేడా చాలా వుంది. మరొక విషయం, ఔక్ వర్క్స్‌కు సంబంధించి 2000 సంవత్సరంలో, తెలుగుదేశం గవర్నమెంట్‌లో కాంక్రీట్ రేట్ cumకు రు. 4400 వుంది. ఏ ప్రాజెక్టును తీసుకున్నా ఈరోజు కాంక్రీట్ రేట్ ఏవరేజ్‌న రు. 2400 cum దాటిందా అని అడుగుతున్నాను. ఆరోజు సిమెంట్ బస్తా రేటు రు.98 కాగా యిప్పుడు రు. 130 వుంది. అయినా నేడు కాంక్రీట్ రేటు రు. 2300, రు. 2400 cum మాత్రమే వుంది. ఆనాడు సిమెంట్ రేటు రు. 95 వున్నప్పటికీ రు. 4400 పర్ cum కాంక్రీటు రేటు వుంటే , ఆ ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుంది. మరొక విషయం అధ్యక్షా, ఎర్రంనాయుడు గారు నిన్న మాట్లాడుతూ ఎస్టిమేట్స్‌లో ఒకేసారి రు. 400 కోట్లు మార్చిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదు, వీరికి తప్పు అనే పదం వాడారు. ఇలాంటి ఎస్టిమేట్స్ గురించి మారుతి గారికి చాలా బాగా తెలుసు. ఎన్ని ఎస్టిమేట్స్‌లో యిలాంటి వేరియేషన్స్ జరిగివుంటాయో, ఆయన సర్వీసులో ఆయనే ఎన్ని రికార్డు చేసి వుంటారో ఆయనకు తెలుసు. నేను ఘంటాపథంగా చెప్పగలను. శ్రీశైలం పవర్ ప్రాజెక్టుకు సంబంధించి 1995లో , ఆ ప్రభుత్వం వారు రేట్స్ రివైజ్ చేశారు. రు. 100 వున్న ఛార్జెస్‌ను ఎస్కలేషన్ కాకుండా, మరో 260 శాతం రివైజ్ చేసి యిచ్చారు. మరొక మిస్టేక్ కూడా వుంది. సిమెంట్‌ను డిపార్ట్‌మెంటే యిస్తుంది. సిమెంట్ రేట్ కూడా రివైజ్ చేస్తూ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్టరుకు పెంచారు. ఆనాడు రు. 1600 పర్ cum గా కాంక్రీటు రేటును కాంట్రాక్టర్ కోట్ చేస్తే , అందులో బస్తా సిమెంట్ రేటు రు. 65 చొప్పున ఆరోజు డిపార్ట్‌మెంట్ మెటీరియల్ యిస్యూ చేస్తూ , కాంట్రాక్ట్‌ను రివైజ్ చేసినప్పుడు కాంక్రీట్ రు. 1300 , రు. 1600 cum , ఈ రెండు రకాల రేట్స్‌తో వుంటే , దాన్ని రు. 4300 cum గా రేట్ గా చేశారు. అయితే డిపార్ట్‌మెంట్ యిచ్చే సిమెంట్ విషయంలో బస్తాకు కేవలం రు. 65 మాత్రమే రికవర్ చేశారు. రివైజ్ చేసినప్పుడు – సిమెంట్, కంకరకు కలిపి– కాంక్రీట్‌కు రేటు పెంచారు. కానీ సిమెంట్‌కు డిపార్ట్‌మెంట్ రికవర్ రు. 65 మాత్రమే కట్ చేశారు. ఇంత కంటే ఘోరం మరేమి వుంటుంది?

ఫ్యాబ్రికేషన్ ఛార్జెస్ స్టీల్ కలిపి రు. 16000 రు. 17000 మెట్రిక్‌టన్‌కు కోట్‌చేశారు. ఆరోజు స్టీల్ రేటు రు. 11000 పర్ టన్ యిస్యూ రేట్‌పెట్టి, రివైజ్ చేసినప్పుడు రు. 44,000 పర్ టన్ తీసుకున్నారు. మరలా రికవరీ చేసేటప్పుడు స్టీల్ రేట్ పర్ టన్ రు. 11,000 మాత్రమే తీసుకున్నారు. అంటే ఫ్యాబ్రికేషన్ ఛార్జెస్ రు. 33,000 పర్ టన్ చొప్పున యిచ్చారు. అదేదో 5, 10 టన్నుల స్టీల్‌కు సంబంధించిన వ్యవహారం కాదు. 2 లక్షల మెట్రిక్ టన్నుల పై చిలుకు స్టీల్‌కు సంబంధించి ఆరకంగా కాంట్రాక్టర్లకు దోచి పెట్టారు. ఆరోజు ఫ్యాబ్రికేషన్ ఛార్జెస్ కాస్ట్ రు. 33 వేలు. ఈరోజు మార్కెట్‌లో రు. 3000, రు. 4000 కి మించి లేదు. ఆ రేటు దాటి ఏ ప్రాజెక్టు అయినా ఈరోజు నడుస్తుందా అని అడుగుతున్నాను. రు. 4000 పర్ టన్ ఈరోజు పోతూ వుంటే, రు. 33,000 కు ఆరోజు యిచ్చారు. ఇవన్నీ వెరిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ఆరోజు 1995లో ఈ అగ్రిమెంట్ చేసింది. రేట్స్ రివైజ్ చేసేటప్పుడు , డిపార్ట్‌మెంట్ మెటీరియల్‌ను రికవరీ చేస్తూ , దాన్ని కూడా ఎన్‌హ్యాన్స్ చేసి కాంట్రాక్టర్స్‌కు దోచిపెట్టిన ఘనత , చరిత్ర దేశం మొత్తం మీద మరెక్కడా వుండదు. ఈ విధంగా ప్రతి ప్రాజెక్టు విషయంలో గత పది సంవత్సరాల క్రితం రేట్లకు యిప్పటి రేట్లకు పోలిస్తే ఈరోజు రేట్లు ఎట్టి పరిస్థితుల్లోను ఎక్కువ లేవు. మారుతి గారికి కూడా క్లియర్‌గా తెలుసు. పది సంవత్సరాల క్రితం రేట్లు యిప్పటి రేట్లు ఐటంవైజ్ తీసుకున్నా అప్పటికంటే యిప్పుడు తక్కువే అనే విషయంలో వారిని ఛాలెంజ్ చేస్తున్నాను. కాదని వారు ప్రూవ్ చేస్తే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. ఆయన సిద్ధంగా వున్నారా ?

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: వెంకటేశ్వరరెడ్డి గారూ, త్వరగా పూర్తి చేయండి.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి: అధ్యక్షా, కేవలం టెక్నికల్‌గా ఉన్న, చిన్న డ్రాఫ్ట్ మిస్టేక్స్ వుంటే అవి చూపుతున్నారు. ఒరిజినల్ డాక్యుమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారి దగ్గర వుంటాయి. కానీ వీరు ఏవో డాక్యుమెంట్స్ తెచ్చి ఒరిజినల్‌వి అని మీకు చూపుతున్నారు. బోగస్ పత్రాలను కల్పన చేసి తీసుకు రావడం వారికి భావ్యం కాదు. అదే విధంగా ' యస్‌ఇ గారికి మెంటల్ ' అంటూ యిందాక వారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. 12వ తేదీ నాడు రు. 1750 కోట్లకు టెండర్స్‌ను సిఇ గారి అప్రూవల్ కొరకు పంపిన S.E 15 వ తేదీనాడు రు. 1336 కోట్లు అని ఇంటర్‌నెట్‌లో ఎలా పెడతారు? ఆ రకంగా యింటర్‌నెట్‌లో పెడితే సేమ్ ప్రపోజల్ వున్న కాగితాలు వారికి ఎలా యిచ్చారు? ఏమాత్రం సంబంధం లేని పేపర్స్ తెచ్చి , ప్రభుత్వాన్ని బ్లేమ్ చేస్తూ ప్రతి ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగింది అని చెబుతున్నారు. ఏ ఒక్క ప్రాజెక్ట్ విషయంలో కూడా గతం కంటే ఒక్క సింగిల్ ఐటమ్‌కి సంబంధించి కూడా రేట్ల పెరుగుదల లేదనేది నేను ప్రూవ్ చేస్తాను. వారు సిద్ధంగా వున్నారా? ప్రతి ప్రాజెక్టులోను అవినీతి జరిగిందంటూ ప్రాజెక్టులను ఆపే ప్రయత్నం వారు చేస్తున్నారు. వారి హయాంలో ఒక్కొక్క ప్రాజెక్టును 15, 20 సంవత్సరాలు వారు కట్టారు. రెండు సంవత్సరాల్లో కట్టవలసిన ప్రాజెక్టును 20 సంవత్సరాలు కడుతూ , ప్రైస్ ఎస్కలేషన్ ఇస్తూ రు. 100 కోట్లు పే చేయవలసిన చోట రు. 500 కోట్లు వారి హయాంలో పే చేశారు. యస్‌యల్‌బిసి ప్రాజెక్టును తీసుకుంటే 1984లో డిస్ట్రిబ్యూటరీ వర్క్స్ స్టార్ట్ చేశారు. 1997లో లిఫ్ట్ స్కీమ్స్ స్టార్ట్ చేశారు. 1999 నుండి రెండు సంవత్సరాల కాలంలో స్వర్గీయ మాధవరెడ్డి పుణ్యమా అంటూ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన లిఫ్ట్ స్కీమ్స్ కంప్లీటయితే చేశారు కాని డిస్ట్రిబ్యూటరీ పనులు ఈరోజు వరకు పూర్తి కాలేదు. వారికి రైతుల మీద ప్రేమ వుందా? ఎలక్షన్స్ సందర్భంగా శంకుస్థాపనలు చేయడం, ఏదో తూ తూ మంత్రంగా వర్క్స్ చేయడం చేస్తూ వచ్చారు. 2001లో మాధవరెడ్డి ప్రాజెక్ట్ లిఫ్ట్ వర్క్స్ పూర్తయితే ఈరోజు వరకు డిస్ట్రిబ్యూటరీ వర్క్స్ పూర్తి కాలేదు. ఆ డిస్ట్రిబ్యూటరీ వర్క్స్ కంప్లీట్ అవుతే ఈరోజు యస్‌యల్‌బిసిలో కానివ్వండి, ఏ ప్రాజెక్టు వర్క్స్‌లో అయినా అవినీతి జరిగిందనే అవకాశమురాదు. వారు ప్రతి ప్రాజెక్టును మొదలుపెట్టి వొదిలారు. ఈనాడు రాజశేఖర రెడ్డి గారు పెద్ద ఎత్తున ప్రాజెక్టులను కంప్లీట్ చేస్తూ వుంటే , ఎక్కడ రాజశేఖర రెడ్డి గారికి కీర్తి వస్తుందో నని, రాబోయే ఎలక్షన్స్‌లో తమకు పుట్టగతులు వుండవని భావించి వారు ఈవిధంగా చేస్తున్నారు. పులిచింతల విషయంలో పది సంవత్సరాల క్రితం అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ తీసుకున్నారు. మొన్నటి జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా టెండర్స్ పిలిచారు. ఈ ప్రభుత్వం టెండర్లు

ఓపెన్ చేసి వర్క్స్ స్టార్ట్ చేశారు. మరలా సేమ్ ప్రొసీజర్. గాలేరు– నగరి ప్రాజెక్టు విషయంలో కాని అలాసే, ప్రతి ప్రాజెక్టు విషయంలో అదే పంథా. తెలుగుగంగ ప్రాజెక్టును 1983లో మొదలు పెడితే ఈరోజుకు కూడా పూర్తి కాకపోవడానికి కారణం ఏమిటి? వారు ఎస్కలేషన్ పేరుతో కాంట్రాక్టర్స్‌కు దోచిపెడుతూ , ఈరోజు ఈ ప్రాజెక్టులను మొత్తం త్వరితగతిన పూర్తిచేస్తూ వుంటే సహకరించకుండా బ్లేమ్ చేస్తూ , ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని, ఈ ప్రాజెక్టులు పూర్తి కాకుండా అడ్డుపడుతూ మరొకరకంగా రాజకీయ లబ్ది పొందాలనే ఆలోచనతో వారు మాట్లాడుతున్నారు. ' ఎల్లంపల్లి ప్రాజెక్టు మొదలుపెట్టకుండా పోలవరం ప్రాజెక్టును ఎందుకు మొదలు పెట్టారు' అని అంటారు . ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి టెండర్స్ పిలుస్తే ఎక్సెస్ చేశారని,దీన్ని ఏదో ఒక విధంగా రద్దు చేయండి అని అంటారు. మరొకవైపు ఎల్లంపల్లి ప్రాజెక్టు చేయకపోతే తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతుందంటారు. పోలవరం ప్రాజెక్టును ఆంధ్ర ప్రజల మేలు కోసం ముందుగా కడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎందుకు మొదలుపెట్టలేదు అంటారు. ఈ విధంగా ప్రతి టెండర్‌కు అడ్డుపడుతూ వున్నారు. ప్రతి ప్రాజెక్టు విషయంలో R & R ప్యాకేజెస్ సరిగాలేదని రైతులను ప్రేరేపించి పెట్టి, రైతుల పేరు చెప్పి ప్రాజెక్టులకు అడ్డుపడే చరిత్ర వారికే వుంది. ఈ విషయం తెలుగుదేశం నాయకులు గుర్తు పెట్టుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. వారు ప్రతి ప్రాజెక్టు విషయంలో అవినీతి చేసి, ఈరోజు చేపడుతున్న ఈ ప్రాజెక్టులు పూర్తి కాకుండా అడ్డుపడే విధానం మానుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. ఏ ప్రాజెక్టును తీసుకున్నా రేట్స్ విషయంలో గతానికంటే యిప్పటి రేట్స్ ఎక్కువ వుండవు అని నేను ప్రూవ్ చేస్తాను. దేవాదుల, ఎల్లంపల్లి ప్రాజెక్టులను కంపేర్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

మ . 150

ఆవిధంగా డిపార్ట్‌మెంట్ వారు ఒక ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసుకునేటప్పుడు బేసిక్‌గా , టెక్నికల్‌గా , లేదా ఎకనమిక్‌గా ఏదయినా ఒక ప్రాజెక్టు తీసుకుంటారు. లేదా కామన్ ఐటమ్స్ వుంటే యస్‌యస్ఆర్ తీసుకుంటారు. లేదా ప్రాజెక్టులను కంపేర్ చేస్తారు. ప్రాజెక్టు ఎస్టిమేషన్స్ తయారు చేస్తే రు.1500 కోట్లు ఎలా వచ్చిందంటూ మాట్లాడే విధానం సరియైనది కాదని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం నాయకులు ఈ ప్రాజెక్టులకు అడ్డుపడకుండా వుండాలని, ఈ రాష్ట్రానికి మేలు చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

( సభ మార్చి 9, 2006, గురువారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను మార్చి 8, 2006 తేదీ, బుధవారం మధ్యాహ్నం 1.51 గంటలకు వాయిదాపడింది. )